ప్రభాత

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

19.8.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 70 | పేజీలు : 21 Pages : 21 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana






## వివాహ యాత్ర.. విషాద యాత్రైంది!

మహారాష్ట్ర వరదల్లో కొట్టుకు'పోయిన' తెలంగాణ 'ఫ్యామిలీ'

- ఉద్గీర్‌వద్ద జగిత్యాల కారు గల్లంతు
- పెళ్లికి కారులో వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు
- నలుగురు మహిళలు, యువకుడు గల్లంతు
- డ్రైవర్ మృతదేహం నాందేడ్ వద్ద లభ్యం
- మేం వరదల్లో కొట్టుకు 'పోతున్నం'.. ఇంటివద్ద పిల్లలు జాగ్రత్తంటూ 'చివరి ఫోన్'
- శోకసంద్రంలో 'తారకరామ నగర్'

14

## వెలుగు నీడల బాటసారి 'ఫొటోగ్రాఫర్'

- నేడు 'అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం'

05





## బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు

# ఇదో సాకు

### మత ప్రాతిపదికన ఇవ్వడం లేదు

రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి

బీసీ రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సీఎం

"బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు."

**హైదరాబాద్, ఆగస్ట్ 18:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్న గౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు మిగతా 2 లో

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

### అర్ధరాత్రి శోభాయాత్రలో రథానికి విద్యుత్ షాక్



- ఘటనాస్థలంలో ఐదుగురు.. చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు విచారం
- ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత

**హైదరాబాద్, ఆగస్ట్ 18:** రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యు-ువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు మిగతా 2 లో



సైబర్ మోసగాళ్ల నుండి

## 5489 కోట్లు స్వాధీనం

కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి

02

## ఇదో చెత్త సర్కార్

ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



.. వివరాలు 3లో

## కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

### ఈ నెల 20న గచ్చిబౌలిలో సీఎం శంకుస్థాపన

- ఇప్పటి వరకు 3 లక్షల స్లాట్ బుకింగ్‌లు
- ప్రయోగాత్మకంగా ఆర్మూర్, కూసుమంచి ఎస్ఆర్‌వో కార్యాలయాల్లో ఈ-ఆధార్ సంతకం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

03






## కోటిమందికి ఏఐ ఆధారిత పౌరసేవలు

2027 నాటికి సాకారమయ్యేలా కృషి

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

03



## అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

వాయుగుండంగా మారనున్నట్లు వెల్లడి

మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్

02

## కూకట్‌పల్లిలో దారుణం



02

పట్టపగలే 12 ఏండ్ల బాలిక దారుణ హత్య

తల్లిదండ్రులు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఘటన



# సైబర్ మోసగాళ్ల నుండి రూ.5489 కోట్ల స్వాధీనం

**12 లక్షలకుపైగా మొబైల్స్ బ్లాక్ ■ 13 లక్షలకుపైగా బ్యాంకు అకౌంట్ల సీజ్**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి ■ సీఐఎస్‌డివిజన్‌కార్యకలాపాలపై సమీక్ష**

**హైదరాబాద్, ఆగస్టు 18:** సైబర్ మోసగాళ్ల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. సోమవారం న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (సీఐఎస్) కార్యకలాపాలను కేంద్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) ప్రాధాన్యతను వివరించారు. సైబర్ నేరాలపై పోరాటంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం కల్పించే ప్రధాన కేంద్రంగా ఐ4సీ పనిచేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో హెూం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు సైబర్ మోసాల నియంత్రణలో భాగంగా తీసుకున్న చర్యలను కేంద్ర మంత్రికి సంబంధిత శాఖ అధికారులు వివరించారు. సైబర్ మోసాల బాధితుల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు తెలిపారు. దీంతోపాటు 12 లక్షలకుపైగా సిమ్‌లు/మొబైల్ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. అట్లాగే రూ.4631 కోట్లు విలువైన మోసపూరిత లావాదేవీలను అడ్డోవడం జరిగిందని, అందులో భాగంగా 13.3 లక్షల మ్యూల్ అకౌంట్లను (సైబర్ మోసాల్లో డబ్బు తరలించడానికి వాడే బ్యాంకు ఖాతాలు) ఫ్రీజ్ చేసినట్లు వివరించారు. సైబర్ మోసాల బాధితులకు తిరిగి చెల్లించాల్సిన డబ్బు రీఫండ్ ప్రక్రియను సులభతరం చేయాలని, లా ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలకు (ఎల్ఈఏఎస్) ఆధునిక పరికరాలు, శిక్షణతో దర్యాప్తు సంస్థల సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర కేసుల కోసం సైబర్ కమాండోలు సరైన రీతిలో నియమించాలని, సైబర్ మోసాలపై అవగాహన పెంచేందుకు హెల్ప్‌లైన్ 1930, cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయడానికి ఉత్సాహపరిచేలా స్థానిక భాషల్లో ప్రజా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.

# చేనేతలపై జీఎస్టీని ఎత్తేయండి

**జిఎస్టీతో కుదేలయిన చేనేత రంగం ● ప్రధాని మోడీకి మంత్రి తుమ్మల లేఖ**

**హైదరాబాద్,ఆగస్ట్18:** చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. జిఎస్టీ భారంతో చేనేత కుదేలయ్యిందన్నారు. చేనేతలను ఆదుకునేందుకుప్రోత్సహించాల్సి ఉందన్నారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటం తోపాటు– నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు.

# కూకట్‌పల్లిలో దారుణం

**పట్టపగలే 12 ఏండ్ల బాలిక దారుణ హత్య**

**హైదరాబాద్, ఆగస్ట్ 18:** పన్నెండేళ్ల బాలిక అత్యంత దారుణంగా హత్యకు గురైన ఘటన కూకట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని సంగీత్ నగర్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బతుకుదెరువు నిమిత్తం నగరానికి వలస వచ్చిన వెంకటేష్, రేణుక దంపతులు ప్రైవేట్ ఎంప్లాయిస్ గా పనిచేస్తున్నారు. వెంకటేష్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తుండగా.. రేణుక ల్యాబ్ టెక్నీషియన్. ఇద్దరూ ప్రైవేట్ జాబ్స్ చేస్తూ ముగ్గురు పిల్లలను పోషించుకుంటున్నారు. వీరి పెద్ద కూతురు సహస్ర (12) స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. సోమవారం (ఆగస్టు 18) ఉదయం 9 గంటలకు వెంకటేష్, రేణుక ఉద్యోగాలకు వెళ్లిపోగా సహస్ర ఇంటి వద్దనే ఉంది. బాలిక తండ్రి పాపకు లంచ్ బాక్స్ పంపాలని మధ్యాహ్నం 12.30 గంటలకు ఆఫీసు నుండి ఇంటికి బయలుదేరాడు. ఇంటికి వచ్చి చూసే సరికి సహస్ర ఇంట్లోని మంచంపై రక్తపు మడుగులో పడి ఉంది. ఆమె ఒంటిపై కత్తిగాట్లు ఉన్నాయి. దీంతో మృతురాలు తండ్రి వెంకటేష్ పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాలిక మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాలికను అత్యంత దారుణంగా హత్య చేసింది ఎవరు? ఎందుకు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తమపై కక్షతోనే ఈ దారుణానికి పాల్పడ్డారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ మిగతా ఇద్దరు పిల్లలు కూడా ఇంట్లో ఉంటే వారిని కూడా చంపేసేవారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

మొదటి పేజీ తరువాయి

ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ– చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు–గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన




ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

మొదటి పేజీ తరువాయి

తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు మరొకరు ఉన్నట్లు గుర్తించారు. వారి మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు– అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్





డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు– వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు– ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు– చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు– చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ–ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు– ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు–ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

**వాయుగుండంగా మారనున్నట్లు వెల్లడి**

**మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్**

**హైదరాబాద్,ఆగస్ట్18:** అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడురోజులు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. మంగళవారం వరకు వాయుగుండంగా మారి మధ్యాహ్నం వరకు దక్షిణ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. తెలంగాణకు మూడు రోజులు రెయిన్ అలర్ట్ జారీ చేసింది భారత వాతావరణ శాఖ. ప్రస్తుతం వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం,




రుతుపవన ద్రోణి, ఉపరితల ఆవర్తనం కారణంగా వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. భారీ నుంచి అతి భారీ, అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. భద్రాద్రి, మహబూబాబాద్ ,ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, హన్మకొండ, కామారెడ్డి, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులు అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది. సిద్దిపేట జిల్లాలోని గౌరారంలో రికార్డ్ స్థాయిలో 23.6 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సిద్దిపేటలోని ములుగులో 18.65 సెం.మీ మెదక్ లోని ఇస్లాంపూర్ లో 17.95, కామారెడ్డిలోని పిట్లం లో 17.5 , యాదాద్రి భువనగిరి లోని అడ్డగూడూరు లో 16.48 సంగారెడ్డిలోని కంగ్టి లో 16.9 సెంటీ–మీటర్ల అతి భారీ వర్షపాతం నమోదు అయ్యింది. యాదాద్రి భువనగిరి 16.4 , కామారెడ్డి 16 నిజామాబాద్ 13 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. తెలంగాణ వ్యాప్తంగా 29 ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ లోని హైదర్ నగర్ 4.5 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. మల్కాజిగిరిలో 4.4, కూకట్ పల్లి 4.3 కాప్రా శేర్లింగంపల్లి 4.2 , కుత్బుల్లాపూర్, అల్వాల్,బీహెచ్ఇఎల్ , రామచంద్రపురం 4 సెం.మీ. నేరేడె మెట్, ఉప్పల్ మల్లాపూర్ గాజులరామారం, లింగంపల్లి, మౌలాలి , ముషీరాబాద్ ,సఫిల్గుడా షేక్ పేట,బంజారా హిల్స్ పటాన్ చెరు, చందానగర్, ఖైరతాబాద్ బోరబండ మూడు సెంటీ–మీటర్ల వర్ష పాతం నమోదయ్యింది.

# సైలెంట్‌గా వాహన లైఫ్‌టాక్స్ పెంపు

**14 నుంచే పెంచిన టాక్స్ అమలు**

**హైదరాబాద్, ఆగస్ట్ 18:** తెలంగాణ ప్రభుత్వం వాహనాలపై లైఫ్‌టాక్స్ పెంచింది. ఆగస్టు 14 నుంచి కొత్త రేట్లు–అమల్లోకి వచ్చాయి. రవాణా, రోడ్లుభవనాల శాఖ జారీ చేసిన జీఓ నెం.53 ద్వారా మోటార్ వాహనాల పన్ను చట్టం, 1963లోని షెడ్యూల్స్‌లో మార్పులు చేసింది. ఈ మేరకు రెండు, మూడు, నాలుగు చక్రాల నాన్–ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు పెరిగిన లైఫ్‌టాక్స్ వసూలు చేయనుంది. తాజా నిర్ణయం ప్రకారం, రూ.50 వేలు లోపు ధర కలిగిన రెండు చక్రాల వాహనాలపై ఇప్పుడు 9 శాతం పన్ను విధించనున్నారు. రూ.50 వేలు నుంచి ఒక లక్ష వరకు ఉన్న బైకులపై 12 శాతం పన్ను యథాతథంగా కొనసాగుతుంది. ఒక లక్ష నుంచి రెండు లక్షల మధ్యలో ఉన్న వాహనాలపై 15 శాతం, రెండు లక్షలకు పైబడిన వాటిపై 18 శాతం లైఫ్‌టాక్స్ వసూలు చేస్తారు. ఉదాహరణకు రూ.1.10 లక్షల బైక్ కొంటే ఇంతకుముందు రూ.13,200 పన్ను ఉండగా, ఇప్పుడు అది రూ.16,500కి పెరిగింది. నాన్–ట్రాన్స్‌పోర్ట్ నాలుగు చక్రాల వాహనాలపై కూడా ప్రభుత్వం భారీగా పన్ను పెంచింది. ఐదు లక్షలలోపు ధర కలిగిన కార్లపై 13 శాతం, పది నుంచి ఇరవై లక్షల మధ్య కార్లపై 18 శాతం, ఇరవై నుంచి యాభై లక్షల మధ్య వాహనాలపై 20 శాతం, యాభై లక్షలకు పైబడిన లగ్జరీ కార్లపై 21 శాతం లైఫ్‌టాక్స్ అమల్లోకి తెచ్చారు. అదనంగా కంపెనీల పేరుతో కొనుగోలు చేసే వాహనాలు, రెండో వాహనాలపై మరింత ఎక్కువ పన్ను విధించనున్నారు. కొన్ని కేటగిరీలలో ఇది 25 శాతం వరకు ఉండొచ్చు. అయితే విద్యుత్ వాహనాలకు మినహాయింపు ఇచ్చి వాటిపై ఎలాంటి లైఫ్‌టాక్స్ వసూలు చేయరని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ రాయితీ 2026 డిసెంబర్ 31 వరకు కొనసాగనుంది. ఈ పెంపుతో ప్రభుత్వం 2025–26 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.4,350 కోట్ల ఆదాయాన్ని లైఫ్‌టాక్స్ రూపంలో సమీకరించనుందని అంచనా. కానీ ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. పేద, మధ్యతరగతి వర్గాలపై ఇది మరింత భారమని, చిన్న వ్యాపారులు, రైతులు నష్టపోతారని ఆయన వ్యాఖ్యానించారు. కార్లపై అదనంగా 20 నుంచి 25 వేల రూపాయల వరకు భారం పడుతుందని ఆయన ఉదహరించారు. ఇక ఆటోమొబైల్ రంగం ప్రతినిధులు కూడా ఈ పెంపు పండుగ సీజన్ సేల్స్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
మంగళవారం 19 ఆగస్టు 2025
కరీంనగర్


# కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు



**హైదరాబాద్, ఆగస్టు 18 :** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల ఎ రి ది, లో కి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం అధికారులతో మంత్రి సమీక్షించారు. మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# కోటిమందికి ఏఐ ఆధారిత పౌరసేవలు

- 2027 నాటికి సాకారమయ్యేలా కృషి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ఆగస్ట్ 18:** 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏఐ లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్ - ఛాంపియన్స్కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్‌లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్‌లో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రెస్ సేవా పోర్టల్

- ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా యోగేష్ బవేజా
- పత్రిక ప్రచురణకర్తలతో పీఐబీ వర్క్‌షాప్






**హైదరాబాద్, ఆగస్టు 18:** ప్రెస్ సేవా పోర్టల్‌ను సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రవేశపెట్టినట్టు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ) యోగేష్ బవేజా తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని కవాడిగూడలో ఉన్న సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ)లో పత్రిక ప్రచురణకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'వార్తలాప్' పేరుతో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌జీఐ యోగేష్ బవేజా మాట్లాడుతూ ఈ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని, అనుమతులు వేగవంతం అవుతాయని, ప్రచురణకర్తలకు మరింత సౌలభ్యం లభిస్తుందని వివరించారు. పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ తెలంగాణలో తొలిసారి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించామని, ఇది ప్రచురణకర్తలకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. పీఆర్‌జీఐ సహకారంతో, త్వరలో ప్రచురణకర్తల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ అశుతోష్ మోహ్లే కొత్త చట్టంపై ప్రజెంటేషన్ ద్వారా ప్రచురణకర్తలకు అవగాహన కల్పించారు. 2024 మార్చి నుంచి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతోందని, 60 రోజుల్లోగా స్పందన రాకపోతే దరఖాస్తులు డీమ్డ్ అప్రూవ్ గా పరిగణించబడతాయని ఆయన తెలిపారు. ప్రచురణకర్తలు ఏజెంట్ల సహాయం తీసుకోకుండా నేరుగా పీఆర్‌జీఐ పోర్టల్ వాడాలని ఆయన సూచించారు. ఎన్ఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ గౌరవ్ శర్మ ప్రెస్ సేవా పోర్టల్ గురించి లైవ్ డెమో ద్వారా వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు ఈ వర్క్ షాప్ లో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఐబీ అధికారులు డాక్టర్ మానస్ కృష్ణ కాంత్, డిప్యూటీ డైరెక్టర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్లు గాయత్రి, శివచరణ్ రెడ్డి, ఐఅండ్‌పీఆర్ అధికారులు, రెండు రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు పాల్గొన్నారు.

# నిండుకుండల్లా ప్రాజెక్టులు

## జలకళను సంతరించుకున్న జలాశయాలు

### కాళేశ్వరం అవసరం లేదని గుర్తు చేసిన ప్రభుత్వం



హైదరాబాద్, ఆగస్ట్ 18: కాళేశ్వరం ప్రాజెక్టు అవసరం లేదని మరోమారు ప్రభుత్వం తెలిపింది. ఇదో నిరర్థక ప్రాజెక్ట్ అని పరోక్షంగా తెలియచేసింది. ఇందులో నీళ్లు లేకున్నా.. మేడిగడ్డ ఆనకట్ట కుంగినా, అన్నారం, సుందిళ్లలో నీటిని ఆపకున్నా వర్షాలతో గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ జలకళ సంతరించుకున్నాయని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు వివిధ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నిండటంతో ఉత్తర తెలంగాణలో వరద కాల్వలతోపాటు- మిడ్ మానేరు, ఎల్ఎండీలో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని తెలిపింది. మహారాష్ట్ర, ఎగువన గోదావరి పరివాహకంలో కురిసిన వర్షాలతో ఎస్సారెస్పీకి మూడు రోజులుగా ఇన్ ఫ్లో కొనసాగుతోంది. సోమవారం మధ్యాహ్నం లక్షా 25వేల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో ఉండగా.. ఔట్ ఎ÷-లో 76,867 క్యూసెక్కులకు పైగా ఉంది. కాకతీయ కాల్వకు 5,000 క్యూసెక్కులు, ఎస్సారె-స్పీ నుంచి 18 వేల క్యూసెక్కుల నీటిని ఇందిరమ్మ వరద కాల్వ ద్వారా మిడ్ మానేరుకు వదులుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వ 18.92 టీ-ఎంసీలకు చేరుకొంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వ సామర్థం 20.175 టీ-ఎంసీలు. ఎల్లంపల్లి గరిష్ట నీటిమట్టం 148 మీటర్లు కాగా.. ప్రస్తుతం 147.55 మీటర్ల వద్ద నీటిమట్టం ఉంది. ఎస్సారెస్పీ పరివాహకంలో కురిసిన వర్షాలతో 48,293 క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో ఉంది. ప్రాజెక్టు నుంచి హైదరాబాద్ తాగునీటితో పాటు- ఎన్టీపీసీకి నీటిని విడుదల చేస్తున్నారు. నంది పంప్ హౌస్‌కు 6,300 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆగస్ట్ 13 నుంచి అయిదు రోజులుగా ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు 4.12 టీ-ఎంసీల నీటిని వదిలారు. మిడ్ మానేరు జలాశయంలో 10.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుత నీటి మట్టం 309.63 మీటర్లు ఉండగా.. అది 311.14 మీటర్లకు చేరితే నీటినిల్వ 13.13 టీ-ఎంసీలకు చేరుతుంది. అప్పుడు ఒక పంప్ ఆన్ చేయటం వీలవుతుందని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ఉన్న ఇన్ ఫ్లో ప్రకారం ఆగస్ట్ 20వ తేదీ నుంచి పంపింగ్ ప్రారంభించే అవకాశాలున్నాయని నీటిపారుదలశాఖ ఇంజినీర్లు తెలిపారు. మిడ్ మానేరు నుంచి నాలుగు పంపులు రన్ చేయాలంటే నీటినిల్వ 25.77 టీఎంసీలకు చేరాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మొత్తంగా కాళేశ్వరం లేకున్నా యధావిధిగా నీటి ప్రాజెక్టుల్లో నీరు ఉందని తెలిపింది. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోయాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తున్న వేళ ప్రభుత్వ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.



# భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

## అవార్డుపొందిన సినీ ప్రముఖులకు సిఎం సన్మానం

**హైదరాబాద్,ఆగస్ట్ 18 :** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను అందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యంమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు. మరిన్న మంచి చిత్రాలురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

## అధికారులతో సమీక్షలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్,ఆగస్ట్ 18:** గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే దిశగా చర్యలు చేపడతామని, విద్యా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన సచివాలయంలో శాఖపరమైన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరపున సామాజిక సంక్షేమ శాఖకు అందాల్సిన నిధుల విషయమై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మరియు సామాజిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతో కలిసి నిధులపై విస్తృత చర్చ జరిపి, అన్ని అంశాలను సమగ్రంగా సమీకరించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించ డానికి నివేదిక సిద్ధం చేసినట్టు- మంత్రి గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో దీనిపై సమీక్ష చేయకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాక పేద ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నష్టపోయాయని తెలిపారు. అలాగే, మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత ఒక దాని తర్వాత ఒకటి సమీక్షిస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుబాటులోకి తేవాలి అనే అంశంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటున్నానని తెలిపారు. అలాగే, గురుకులాల్లో డైటింగ్ విషయంలో నాణ్యత ఉండాలని, దానికి కావాల్సిన నిధులు ప్రభుత్వం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను ప్రత్యక్షంగా సమర్పించి, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన పొందేలా కృషి చేస్తామని మంత్రి అన్నారు.

# ఇదో చెత్త సర్కార్

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం



**హైదరాబాద్,ఆగస్ట్18:** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మ-రోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# మరోమారు సబితకు నోటీసులు

**హైదరాబాద్, ఆగస్ట్ 18:** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు- అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

ప్రజా
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలు...



# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

- దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన
- సచివాలయం ఎదురుగా సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఆగస్ట్ 18:** సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటు-చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు. సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు. ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి, వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడాలి అన్నారు.



## సంపాదకీయం




# పార్లమెంట్‌లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి!

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాటయ్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా దమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగానలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగు తోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయమున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్క రించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్దం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు,పాదయాత్రలు వంటివన్నీ పాతపద్దతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే. పార్లమెంటులో చర్చ ద్వారా రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. మోడీ ప్రభుత్వంతప్పిదాలు ఉంటే నిలదీయండి. అలాగే గతంలో తమ పాలనకాలంలో జరిగిన తప్పులంటే క్షమాపణలు కోరండి.

# ప్రధానితో శుభాంశు శుక్లా భేటీ

### గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 18:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధాని తో పంచుకున్నారు. యాత్ర విజయవంతంపై మోదీ ఆయన్ను అభినందించారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.



# వేగంగా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ది

### ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్18:** వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భాగంగా ఇండియా నెక్స్ జనరేషన్ రిఫామ్స్‌కు సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హోం మంత్రి అమిత్‌షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి నితిన్ గడ్కరి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం ఇవ్వడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, గవర్నన్స్ పటిష్టత దిశగా వ్యూహాత్మక విధానాల రూపకల్పను ఉద్దేశించి ఈ సమావేశం నిర్వహించారు. ఈజీ ఆఫ్ లివింగ్, ఈజీ ఆప్ డూయింగ్ బిజినెస్, సర్వతోముఖాభివృద్ధి దిశగా వివిధ రంగాల్లో వేగవంతమైన సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రధాని మోదీ వివరాలు వెల్లడించారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి భారత్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా భారత్ చేరుకున్న నేపథ్యంలో మోదీ సమావేశం ప్రాధాన్యత సంచరిచుకుంది. అమెరికాతో వాణిజ్య సంబధాల్లో అనిశ్చితి, బీజింగ్, మాస్కోలతో వాణిజ్య సంబంధాలు పెంచుకునేందురు భారత్ ప్రయత్నిస్తున్న క్రమంలో కూడా ఈ సమావేశానికి ప్రాధాన్యతం ఏర్పడింది.



# యూరియా కొరతపై కాంగ్రెస్ వాయిదా తీర్మానం

### కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 18:** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంటులో తెలంగాణ కాంగ్రెస్ ఏంపీలు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మాన ప్రతిపాదనను లోకసభ సెక్రటరీ జనరల్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఇంకా 6.60 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉందని చామల పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కొరత ఏర్పడినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతుల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నట్లు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత ఏర్పడి రాష్ట్రంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు వెల్లడించారు. జూన్‌లో రావాల్సిన నైరుతి రుతుపవణాలు ముందుగానే ఈ ఏడాది మే 26న రాష్ట్రానికి వచ్చాయని, దాని వల్ల పంటలు వేయడం మొదలుపెట్టిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో ఆ ప్రభావం పంటలపై తీవ్రంగా పడుతోందని వివరించారు. రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత అంశాన్ని లేవనెత్తేందుకు తనకు అనుమతి ఇవ్వాలని చామల కిరణ్ కుమార్ కోరారు. అయితే రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా యూరియా కొరత తీవ్ర దుమారం రేపుతుంది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివక్షత చూపిస్తూ.. యూరియా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తుంటే.. అధికారంలో ఉన్న నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నాయి. ఏది ఎలా పోయినా.. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నది వాస్తవం. అది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమో, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమో తెలియక రైతులు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు.

# మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

**న్యూఢిల్లీ,ఆగస్ట్18:** అనూహ్యంగా మరోమారు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడారు. ట్రంప్‌తో చర్చల వివరాలను చర్చించారు. సోమవారం పుతిన్ మోడీకి ఫోన్ చేసి మాట్లాడడం విశేషం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కా వేదికగా జరిగిన సమావేశానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ప్రధాని మోదీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ప్రధాని మోదీ, పుతిన్‌లు మాట్లాడుకోవడం పది రోజుల్లో ఇది రెండోసారి. ఈ నెల 8న కూడా ఇరునేతలు ఫోన్‌లో సంభాషించారు.





# సీఈసీపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

### కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 18:** ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు. ఇలాంటి చర్యను బిజెపి కూడా అంగీకరించదు. ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాహుల్ తదితరులు చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలు ఉంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసారు. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశంసన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. ఓటు- చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టు-పట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
19 ఆగస్టు 2025
కరీంనగర్



- వెలుగు నీడల బాటసారి 'ఫొటోగ్రాఫర్'
- 'కళాత్మక' వృత్తి.. ఖతమైపోతున్న వేళ
- చేతిలో మొబైలున్న ప్రతోడూ 'ఫొటోగ్రాఫరే'
- దిగజారిపోతున్న 'ఫొటోగ్రఫీ'
- నేడు 'అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం'

# 'చిత్రం'.. భళారే విచిత్రం!

"జీవితం' అలా దానంతటదే కదులుతూ పోతుంది.. 'కాలం' చేతుల్లోంచి ఇసుకలా జారిపోతూ ఉంది. కానీ, ఆ క్షణం గడిచిపోక ముందే ఒక 'క్లిక్' పడితే.. అది జ్ఞాపకమవుతుంది. 'కాంతి'ని 'కవిత'గా. నీడను 'చిత్రం'గా మలచే మాయాజాలమే 'ఫొటోగ్రఫీ'.! అలాంటి 'వెలుగు నీడల వెంట.. ఆశగా పరుగెత్తే బాటసారే.. ఫొటోగ్రాఫర్'.! అలాంటి 'గౌరవ ప్రదమైన కళాత్మక ఫొటోగ్రాఫర్' ఔన్నత్యాన్ని.. డిజిటల్ మొబైల్ యుగంలోకి వచ్చేసరికి.. చేతిలో మొబైల్ పట్టుకున్న ప్రతీ ఒక్కరూ 'ఫొటోగ్రాఫరే' అవుతున్నారు.! నిత్యం ఎన్నో 'చిత్రాలు'.. మరెన్నో 'విచిత్రాలు'.! ఒకప్పుడు 'ఫొటోగ్రాఫర్' అంటే 'పాస్ పోర్ట్-సైజ్' ఫొటో తీసేవారు.. ఫ్యామిలీ ఫోటోలు తీసేవారు.. ఆ తర్వాత 'పెళ్లిళ్లు.. పేరంటాలు.. ఫంక్షన్'ల ఫొటోలు తీసే ఉపాధిగా ఎంచుకునే వృత్తిగా మార్చుకున్నారు. ఒకదశలో కొన్నేళ్లపాటు 'ఫొటోగ్రఫీ'కి నూకలు చెల్లిపోయి 'బతుకుదెరువు' కోసం ప్రత్యామ్నాయ తోవ లెంకుకున్నారు. ఎప్పుడైతే 'డిజిటల్ యుగం' మొదలైందో మళ్లీ 'ఫొటోగ్రఫీ'కి ప్రాణం పోసినట్లైంది.! ఇక దినదినాభివృద్ధి చెందుతూ వస్తోన్న 'ఫొటోగ్రఫీ' తన కళాత్మకతను కోల్పోతూ వస్తోంది. కారణం 'ఆహా.! అద్భుతం'.!! వావ్.! వండర్.! వాటే ఫొటో.? అదుర్స్.! ఎక్స్ లెంట్.! ఫెంటాస్టిక్.! మార్వలెస్.! వండర్‌ఫుల్.! ఎక్స్ ట్రార్డినరీ.! సూపర్.! అంటూ 'అభిమానించబడ్డ ఫొటోగ్రాఫర్'లే.. నేడు 'ప్రి-వెడ్డింగ్-షూట్' పేరిట 'కళాత్మకత'ను ఖతంబట్టిస్తున్నారు.! ఇక మరో 'విప్లవాత్మకమైన మార్పు' ఖరీదైన మొబైళ్లు 'అరచేతిలోకి' వచ్చేసరికి మరింత దిగజారిందని చెప్పకతప్పదు.! ఆగస్టు-19న 'అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం'.. సందర్భంగా 'కెమెరా-పరిణామ క్రమం' గురించి.. ఫొటోగ్రఫీ గురించి 'జరంత క్లిక్' చేసిన 'నేటి సాక్షి'.!!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



## 'క్లిక్' వెనక కష్టాలు.!

ఒక చిన్న ఫొటో వెనక ఎన్నో కష్టాలు ఉంటాయి. ఎండ మండుతున్నా.. వాన జల్లు పడుతున్నా.. గుంపులో తోసుకుపోయినాఫొటోగ్రాఫర్ కళ్ళు మాత్రం 'ఫ్రేమ్' మీదే ఉంటాయి. ఒక క్షణం మిస్ అయితే చరిత్రే మిస్ అవుతుంది.!

## వెలుగుతో యుద్ధం

కాంతి ఎక్కువైనా తప్పు.. తక్కువైనా తప్పే. కాంతిని అదుపులో పెట్టడం ఫొటోగ్రాఫర్ టాలెంట్. ఉదయపు ఎర్రటి తేజస్సు నుంచి రాత్రి చంద్ర కాంతి వరకు వెలుగుతో ఆడిన ఆటే ఫోటోగ్రఫీ.

## ఫిల్మ్ నుంచి ఫోన్ వరకు..

మునుపు ఫిల్మ్ రోల్ డెవలప్ అయ్యేంత వరకు గుండె దడపెట్టేది. ఇప్పుడు మొబైల్‌లో ఒక్క క్లిక్‌తోనే రెడీ. టెక్నాలజీ మారినా, అసలైన ఫోటో మనసుతో తీసినదే.

## జ్ఞాపకాల చిరునామా..

అమ్మ నవ్వు, నాన్న చెమట, బాల్యపు అల్లరి, యవ్వనపు కలలు.. ఇవన్నీ ఫోటోలో శాశ్వతం అవుతాయి. ఒక పాత ఆల్బమ్ తిప్పితే కాలం వెనక్కి తిరిగినట్టే ఉంటుంది. ఫోటో అనేది జ్ఞాపకాలకు చిరునామా.

## అరుదైన 'ఫొటోగ్రాఫర్ల'కు వందనం


ఈ రోజు కేవలం ఫోటో దినోత్సవం కాదు, "క్షణాలను నిలబెట్టిన క్షణజ్ఞులకు" మన ఘన వందనం చెప్పే రోజు. 'వారు కేవలం చిత్రకారులు కాదు.. వెలుగుతో వ్రాసే నిజమైన కవులు..'!

## నేటి యుగం.. మొబైల్ ఫొటోగ్రఫీ

ఇప్పుడు ప్రతి ఒక్కరి జేబులోనే కెమెరా ఉంది. స్మార్ట్‌ఫోన్‌లతో ఫోటోగ్రఫీ మరింత విప్లవాత్మకంగా మారింది. ఫిల్టర్లు, ఎడిటింగ్ యాప్స్, సోషల్ మీడియా అన్నీ కలిపి ఫోటోలకు కొత్త జీవం ఇచ్చాయి. 1826లో ఒక క్షణాన్ని బంధించిన నీప్స్ మొదలు పెట్టిన ఈ ప్రయాణం.. నేడు కోట్లాది మంది చేతుల్లో ఫోన్ కెమెరాగా పరిణమించింది. ఫొటోగ్రఫీ అంటే కేవలం టెక్నాలజీ కాదు, అది వెలుగుతో వ్రాసిన జీవనగాథ!
























# పొట్ట దగ్గరి కొవ్వుతో ఇబ్బందులు పడుతున్నారా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!

పొట్ట దగ్గరి కొవ్వు అనేది ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. చాలా మంది సన్నగానే ఉంటారు. కానీ పొట్ట దగ్గర కొవ్వు మాత్రం అధికంగా ఉంటుంది. దీనికి అనేక కారణాలు ఉంటాయి. జన్యువుల ప్రభావం, థైరాయిడ్ సమస్య ఉండడం, ఒకే దగ్గర ఎక్కువ సమయం పాటు కూర్చుని చేయకపోవడం, శారీరక శ్రమ చేయకపోవడం, జంక్ ఫుడ్ ను అధికంగా తినడం, మాంసాహారాన్ని అధికంగా తినడం, మద్యం అధికంగా సేవించడం వంటి పలు కారణాల వల్ల చాలా మందికి పొట్ట దగ్గర కొవ్వు పేరుకుపోతుంది. దీన్ని తగ్గించుకునేందుకు నానా తంటాలు పడుతుంటారు. అయితే ఇప్పుడు చెప్పబోయే కొన్ని చిట్కాలను పాటిస్తూ ఆహారంలో మార్పులు చేసుకుంటే పొట్ట దగ్గరి కొవ్వును చాలా సులభంగా కరిగించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.



**ఫైబర్ ఆహారాలు..**

ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తింటుంటే కొవ్వు సులభంగా కరిగిపోతుంది. ఫైబర్ వల్ల ఆహారాన్ని తక్కువగా తింటారు. కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా లోపలికి చేరుతుంది. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఆకుకూరలు, తాజా పండ్లు, నట్స్, విత్తనాలు, పప్పు దినుసులు వంటి వాటిల్లో లభిస్తుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే పొట్ట దగ్గరి కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. రోజుకు 2 కప్పుల గ్రీన్ టీని చక్కెర లేకుండా తాగాలి. తేనె కూడా అందులో కలపకూడదు. గ్రీన్ టీలో ఈజీసీజీ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మెటబాలిజంను పెంచుతుంది. క్యాలరీలు త్వరగా ఖర్చయ్యేలా చేస్తుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. గ్రీన్ టీని రోజుకు 2 కప్పులకు మించి తాగకూడదు.

**నట్స్, విత్తనాలు..**

బాదంపప్పులు, వాల్ నట్స్, చియా విత్తనాలు, అవిసె గింజలను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో పాలీ అన్‌శాచురేటెడ్, మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. అందువల్ల ఆయా గింజలు లేదా విత్తనాలను రోజూ నీటిలో నానబెట్టి తింటుంటే ఆకలి నియంత్రణలో ఉంటుంది. అధికంగా ఆహారం తినకుండా చూసుకోవచ్చు. దీంతో పొట్ట దగ్గరి కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. ఓట్స్‌ను రోజు వారి ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో ఉండే ఫైబర్ వల్ల పొట్ట దగ్గరి కొవ్వు సులభంగా కరిగిపోతుంది. అలాగే యాపిల్ పండ్లను కూడా రోజూ తినాలి. మొలకలు, క్యారెట్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా బరువును తగ్గిచుకోవచ్చు. నడుము సన్నగా నాజూగ్గా తయారవుతుంది.

**బ్రౌన్ రైస్..**

మీరు రోజూ తినే తెల్ల అన్నానికి బదులుగా బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఇది ఫైబర్‌ను అందిస్తుంది. దీని వల్ల కాస్త తిన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తింటారు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అలాగే పసుపు నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. పసుపులో ఉండే కర్‌క్యుమిన్ బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసాన్ని సేవిస్తుండాలి. మిరియాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. మిరియాల పొడిని తేనెతో కలిపి రోజుకు 2 పూటలా తింటున్నా ఫలితం ఉంటుంది. ఈ చిట్కాలను పాటించడంతోపాటు ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఒత్తిడి వల్ల కూడా ఆహారం అధికంగా తింటారు. ఇది బరువు పెంచేలా చేస్తుంది. కనుక ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. అలాగే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు అయినా వాకింగ్ చేస్తుండాలి. దీని వల్ల పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు.



# హైడ్రేట్ అవ్వండి..

మనిషి శరీరంలో మూడింట్లో రెండు భాగాలు నీరే ఉంటుంది. ఇది తెలియని విషయం కాకపోయినా,చాలాసార్లు మర్చిపోయి నీళ్లు తాగడం తగ్గిస్తారు. దాంతో శరీరంలో నీటి శాతం తగ్గి రకరకాల సమస్యలు వస్తాయి. ఎండాకాలం అయినా, వానాకాలం అయినా.. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా అవసరం. హైడ్రేషన్ అంటే శరీరంలో ద్రవాల స్థాయిలను సరిగ్గా ఉంచుకోవడం. హైడ్రేషన్ ఆరోగ్యాన్ని కాపాడితే, డీహైడ్రేషన్ మనిషిని అన్నివిధాలా కుంగదీస్తుంది.

**ఇవీ ప్రయోజనాలు**

- బాడీ హైడ్రేటెడ్‌గా ఉంటే శరీరంలో పోషకాల రవాణా, వ్యర్థాల తొలగింపు, జాయింట్ లూబ్రికేషన్, ఉష్ణోగ్రత నియంత్రణ వంటివి సక్రమంగా జరుగుతాయి.
- హైడ్రేషన్ వల్ల ఆహారం సరిగ్గా జీర్ణమవ్వడంతో పాటు మలబద్ధకం సమస్యే రాదు. గ్యాస్, ఛాతీలో మంట లాంటివి దరి చేరవు.
- శరీరంలో నీటిస్థాయిలు తగ్గితే, మెదడు పనితీరులో మార్పులు వస్తాయి. మతిమరుపు, మానసిక ఆందోళ పెరుగుతాయి.
- శరీరంలో నీటి శాతం బాగుంటే, గుండె కొట్టుకునే వేగం నియంత్రణలో ఉంటుంది. అలాగే గుండె నుంచి రక్త ప్రసరణను బాగా జరుగుతుంది.
- హైడ్రేషన్ చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తూ, ఎలర్జీలను దూరం చేస్తుంది.
- నీళ్లు సరిపడా తాగితే, అధిక బరువు సమస్య ఉండదు. బరువు తగ్గాలనుకునే వాళ్లు ఎప్పుడు శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి.
- హాయగా ఉండండి..

**ఎప్పుడు ఏం చేయాలి?**

- రోజు పొడవునా సరిపడా నీళ్లు తాగుతూనే ఉండాలి.
- మూడుపూటలా నీటిశాతం ఎక్కువ ఉండే పండ్లు, కూరగాయాలు తీసుకోవాలి.
- వ్యాయామం చేసినప్పుడు, వేడి వాతావరణంలో ఉన్నప్పుడు శరీరంలో నీటిస్థాయిలు తగ్గిపోతాయి. అలాంటప్పుడు మామూలు కంటే ఎక్కువ నీళ్లు తాగాలి.

**ఎవరు ఎంత తాగాలి?**

- ఒక్కొక్కరికి ఒక్కోలా నీటి అవసరం ఉంటుంది. వాతావరణం, ఆరోగ్యం, శారీరక శ్రమను బట్టి ఒక్కొక్క శరీరాన్ని ఒక్కోలా హైడ్రేట్ చేయాలి. అలాగే స్త్రీ, పురుషుల్లోనూ నీటి అవసరం వేరుగా ఉంటుంది.
- పురుషులు: రోజుకు దాదాపు 3.7 లీటర్ల (పదిహేనున్నర కప్పులు) నీళ్లు తీసుకోవాలి.
- మహిళలు: రోజుకు దాదాపు 2.7 లీటర్ల (పదకొండున్నర కప్పులు) నీళ్లు తాగాలి.

**డీహైడ్రేషన్ లక్షణాలు**


- శరీరంలో నీటి స్థాయులు పడిపోయినప్పుడు వివిధ అనారోగ్య సమస్యలు పలకరిస్తాయి. ఆయా లక్షణాలు గుర్తించి వెంటనే నీళ్లు తాగాల్సి ఉంటుంది.
- దాహం వేయడం
- నోరు, చర్మం తడారిపోవడం
- తలనొప్పి
- కళ్లు తిరగడం
- ఏకాగ్రత లోపించడం
- నోటి దుర్వాసన

**ఇవి పాటించండి**

- ఎక్కడికి వెళ్లినా వెంట ఒక నీళ్ల బాటిల్ పెట్టుకుని, కొన్నికొన్ని తాగుతుండాలి.
- దాహం వేసేవరకు ఆగకుండా అప్పుడప్పుడు నీళ్లు తాగాలి.
- ఉదయం లేవగానే, అలాగే రాత్రి నిద్రపోయే ముందూ మంచినీళ్లు తాగాలి.
- వాతావరణ ఉష్ణోగ్రతలను బట్టి తాగే నీటి శాతాన్ని పెంచుకోవాలి. అలాగని చలికాలంలో నీళ్లు తాగడం తగ్గించొద్దు.
- వ్యాయామం, క్రీడల్లో చురుగ్గా ఉండేవాళ్లు, ఎలక్ట్రోలైట్స్ గల డ్రింక్స్ తాగడం మంచిది.

# బెండకాయతో ఇలా చేస్తే రోగాలన్నీ పరార్..!

ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో.. సరికాని జీవనశైలి కారణంగా అనేక మంది అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ముందు డబ్బు కోసం పరుగులు తీస్తున్న జనాలు.. ఆ తరువాత అదే డబ్బుతో జబ్బులను తగ్గించుకునేందుకు తంటాలు పడుతున్నారు. అందుకే 'ప్రీవెన్షన్ బెటర్ దెన్ క్యూర్' అని పెద్దలు చెబుతుంటారు. అంటే రోగం వచ్చిన తరువాత తగ్గించుకోవడానికి ఇబ్బంది పడే బదులుగా.. ఆ రోగం రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ఉత్తమం అని అర్థం. ప్రజలు తమ రోజువారి జీవనశైలిలో స్వల్ప మార్పులు చేసుకుంటే చాలు మంచి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు. అనారోగ్యం బారిన పడకుండా అనేక రకాల హెూమ్ రెమిడీస్‌ను వైద్య నిపుణులు చెబుతుంటారు. వాటిలో ఇవాళ మనం ఒక అద్భుతమైన హెల్త్ టిప్ గురించి తెలుసుకుందాం..



**ఓక్రా వాటర్..**

మున్సిపల్ వాటర్ పేరు విన్నాం.. మినరల్ వాటర్ పేరు విన్నాం.. ఈ ఓక్రా వాటర్ ఏంటని ఆలోచిస్తున్నారా.. దాని గురించే ఇప్పుడు తెలుసుకుందాం. ఓక్రా వాటర్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. రక్తంలో షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. డయాబెటిస్ రాకుండా కాపాడుతుంది. ఈ నీటిలో అధిక శాతం ఉండే విటమిన్ సి.. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అంతేకాదు.. ఇది వివిధ రకాల ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు ప్రతిరోజూ ఒక గ్లాస్ ఓక్రా వాటర్ తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మరి ఈ ఓక్రా వాటర్ ఏంటి..? అసలు దీనిని ఎలా తయారు చేస్తారు..? దీని వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

బెండకాయ ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ విషయం మనందరికీ తెలిసిందే. అయితే, బెండకాయను తినడం కంటే, దానిని రాత్రిపూట నీటిలో నానబెట్టి.. ఉదయం ఆ నీటిని తాగితే మరింత ఆరోగ్య ప్రయోజనం ఉంటుందట. ఈ మధ్య కాలంలో ఈ నీటిని తాగే వారి సంఖ్య కూడా భారీగా పెరుగుతోందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వలన కలిగే ప్రయోజనాలు ఆ నోటా ఈ నోటా వ్యాప్తి చెందుతుండటంతో.. ప్రజాదరణ భారీగా పెరిగిపోతోంది.

**ఓక్రా వాటర్ ఎలా తయారు చేసుకోవాలి..**

నాలుగు లేదా ఐదు తాజా బెండకాయలను తీసుకొని, బాగా కడిగి, చిన్న ముక్కలుగా కోయాలి. ఆ ముక్కలను ఒక గాజు సీసా లేదా కంటైనర్‌లో వేసి, నీటితో నింపాలి. రాత్రంతా ఫ్రిజ్‌లో పెట్టాలి. ఉదయం బెండకాయ ముక్కలను నీటిలోంచి తీసి ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగాలి. ఇలా చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**జీర్ణ సమస్యలను నివారిస్తుంది..**

బెండకాయలో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీని రసం పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా.. గ్యాస్, ఆమ్లత్వం, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలను నివారించడానికి కూడా ఇది సహాయపడుతుంది.

**మధుమేహ నియంత్రణ..**

ఓక్రా నీరు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఇది డయాబెటిస్ ప్రమాదం నుండి రక్షిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు ప్రతిరోజూ ఒక గ్లాసు ఈ నీరు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ..**

బెండకాయ నీళ్లలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ప్రతిరోజూ ఒక గ్లాసు లేడీఫింగర్ వాటర్ తాగడం వల్ల వివిధ ఇన్‌ఫెక్షన్ల నుండి రక్షించుకోవచ్చు.

**బరువు తగ్గడంలో..**

ఓక్రా నీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. త్వరగా బరువు తగ్గాలనుకునే వారు ప్రతిరోజూ ఒక గ్లాసు ఓక్రా నీరు త్రాగాలి.

**చర్మం ఆరోగ్యానికి..**

బెండకాయ నీటిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇది చర్మం అందంగా కనిపించడానికి సహాయపడుతుంది.

**ఆర్థరైటిస్ నుండి ఉపశమనం..**

ఓక్రా నీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కీళ్లలో వాపును తగ్గిస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆర్థరైటిస్ నుండి రక్షిస్తుంది.

**చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది..**

బెండకాయలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో సహాయపడతాయి. ఇది గుండెకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యల నుండి రక్షిస్తుంది.

**క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది..**

ఓక్రా నీటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. తద్వారా క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం 19 ఆగస్టు 2025 | కరీంనగర్ | 7

# తలనొప్పిగా మారిన భారత జట్టు ఎంపిక

## ఒక్కో ప్లేస్‌కు నలుగురు ఆటగాళ్లు పోటీ

ఆసియా కప్ 2025 నేపథ్యంలో భారత జట్టు ఎంపిక పెద్ద తలనొప్పిగా మారింది. సీనియర్ ఆటగాళ్లు, ఐపీఎల్ స్టార్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఎవర్ని ఎంపిక చేయాలి? మరెవర్ని పక్కనపెట్టాలనే



విషయాన్ని అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ తేల్చుకోలేకపోతుంది. ఒక్కో ప్లేస్‌కు ముగ్గురు నుంచి నలుగురు ఆటగాళ్లు పోటీ పడుతున్నారు. ఇంగ్లండ్ పర్యటనలో కెప్టెన్‌గా బ్యాటర్‌గా దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్.. గతేడాదిగా టీమిండియా టీ20 జట్టులో లేడు. ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు ఇంగ్లండ్ గడ్డపై మెరుగైన ప్రదర్శనతో శుభ్‌మన్ గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. అతన్ని తీసుకోవాలా? లేదా? అనే విషయంపై అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ మల్లగుల్లాలు పడుతోంది. అతనితో పాటు యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్‌ల విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మంగళవారం ముంబై వేదికగా ఆసియా కప్ బరిలోకి దిగే భారత జట్టును సెలెక్షన్ కమిటీ ప్రకటించే అవకాశం ఉంది. 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయాల్సి ఉ ంది. అయితే తాజా సమాచారం ప్రకారం 15వ ఆటగాడి ప్లేస్ కోసం శ్రేయస్ అయ్యర్, రింకూ సింగ్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్ మధ్య తీవ్ర పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కెప్టెన్‌గా బ్యాటర్‌గా సత్తా చాటి 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. దాంతో అయ్యర్‌ను తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. అంతేకాకుండా పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో ఒత్తిడిని తట్టుకోవాలంటే అనుభవం కలిగిన ఆటగాళ్లు జట్టులో ఉండాలనే వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు రింకూ సింగ్ ఫినిషర్‌గా జట్టులో కొనసాగుతున్నాడు. చివర్లో తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేయడం అతని స్పెషాలిటీ. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు అతను ఆడిన చివరి అంతర్జాతీయ టీ20ల్లో తీవ్రంగా నిరాశపర్చాడు. రియాన్ పరాగ్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌గా జట్టుకు అడ్వాంటేజ్‌గా మారనున్నాడు. ఇప్పటికే భారత్ తరఫున అతను సత్తా చాటాడు. వాషింగ్టన్ సుందర్ గురించి కూడా ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో అతను అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. మరీ సెలెక్టర్లు ఎవర్ని ఎంపిక చేస్తారో చూడాలి.




# టీంకు కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడు

### ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ వెల్లడి



గత సంవత్సరం జులైలో టీమ్ ఇండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ సెలక్ట్ అయ్యాడు. అప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో భారత్ పెద్దగా విజయాలు సాధించలేదు. టీమ్ సెలక్షన్, స్ట్రాటజీల విషయంలో గంభీర్ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. నాలుగు టెస్ట్ సిరీస్‌లలో ఒకే ఒక్క గెలుపు దక్కింది. స్పెషలిస్ట్ ప్లేయర్స్ కంటే ఆల్ రౌండర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం, కీలక బౌలర్లపైనే అతిగా ఆధారపడటం వంటి నిర్ణయాలతో విమర్శలు ఎదుర్కొన్నాడు.

ఈ ఛాలెంజెస్ ఉన్నప్పటికీ గంభీర్ మ్యాన్ మేనేజ్‌మెంట్‌లో మాత్రం హైలెట్ అయ్యాడు. యంగ్ ప్లేయర్లను ఇన్‌స్పైర్ చెయ్యడంలో, వారిలోని బెస్ట్‌ని బయటకు తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడు. టాప్, సీనియర్ ప్లేయర్లు రోహిత్, కోహ్లీ రిటైర్ అయ్యాక యంగ్ టీమ్ ఇండియాకి కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌లేటెస్ట్ ఇంటర్వ్యూలో చెప్పాడు. ప్రస్తుతం ఇండియా టీమ్ ట్రాన్సిషన్ ఫేజ్‌లో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ప్లేయర్లు రిటైర్మెంట్ ఇచ్చేశారు. మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా వంటి కీలక బౌలర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం లేదు. ఇప్పుడున్న టీమ్‌కి మరీ ఎక్కువ ఎక్స్‌పీరియన్స్ లేదు. కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ మాత్రమే ఎక్స్‌పీరియన్స్‌డ్ బ్యాట్స్‌మెన్‌గా ఉన్నారు. బుమ్రా, సిరాజ్ బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌ను లీడ్ చేస్తున్నారు. చాలామంది ప్లేయర్లు అరంగేట్రం లేదా లాంగ్ గ్యాప్ తర్వాత తిరిగి వచ్చినవారే. టీమ్ టఫ్ స్పాట్‌లో ఉంది. ఇలాంటి టైమ్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ యంగ్ టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తున్నాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ 'రెవ్‌స్పోర్ట్జ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు. గంభీర్ స్ట్రెంత్ ప్లేయర్స్‌ని మోటివేట్ చేయడంలో ఉందని, అతడు టీమ్ ఇండియాకి ప్రాతినిధ్యం వహించడం గౌరవమని శార్దూల్ చెప్పాడు. యంగ్‌స్టర్స్ టాలెంట్‌పై నమ్మకం ఉంచాడని, టీమ్ మీటింగ్స్‌లో గంభీర్ చెప్పిన మాటలను శార్దూల్ గుర్తుచేసుకున్నాడు. 'దేశానికి ఆడటం మీ అదృష్టం. మీకు నమ్మకం ఉంటే, మీరు ఓడించలేని ప్రత్యర్థి లేడు. ఇది మీ రోజు అయితే, మీరు ఎంతగా కోరుకుంటే, అంతగా విజయం సాధిస్తారు.' అని గంభీర్ చెప్పాడని వివరించాడు. హెడ్ కోచ్ మోటివేషన్‌తో, ఈ మైండ్‌సెట్ ప్లేయర్స్‌లో కనిపించింది. వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి యంగ్ ప్లేయర్స్ గంభీర్ గైడెన్స్‌లో డెవలప్ అయ్యారు. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇబ్బంది పడిన శార్దూల్ కూడా గంభీర్ తన కాన్ఫిడెన్స్‌ని బూస్ట్ చేశాడని చెప్పాడు. యంగ్ ప్లేయర్స్‌లోని ఎనర్జీని యూజ్ చేసుకోవడం గంభీర్ విధానం. మోడర్న్ క్రికెట్‌లో, కోచ్ పాత్ర టెక్నికల్ ఛేంజెస్ కంటే, నమ్మకాన్ని పెంపొందించడంలోనే ఎక్కువగా ఉంటుందని గంభీర్ అర్థం చేసుకున్నాడు. తమను తాము నిరూపించుకోవడానికి ఆసక్తిగా ఉన్న యంగ్ ప్లేయర్స్‌కి గైడెన్స్ ఇచ్చాడు. 'యంగ్ ప్లేయర్స్ జట్టులో ఉ న్నప్పుడు, వారు ప్రపంచం ముందు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఏదైనా చేస్తారు. అదే టీమ్ ధైర్యాన్ని పెంచింది. మా జట్టును ముందుకు నడిపించింది' అని శార్దూల్ వివరించాడు.

# మా నాన్నకి క్రికెట్ అంటే అపారమైన ఇష్టం

### శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు

అన్ని ఫార్మాట్లకూ సరిపోయే ఆటతీరుతో, సవాళ్లను దాటే ధైర్యంతో, అలరించే షాట్లతో 'విరాట్ తర్వాత ఎవరు?' అనే ప్రశ్నకు తానే సమాధానం చెబుతున్నాడు ఈ పంజాబీ యువ సంచలనం శుభ్?మన్ గిల్. తాజాగా ఇంగ్లాండ్‌పై జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా కూడా అదరగొట్టాడు. తన ప్రయాణం, తన కలల గురించి చెప్పుకున్న ముచ్చట్లు ఇవే.'మా నాన్నకి క్రికెట్ అంటే అపారమైన ఇష్టం. నిజానికి ఆయనకే క్రికెటర్ కావాలనేది కల. కానీ కుటుంబ పరిస్థితుల కారణంగా సాధ్యం కాలేదు. ఆ కలను నా ద్వారా నెరవేర్చుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఒకసారి మ్యాచ్ చూసేందుకు నేను నాన్నతో కలిసి మొహాలీ వెళ్లాను. అక్కడి స్టేడియం వాతావరణం చూసిన తర్వాత, 'నా బిడ్డ ఇక్కడే క్రికెట్ నేర్చుకోవాలి' అని అనుకున్నారు నాన్న. ఆ తర్వాత మేమంతా మొహాలీకి మారిపోయాం 'చదువుకుంటూనే మొహాలీ క్రికెట్ అసోసియేషన్ అకాడమీలో చేరాను. ప్రతి రోజు ఉ దయం నాలుగు గంటలకు లేచి అకాడమీకి వెళ్లేవాడిని. రెండు గంటల ప్రాక్టీస్ చేసి స్కూల్‌కి వెళ్ళేవాడిని. స్కూల్ నుంచి వచ్చాక మధ్యాహ్నం నాన్న పర్యవేక్షణలో ఒక గంట సాయంత్రం మళ్లీ మూడు గంటలు అకాడమీలో కఠినమైన ప్రాక్టీస్ చేసేవాడిని. అదే నా ఆటతీరుకు పునాది"నా ఆట ఎప్పుడూ నాకంటే పెద్దవాళ్లతోనే ప్రారంభమైంది. పదకొండేళ్లకే అండర్-16 జట్టులోకి పదహారేళ్లకే అండర్-19 జట్టులోకి ఎంపికయ్యా. ఈ ప్రయాణం నాకు కొత్త సవాళ్లు విసిరింది అదే నన్ను మెంటల్‌గా, టెక్నికల్‌గా తీర్చిదిద్దింది"2018లో జరిగిన అండర్%-%19 ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాను. అదే నా కెరీర్‌కి టర్నింగ్ పాయింట్. అప్పుడే ఐపీఎల్ వేలం జరగ్గా కోల్‌కతా జట్టు నన్ను రూ. 1.8 కోట్లకు కొనుగోలు చేసింది' 'ఆ తర్వాత 2019లో భారత్ వన్డే జట్టులోకి ఎంపికయ్యా. 2020 చివర్లో టెస్టుల్లో కూడా నా డెబ్యూ జరిగింది. అలా ఒక్కో మెట్టుగా నా క్రికెట్ ప్రయాణం ముందుకు సాగింది' 'గెలుపులో మాకంటే ఎక్కువ సంతోషపడేది. ఓటమిలో మాకంటే ఎక్కువ బాధపడేది మా అమ్మే. ఆమె రియాక్షన్ చూసి నాకు ఆటలో మోటివేషన్ రెట్టింపవుతుంది. ఇక మా అక్క సంగతి వేరే. ఆమె నా బెస్ట్ ఫ్రెండ్. నా సీక్రెట్స్ అన్నీ ఆమెకే తెలుసు. 'సాధారణంగా ఆటగాళ్లంతా సింగిల్ డిజిట్ జెర్సీ నంబర్స్ కోరుకుంటారు. కానీ నాకు మాత్రం డబుల్ డిజిట్ 77 వచ్చింది. అండర్%-%19 వరల్డ్‌కప్‌లో నేను నంబర్ 7 జెర్సీ కావాలని అడిగాను. అప్పటికే ఆ నంబర్ వేరొకరికి ఇచ్చేశారు. అప్పుడు నేను 77 ఎంచుకున్నాను. రెండు సెవెన్స్ (77) అది కూడా నా లక్కీ నెంబర్ అయిపోయింది' 'ఇంట్లో వాళ్లు నన్ను 'కాకా' అని పిలుస్తారు. (పంజాబీలో దానికి 'బేబీ' అని అర్థం. మన తెలుగులో బుజ్జీ, చిన్నీ అన్నట్టే). అభిమానులకైతే నేను 'ప్రిన్స్'. 'నా బెస్ట్ ఫ్రెండ్ ఇషాన్ కిషన్. ఫుడ్‌లో నాకు సుషీ, ఆలూ పరాఠా చాలా ఇష్టం"చిన్నప్పుడు నాకు బ్యాట్, బాల్ తప్ప వేరే బొమ్మలు కావలసిన అవసరమే ఉండేది కాదు. అవే నా తోడు. నిద్రపోయేటప్పుడుకూడా వాటిని నా పక్కన పెట్టుకునేవాడిని. నా ఆ క్రేజ్ చూసిన నాన్న మా పొలంలోనే ఒక చిన్న గ్రౌండ్ సిద్ధం చేశారు. ఊరిలోని పిల్లల్ని పిలిచి, నన్ను ఔట్ చేస్తే రూ. 100 ఇస్తానని చెప్పేవారు. అప్పట్లో డబ్బులు పోకూడదనే ఉత్సాహంతో వికెట్ కాపాడుకునే నైపుణ్యం నేర్చుకున్నాను. అదే నన్ను ఇక్కడిదాకా తీసుకొచ్చింది. అందుకే నాన్నే నా తొలి గురువు అని ఎప్పుడూ చెప్పుకుంటుంటా. ఇప్పటికీ మ్యాచ్ అయిపోయాక ముందుగా ఫోన్ చేసే వ్యక్తి మా నాన్నే'నాకు



మొదటి నుంచీ అందరినీ కలుపుకొని పోయే స్వభావం ఉంది. అదే నాకు టీమ్‌లో ఒక బలం. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు రెండు సీజన్ల పాటు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం ఇప్పుడు నాకు చాలా ఉపయోగపడుతోంది. కానీ, బీసీసీఐ నా పేరును టెస్టు కెప్టెన్‌గా ప్రకటించగానే 'విదేశాల్లో ఏ రికార్డు లేకుండా ఎలా ఎంపిక చేశారు?' అంటూ చాలా విమర్శలు వచ్చాయి. అయితే సారథిగా నా తొలి టెస్టులోనే మెరుగైన ప్రదర్శన ఇవ్వగానే అందరికీ నా సామర్థ్యంపై నమ్మకం పెరిగింది. ఇక దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ %-% వాళ్లిద్దరి నైపుణ్యాలు నాలో ఉన్నాయని చెబుతుండటం నాకు మరింత బలాన్నిచ్చింది. అది నాకు మోటివేషన్ కూడా అయిందని అన్నారు.

# ఆసియా కప్‌లో భారత్‌ను ఓడిస్తాం

### పీసీబీ చీఫ్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు 2025 ఆసియా కప్ కోసం 17 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఈ సందర్భంగా కొన్ని గట్టి నిర్ణయాలు తీసుకుంది. జట్టు ఎంపికలో ఆశ్చర్యకరంగా బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్, నసీమ్ షా వంటి ప్రముఖ ఆటగాళ్లను సెలెక్టర్లు పక్కన పెట్టారు. పీసీబీ చీఫ్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్ ఈ జట్టు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టును ఓడించే సామర్థ్యం కలిగి ఉందని ధీమాగా ఉన్నారు. ఇటీవలి పేలవమైన ప్రదర్శనలు ఉన్నప్పటికీ, ఈ జట్టు ఆసియా కప్‌లో భారత్‌ను ఓడించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "భారత్‌తో మ్యాచ్‌లు ఎప్పుడూ ఉ త్కంఠభరితంగా ఉంటాయి. ఈ 17 మంది సభ్యుల జట్టు ఏ జట్టునైనా ఓడించే సత్తా కలిగి ఉంది. మనం వారిపై ఒత్తిడి చేయకూడదు, కానీ నాకు ఈ జట్టు మీద పూర్తి నమ్మకం ఉంది," అని జావేద్ అన్నారు. యువ ఆటగాళ్లపై నమ్మకం ఉంచి, బాబర్ ఆజం వంటి సీనియర్ ఆటగాళ్లను తప్పించింది. పాకిస్తాన్ సూపర్ లీగ్ ఆటగాళ్ల ఎంపికలో కీలక పాత్ర పోషించిందని జావేద్ తెలిపారు. "మేము సీనియర్ ఆటగాళ్లను పూర్తిగా




విస్మరించడం లేదు. ప్రస్తుత ఎంపిక ఆటగాళ్ల అభివృద్ధిని బట్టి జరిగింది. సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, మరియు ఫఖర్ జమాన్‌లను ఉదాహరణలుగా చెప్పవచ్చు. సాహిబ్‌జాదా తిరిగి రాగలిగాడు, సైమ్ కూడా ప్రారంభంలో ఇబ్బంది పడినా తర్వాత రాణించాడు," అని జావేద్ వివరించారు. ఆయన మరింత మాట్లాడుతూ, "ఆటగాడి కెరీర్‌ను ఒక్కసారిగా ముగించలేం. అవకాశాలు ఎల్లప్పుడూ ఉంటాయి. ప్రస్తుతం కొందరు ఆటగాళ్లు , బిగ్ బాష్ లీగ్ వంటి టోర్నమెంట్లలో అనుభవం సంపాదిస్తున్నారు. ఎవరు మెరుగైన ప్రదర్శన చేస్తారో, వారే జట్టులో చోటు దక్కించుకుంటారు," అని జావేద్ స్పష్టం చేశారు. బాబర్ ఆజం జట్టులో చేరని విషయంపై మాట్లాడుతూ, జావేద్ ఇలా అన్నారు: "బాబర్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో మరియు స్ట్రైక్ రేట్‌లో కొన్ని అంశాల్లో మెరుగుపడాలని మేము సూచించాము. అతను దానిపై కఠినంగా పని చేస్తున్నాడు. బాబర్ వంటి ఆటగాడు బిగ్ బాష్ లీగ్‌లో ఆడి, టీ20 ఫార్మాట్‌లో మెరుగైన ప్రదర్శన చేయగలడని నమ్ముతున్నాము. అతను అద్భుతమైన ఆటగాడు, అతన్ని విస్మరించడం అసాధ్యం." అని జావెద్ పేర్కొన్నాడు.

**పాకిస్తాన్ క్రికెట్ జట్టు :** సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్ , ఫహీమ్ అష్రఫ్, ఫకర్ జమాన్, హారీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హరీస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీమ్ జూనియర్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ షా అఫ్రిది, సుఫ్యాన్ మొకిమ్

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...





# విడుదలకు సిద్ధంగా అనుష్క ఘాటి




టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. దస్సోరా సాంగ్‌ను ఆగస్టు 20న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు- కొత్త లుక్ విడుదల చేశారు. విక్రమ్ ప్రభు, అనుష్క తమ భుజాలపై భారీ మూటలు మోస్తూ కొండలపై నుంచి వస్తున్న లుక్ పాటపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ పాటను నాగవెల్లి విద్యాసాగర్ కంపోజ్ చేశాడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోన్న నేపథ్యంలో నిరాశ చెందుతున్న అభిమానులు, ఫాలోవర్లు ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని అనుష్క టీంకు రిక్వెస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి

విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు- గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.





# రావు బహద్దూర్ టీజర్

టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ ఎన్నో సినిమాలలో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించారు.. బ్లఫ్ మాస్టర్ సినిమా తర్వాత ఆయన నటనకు చాలామంది ఫిదా అయ్యారు. ఇటీవల జీబ్రా చిత్రంతో ఆకట్టుకున్న సత్యదేవ్ ఇప్పుడు రావు బహదూర్ అనే చిత్రంతో మరింత వినోదం పంచబోతున్నాడు. ఆయన నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తున్న వారికి ఈ మూవీ సమాధానం చెప్పేల కనిపిస్తుంది. 'రావు బహదూర్' అనే -టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్ పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించాడు. ఇటీవల విడుదలైన పోస్టర్‌ని చూసి ఇది ఫాంటసీ డ్రామా కానుందా? అనే ఆసక్తి కలుగుతుంది. ఈ చిత్రాన్ని కేరాఫ్ కంచరపాలెం దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు.'అనుమానం పెనుభూతం' అనే లైన్‌ను హైలైట్ చేస్తున్న నేపథ్యంలో ఇందులో ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయని అర్థమవుతుంది.తాజాగా మూవీ టీజర్ రాజమౌళి చేతుల మీదుగా విడుదల చేశారు. టీజర్.. నాకు అనుమానం అనే భూతం పట్టిందనే ఆసక్తికర డైలాగ్‌తో ప్రారంభమైంది. సన్నివేశాలు ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. సైకలాజికల్ డ్రామాగా దీనిని తీర్చి దిద్దినట్టు- టీ-జర్ చూస్తుంటే తెలుస్తుంది. వచ్చే సమ్మర్‌కి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం ద్వారా సత్యదేవ్ నుంచి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనం మళ్ళీ ఆయనలో చూడబోతున్నామని, మహేశ్వర ఉగ్రరూపస్య తరహా ఇంపాక్ట్‌ను వెంకటేష్ మహా మళ్ళీ అందించబోతున్నాడని అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీచక్ర ఎంటర్‌టైన్మెంట్స్, ఏ ప్లస్ ఎస్ సినిమాస్ నిర్మిస్తుండగా, సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ సమర్పిస్తున్నారు. 'రావు బహదూర్' అనేది ఓ రాజవంశం నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ డ్రామా. దీనికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహానే చేశారు. స్మరణ్ సాయి సంగీతం సమకూరు-స్తుండగా.. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి దినేష్ యాదవ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు

**బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు. కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది. అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. టాక్సిక్ కోసం ఇప్పటికే పలు భాషల నుంచి స్టార్లను తీసుకోగా ఇప్పుడు కన్నడ ఇండస్ట్రీ నుంచి రుక్మిణి కూడా తోడైనట్టు తెలుస్తోంది. కియారా అద్వానీ, నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా లాంటి భారీ తారాగణంతో పాటూ రుక్మిణి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. టాక్సిక్ లో రుక్మిణి నటిస్తుందనే విషయాన్ని మేకర్స్ ఇంకా అధికారికంగా అనౌన్స్ చేయకపోయినప్పటికీ ఇప్పటికే ఈ సినిమా కోసం రుక్మిణి పలు షెడ్యూళ్ల షూటింగ్ ను కూడా పూర్తి చేశారని శాండిల్‌వుడ్ వర్గాల నుంచి లీకులందుతున్నాయి. ఇంగ్లీష్, కన్నడ భాషల్లో సమాంతరంగా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా వచ్చే ఏడాది మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.**



# దివంగత కోట శ్రీనివాసరావు ఇంట మరో విషాదం...

## ఆయన సతీమణి రుక్మిణి తుది శ్వాస విడిచారు...



దివంగత నటుడు కోట శ్రీనివాసరావు ఇంట విషాదం నెలకొంది. ఆయన భార్య రుక్మిణి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె సోమవారం ఆగస్టు 18న తుదిశ్వాస విడిచారు.

కాగా కోట శ్రీనివాసరావు నెల రోజుల క్రితమే పరమపదించారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో జూలై 13న కన్నుమూశారు. ఆయన మరణించిన నెల రోజులకే భార్య మరణించడం విషాదకరం! కోట రుక్మిణి మృతిపై పలువురు సెలబ్రిటీలు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

విలక్షణ నటుడు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా కోట శ్రీనివాసరావు తనదైన ముద్ర వేశారు. విలన్‌గా, తండ్రిగా, కామెడీ విలన్‌గా, రాజకీయ నాయకుడిగా విభిన్న పాత్రలో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో రంగప్రవేశం చేసిన కోట.. అన్నిరకాల పాత్రలు పోషించి తెలుగు తెరపై ఆల్‌రౌండర్‌గా నిలిచారు.

# ఇంటివాడు కాబోతున్న గాయకుడు సిప్లిగంజ్

## ప్రేమికురాలు హరిణిరెడ్డితో నిశ్చితార్థం



బిగ్ బాస్ సీజన్ 3 విజేత, 'నాటు- నాటు-' పాటతో ఆస్కార్ వేదికపై తెలుగు పాటను నిలబెట్టిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రేమికురాలు హరిణి రెడ్డితో ఇటీవల నిశ్చితార్థం జరుపుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎప్పుడూ తన వ్యక్తిగత విషయాలను అ భి మా ను ల తో పంచుకుంటూ కనిపించే రాహుల్ ఈసారి మాత్రం తన నిశ్చితార్థ వేడుకను చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఎటువంటి అధికారిక ప్రకటన చేయకపోయిన, వారికి సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో ఇది వెలుగులోకి వచ్చింది.ఫొటోలో రాహుల్, హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. రాహుల్ పాస్టెల్ లావెండర్ షేర్వానీలో రాయల్ లుక్‌లో కనిపించగా, హరిణి ఆరెంజ్ కలర్ లెహంగాను ధరించి తళుక్కుమంది. ఈ జంటని చూసిన వారంతా కూడా చూడముచ్చటగా ఉందంటు-న్నారు. మరి పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అనే దానిపై క్లారిటీ- రావలసి ఉంది. హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి సమాచారం లేనప్పటికీ, ఆమె కూడా టాలీవుడ్ ఇండస్ట్రీక్రి సంబంధించిన వ్యక్తిగానే భావిస్తున్నారు. యాంకర్ విష్ణుప్రియ, సింగర్ నోయల్, స్రవంతి చొక్కారపు, గీతా మాధురి, అరియానా, సన్నీ, జబర్దస్త్ రోహిణి, కరుణ భూషణ్ వంటి పలువురు ఇండస్ట్రీ ప్రముఖులు ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ శుభవార్త బయటకు వచ్చాక, రాహుల్ అభిమానులు సోషల్ మీడియాలో కంగ్రాట్స్ చెబుతున్నారు. గతంలో రాహుల్ సిప్లిగంజ్.. అషూ రెడ్డితో ప్రేమలో ఉన్నారని జోరుగా ప్రచారం సాగింది. ఇప్పుడు వాటన్నింటికి పులిస్టాప్ పడింది. ఇక రాహుల్ ప్రస్తుతం సింగర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. 'మరిపాలే', 'బోనాలే', 'పెడవలే పడితేనా', 'ఊహలు గుసగుసలాడే', 'నాటు- నాటు-' వంటి ఎన్నో హిట్ సాంగ్స్‌తో యువతను అలరిస్తూ వస్తున్నాడు. పర్సనల్ లైఫ్‌లో కూడా గుడ్ న్యూస్ చెప్పి ఫ్యాన్స్‌ని ఖుషీ చేశాడు.

# కొదమసింహంలో ఆ ఏమోషన్ లేదు

## ఆనాటి చిరు సినిమాపై రాజమౌళి అభిప్రాయం

ప్రస్తుతం రాజమౌళి మహేశ్‌బాబుతో మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవంబరులో ఇందుకు సంబంధించిన లుక్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. సన్నివేశాలను భావోద్వేగంగా మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో సిద్ధహస్తులు దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరించడమే కాదు, బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపిస్తాయి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగభరితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం'చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. అప్పట్లో థియేటర్‌లో 'కొదమసింహం' సినిమా చూస్తున్నా. అందులో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోతారు. అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. ఆ సీన్ చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యా. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదనిపించింది. సాయం చేసిన ఒక వ్యక్తికి థ్యాంక్స్ చెప్పకపోతే ఆ భావోద్వేగం ఎలా సంపూర్ణమవు తుందనిపించింది. అది నా మైండ్‌లో అలాగే ఉండిపోయింది. ఒక ప్రేక్షకుడిగా అప్పుడు నా ఎమోషన్ తృప్తి చెందలేదు. అందుకే 'మగధీర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయని రాజమౌళి చెప్పుకొచ్చారు.




Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
19 ఆగస్టు 2025


# భద్రత..బందోబస్తు కొరకే 'ఆన్ లైన్' నమోదు విధానం

- **గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి.**
- **జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపం నకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు.గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకో వాలి అని అన్నారు. అందు కొరకు http://policeportal. tspolice.gov.in% nHû %site నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు. వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారికి జగిత్యాల జిల్లా పోలీసు వారి విజ్ఞప్తి 1. భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం. గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి. 2. గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి.3. మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. 4. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి. మండపంలో 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటరీలను నియమించాలి.5. గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో, %టఱతీవ వఞఅఱఅస్త్రబఱఅష్టవతీ% డ్రమ్ముల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి.6. మండపాల్లో మరియు శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు.విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. 7. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం. మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమలు నిర్వహించేటప్పుడు పోలీసు వారికి ముందుగానే తెలియపరచాలి. తద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీస్ శాఖ చూసుకోవడం జరుగుతుంది.8. మండపాల్లో ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.9. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలి.మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి.10. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున మరియు నిమజ్జనం రోజున



నిర్వాహకులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలిగించకుండా శోభాయాత్రను నిర్వహించుకోవాలి. 11. గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం చేయకూడదు.శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా స్లొగన్స్ చేయకూడదు. శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధం. 12. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి రుమర్స్, వదంతులు నమ్మకూడదు ఎలాంటి సందేహం ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలి.13. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ గణేష్ మండపల వద్ద, శోభాయాత్రలో మహిళలకు, పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.14. గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలను సరైన కండిషన్లో ఉండాలి , అదేవిధంగా డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం సంబంధించిన పేపర్స్ ఉ ండాలి.15. గణేష్ మండపాలో పాయింట్ బుక్స్ ను ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీస్ శాఖ వారు మండపాలను పర్యవేక్షిస్తారు వారికి సహకరించాలి. పోలీసు వారు సూచించిన పై నియమాలను మరియు నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ అశోక్ కుమార్ మనవి చేశారు.

# వర్షాల్లో విద్యుత్ ప్రమాదాలపై హెచ్చరిక

- **బీ-'కేర్ ఫుల్'.!!**
- **జాగ్రత్త లేకపోతే ప్రమాదం!**

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** వర్షపు నీరు కురుస్తున్నప్పుడల్లా.. ప్రమాదం పొంచి వుంటుందని విద్యుత్ శాఖ ప్రజలను జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తోంది. ఒక చిన్న పొరపాటు కూడా విద్యుత్ షాక్‌కు దారితీస్తుంది. ఇంట్లో, బయట, రోడ్లపై వాడే విద్యుత్ పరికరాలు, తీగలు, స్తంభాలు ఇలా సురక్షితంగా ఉండేలా చూసుకోవడం ఇప్పుడు అత్యవసరం. వ్యవసాయదారులు కూడా మోటార్లు ఆన్ చేసే సమయంలో 'స్విఛ్





బోర్డు'లను ఓసారి చెక్ చేసుకోండి.తడి చేతులతో ఆన్ చేయకండి. అలానే..పాములు కూడా ఏమైనా ఉన్నాయే-ఎమో తనిఖీ చేయండి.

### ప్రధాన సూచనలు:

వర్షంలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగల దగ్గర దగ్గరగా వెళ్లవద్దు. తడి చేతులతో స్విచ్‌లు ఆన్/ఆఫ్ చేయవద్దు. ఇంట్లో తడి నేలపై ఎలక్ట్రిక్ పరికరాలు ఉంచకూడదు. ఇనుప రాడ్లు, సిమెంట్ రాడ్లు, టిన్ షీట్లు బయట ఉంచకండి. తెగి పడిన విద్యుత్ తీగలను తాకవద్దుబీ వెంటనే 1912కి సమాచారం ఇవ్వండి. వర్షపు నీటితో నిండిన రోడ్లు, పొలాల్లో ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగకండి. పిల్లలు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఆడరాదు. ఇంట్లో ఫ్యూజ్‌లను తనిఖీ చేసి, పరికరాలను వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోండి.వర్షాకాలంలో మోటార్ వాడకాన్ని తగ్గించండి.అత్యవసర పరిస్థితుల్లో: విద్యుత్ సమస్యల కోసం టోల్ ఫ్రీ 1912కి వెంటనే కాల్ చేయండి.

# కోరుట్ల బెండపల్లి లో వర్షాలకు కూలిన ఇళ్ళు



## అప్రమత్తత వల్ల తప్పిన ప్రాణాలు

**నేటి సాక్షి - కోరుట్ల రాధారపు నర్సయ్య ) :** గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోరుట్ల పట్టణంలోని 30వ వార్డు లో గల 'బెండపల్లి'లో రెండు ఇళ్ళు కూలి పోయాయి.ఇంట్లోని కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండటంతో ప్రాణాలు దక్కాయి.కోరుట్ల పట్టణంలోని బెండపల్లి పెద్ద పైప్ ఏరియా ప్రాంతంలో, ఎండి అమిరుద్దీన్ (ఫిజికల్ హ్యాండీక్యాప్) మరియు ఎండి లతీఫ్ (ఆటోడ్రైవర్) వారి ఇళ్ళు, తెల్లవారుజామున సుమారు 4 గంటలకు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కూలిపోయాయి.సామాజిక కార్యకర్త, అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్ తెలిపారు. వెంటనే స్పందించిన ఇంటి యజమానులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి, విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు.ఆ ఇళ్లు కూలిపోయిన సమయంలో ఇంట్లో పెద్దలు, పిల్లలు అందరూ ఉండటంతో ప్రాణాపాయం తప్పింది.

### అధికారుల దృష్టికి..

కోరుట్ల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దివాకర్ కు.. తాసిల్దార్ కృష్ణచైతన్య కు, మున్సిపల్ కమిషనర్ రవిందర్ కు ఈ విషయాన్ని తెలియజేశారు.వారు ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితులకు సాయం అందించాలని, ఇందిరమ్మ హౌసింగ్ స్కీం కింద ఇల్లు నిర్మించుకోవడానికి లోన్ మంజూరు చేయాలని అడ్వకేట్ మహమ్మద్దీన్, ముస్లిం వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు మొహమ్మద్ చాంద్ పాషా డిమాండ్ చేశారు.



# గన్నేరువరం లో వింత

### తరలివస్తున్న జనం



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** బ్రహ్మంగారు కాలజ్ఞానం ప్రకారం ప్రతీ సత్యం నేటికీ ఒక్కొక్కటిగా ఊహాకందని వింతలు కళ్ళ ముందే జరుతుండడం ఒకింత ఆశ్చర్యం కలిగిస్తుంది. అలాంటి వింత గొర్రె పిల్లలు జన్మించిన సంఘటన గన్నేరువరం మండలకేంద్రంలో చేసుకుంది.ఒక గొర్రెకు ఒకటి లేదా రెండు మరియు మూడు పిల్లలను జన్మనిస్తాయి కానీ గన్నేరువరం గ్రామానికి చెందిన ముడికే ఎల్లయ్య గొర్రెకు నాలుగు పిల్లలను జన్మనిచ్చింది, ముడికే ఎల్లయ్య మేకలను, గొర్రెలను పెంచుకొని జీవనం సాగిస్తున్నాడు. తల్లి గొర్రె మరియు పిల్లలు ఆరోగ్యంగానే ఉందని తెలిపారు. గొర్రె పిల్లను చూసి ఆశ్చర్యపోయిన ఎల్లయ్య మాట్లాడుతూ.. ఎప్పుడూ ఇలాంటి సంఘటన చూడలేదని గ్రామస్తులతో అన్నారు. ఈ వింతను చూడ్డానికి ప్రజలు బారులు తీరారు.

# భక్తులతో కిక్కిరిసిన మానస దేవి ఆలయం



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో గన్నేరువరం మండలం లోని కాసింపేట గ్రామములో వెలసిన స్వయంభువ మానస దేవి భక్తులతో కిక్కిరిసిపోయింది ఉదయం నుండే సహస్రనామం అర్చనలతో ప్రారంభమైన వేడుకలు అమ్మవారికి సహస్ర పుష్పార్చన పంచామృత అభిషేకం గావించారు అనంతరం భక్తులు 108 శివ లింగాలకు అర్చనలు చేశారు

# ధన్వాడలో టిఎల్ఎం మేళ

### పరిశీలించిన మండల ఎంఈఓ



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 18 :**నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల విద్యాశాఖ అధికారి ఎం గాయత్రి టి ఎల్ ఎం మేళా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇందులో ధన్వాడ కొండాపూర్ కాంప్లెక్స్ కాంప్లెక్స్ హెచ్ఎం. వి శంకరయ్య గారు మరియు కిష్టయ్య మల్లికార్జున్ రమేష్ కురుమూర్తి శ్రీనివాస్ సిఆర్పి నారాయణ వెంకటరమణ నారాయణ చారి శ్వేత శృతి సౌజన్య భారతి పాల్గొనడం జరిగింది. 14 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కల్వర్టును బాగు చేయించిన నాయకులు



**నేటి సాక్షి, కోటపల్లి :** ఇటీవల కురిసిన బారీ వర్షాలకు కోటపల్లి మండలంలోని నక్కలపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో మల్లంపేట దగ్గరలో ఉన్నటువంటి కల్వర్టు పూర్తిగా కూలడంతో రాకపోకలు ఐదు గ్రామాలకు నిలిచిపోయి ప్రజలు నానా అవస్థలు పడగా గమనించిన నక్కల పల్లి మాజీ సర్పంచ్ తోట అశోక్, మరియు వేము గంటి శ్రావణ్ రెడ్డి తక్షణమే స్పందించి కల్వర్టు కు జేసీబీ సాయంతో మరమ్మతులు చేపించి రవాణకి ఆటంకాలు లేకుండా చేశారు. వీరు చేసిన పనికి గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, నాయకులు తెప్పల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మన్నించయ్యా గణపయ్య- జోరుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్

- విగ్రహాల తయారీ
- రసాయనాలతో పెనుముప్పు
- పర్యావరణవేత్తల గగ్గోలు

**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 18 :** గణనాథులు కొలువుదీరేందుకు ఇక పది రోజుల సమయం ఉండడంతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాల తయారీ జోరుగా సాగుతోంది. పశ్చిమగోదావరి జిల్లాలోని పీఓపీ విగ్రహాల తయారీలో తలమునక లైన నిర్వహకులు, విగ్రహాల ఆర్డర్లను పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు. మరో వేపు వేడుకలకు ఆయా ఆలయ కమిటీలు ఊరువాడ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సన్నద్ధమవు తున్నాయి. మరోవైపు ప్లాస్టార్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణ కాలుష్యం ఎక్కువగా నెలకొంటుందని సామాజిక వేత్తలు ఆందోళన చెందుతున్నారు. విగ్రహాల తయారీలో వినియోగించే రసాయనాలు కారణంగా నీటిలోని జలరాసులకు ప్రమాదం పొంచి ఉంటుంది. ఆ రసాయనాలు

వల్ల నీటిని తాగే జనజీవరాశులు ప్రమాద భారీన పడతాయి. ఆ నీటి ద్వారా వచ్చే ఆహారం తినడం వల్ల అనారోగ్య లక్షణాలకు గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారు. జోరుగా అమ్మకాలు రాజస్థాన్, హైదరాబాద్, విజయవాడ, వరంగల్, బెంగళూరు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రత్యేక కళాకారులు, వ్యాపారులు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చిన్నచిన్న గుడారాలు ఏర్పాటు చేసుకుని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో భారీ వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు. అడుగు నుంచి 15 అడుగుల ప్రతిమలను తీర్చిదిద్దిస్తున్నారు. పర్యావరణం కలుషితమవుతుందని సామాజిక వేత్తలు విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణవేత్తలు గగ్గోలు పెడుతున్న ఈ విగ్రహాల వాడకం ఆగడం లేదు. ఫలితంగా అందమైన ఆకృతుల్లో నేత్రపర్వంగా రసాయన రంగులు దిద్ది విగ్రహాలకు ఆకర్షితులయ్యి కమిటీలు వాటికే మొగ్గుచూపుతున్నారు.



### జీవకోటికి పెనుముప్పే..

వినాయక విగ్రహాల తయారీకి ఉపయోగించే రంగుల్లో మెగ్నీషియం, గంధకం, కాడ్మియం, జిప్సం, సీసం వంటి రసాయన పదార్థాలు ఉండడం వల్ల విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినప్పుడు కరగవని ఫలితంగా నీటి కాలుష్యం పెరుగుతోందని, ఈ రసాయనాలు వల్ల వాతావరణ కాలుష్యం కూడా జరుగుతోందని, ఇది జీవకోటికి పెనుముప్పుగా పరిగణస్తుందని నిపుణులు ఆందోళన చెందుతున్నారు.

### అవగాహన లోపంతో..

లంబోదరుడి విగ్రహాలు ఆధునిక హంగులు, ఆకర్షిణీయమైన రంగులతో రూపుదిద్దుకుంటు న్నాయి. ఇవి పర్యావరణ కాలుష్యానికి మరింత ఊతమిస్తాయి. మట్టి గణపతులే మేలని, వాటిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కాలుష్య నియంత్రణ మండలి, పలు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, పలువురు పర్యావరణ హితులు సమావేశాలు, సదస్సులు నిర్వహించి ప్రచారం చేస్తున్నా పెద్దగా మార్పు కనబడడం లేదు. ప్రజల్లో అవగాహన లోపంతో నూటికి 90 శాతం విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో రూపొందించినవే కనబడుతున్నాయి.

### బాధ్యత తీసుకోవాలి

మట్టి వినాయక ప్రతిమల వినియోగంపై ప్రజలకు ప్రభుత్వం అవగాహన కల్పించాలి. కాలుష్యాన్ని మిగిల్చే వాటికన్న మట్టి విగ్రహాలు వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడిన వారమవుతామన్న భావన అందరిలో కలిగించాలి. ఆధునిక హంగులు, రసాయనాలతో కూడిన రంగుల విగ్రహాలను పూజించడం సమాజానికి హాని. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని, కాలుష్య రహిత సమాజాన్ని అందించేందుకు ఎవరికి వారు బాధ్యత తీసుకోవాలి

# గల్లి గల్లికి సిసి రోడ్లు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి**



**నేటి సాక్షి జిన్నారం :** బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ.అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీ, శక్తి ఎంక్లేవ్, శ్రీ రామ్ నగర్ కాలనీ, విఘ్నేశ్వర కాలనీ, బీరప్ప బస్తి, జ్యోతి నగర్, మల్లన్న బస్తి, బాలాజీ నగర్, ఓల్డ్ విలేజ్, తదితర కాలనీలలో 2 కోట్ల 75 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.స్థానిక నాయకుల ద్వారా నిరంతరం సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోనూ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, కమిషనర్ కిషన్, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన బద్దు నాయక్ తండ

**పట్టించుకోని అధికారులు**



**నేటి సాక్షి,** నారాయణపేట జిల్లాలోని బద్దు నాయక్ తండ అధ్వానంగా మారిందని తాండవాసులు వెంకటేష్ నాయక్, రవి నాయక్ లు తెలిపారు. సోమవారం మరికెల్లో స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బద్దు నాయక్ తాండకు వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని వారు వివరించారు. రహదారి గుంతలు పడిపోయాయని వారు వివరించారు. అధికారులు స్పందించి రహదారిని మరమ్మతులు పనులు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 18 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలం కాటవరంలో సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ పూజా కార్యక్రమాలలో భాగంగా ఎమ్మెల్యే దేవాలయానికి వచ్చి ఈ పూజలో నిర్వహించారు. అలాగే ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమిత్ షాను కలిసిన ఎంపీ



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 18 :** ఢిల్లీలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ బిజీ బిజీ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పాల్గొంటూనే కేంద్ర మంత్రులతో భేటీ సోమవారం పార్లమెంటులో కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షాను మర్యాద పూర్వకంగా కలిసిన మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణ రాష్ట్రంలో తాజా రాజకీయాలు, పలు ఇతర అంశాలపై చర్చించారు.

# రైతుల మేలు కోరే ప్రభుత్వం కొలువుదీరింది



## కూటమి నాయకులు

**నేటిసాక్షి, నరసాపురం/భీమవరం, ఆగస్టు 18 :** రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసే ప్రభుత్వం ఏర్పడిందని, ఏ వర్గానికి అన్యాయం జరగకుండ కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, టీడీపీ ఇంచార్జి రామరాజులు తెలిపారు.నరసాపురం నియోజకవర్గ రైతులు 100 ట్రాక్టర్లతో సోమవారం ముత్యాలపల్లి గ్రామం నుంచి నరసాపురం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రైతులు ఆనందోత్సాహంతో కొలహాలంగా నరసాపురం పట్టణంలో 100 ట్రాక్టర్లతో కనివిని ఎరుగని రీతిలో భారీ ర్యాలీ నిర్వహించటం, రైతులతో కలిసి తాము నడవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అన్ని రంగాల వారి మెప్పు పొందుతు మన కూటమి ప్రభుత్వం అభివృద్ధి పదంలో దుసుకుపోతుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల సైతం సలాం కొట్టేలా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని అందుకే ఇది మంచి ప్రభుత్వం అని అన్నారు. ఈ ఒక్క ఆగష్టు నెలలోనే 5 పథకాలను ప్రవేశ పెట్టిందని అన్నదాత సుఖీభవ, నాయి బ్రాహ్మిణ సెలూన్లకు మరియు చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, చేనేత కారులకు చేనేత ముద్ర పథకం, గీత కార్మికులకు బార్లలో రిజేర్వేషన్, మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాలు అందించారని తెలిపారు. ఇంతటి భారీ ర్యాలీ చేసిన ట్రాక్టర్ యజమానులకు, రైతులకు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి అభిమానం మాపై, మన ప్రభుత్వంపై ఎప్పుడు ఉ ఒడాలన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు ట్రాక్టర్ల ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ల నడిపారు. అనంతరం ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటలకు పాలాభిషేకం చేసిన రైతులందరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసైనికులు, వీరమహిళలు, రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



## పాల్గొన్న గౌడ సంఘ నాయకులు, పెద్దలు

**నేటిసాక్షి, నరసాపురం/భీమవరం, ఆగస్టు 18 :** పాలకోడేరు మండలం, పాలకోడేరు గ్రామం స్థానిక పురాణా దిమ్మ సెంటర్ పాపన్న గౌడ్ విగ్రహం వద్ద సోమవారం తొలి బహుజన వీరుడు, సాహస సూర్యుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు గౌడ అధ్యక్షులు కారింకి సాయిబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘ పెద్దలు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాపన్న గౌడ్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే బహుజనులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి ఆత్మగౌరవానికీ , ధీరత్వానికి ప్రతీకగా నిలిచి, రాజకీయ సామాజిక సమానత్వం కోసం కృషి చేసి, కుల మత వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని ఆనాటి కాలంలోనే పోరాడిన యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు అంగర సుబ్బారావు, అత్తిలి వెంకటేశ్వరరావు పండు, అధ్యక్షులు కారింకి సాయిబాబు, కారింకి వెంకట సత్యనారాయణ డాక్టర్ విగ్రహదాత మాన్యం తేజ గౌడ్, కార్యదర్శి బెజవాడ సుబ్బారావు,యిర్రింకి సురేష్ స్వామి, కారింకి రామకృష్ణ, కట్టా చంటి, బొర్రా వినయ్, మేక వాసు, తొంటా చంద్రం, సిద్దగని రాము, చిటికెన సోమయ్య, తొంటా పెద్ద సత్యనారాయణ, మిద్దె శీను, మాధు పెద్దిరాజు, సిరి ల్యాబ్ కట్టా సత్యనారాయణ, అంగర నాగబాబు, అంగర రమేష్, మట్టా సుబ్రహ్మణ్యం, అంగర ఆంజనేయులు, ఐ.గిరి సత్య వర్ధన్ గౌడ్ తదితర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు త్వరిత పరిష్కారం




## జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లత

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి కలెక్టరేట్ కి వచ్చే ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారం పొందాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై అధికారులు శాఖల వారీగా బాధ్యత వహించి సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 25 ఫిర్యాదులు స్వీకరించగా, వాటిని సంబంధిత అధికారులకు పంపించి త్వరిత చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, మెట్‌పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
19 ఆగస్టు 2025


# సమానత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న

- అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి జీవం పోసిన మహాయోధుడు..!

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** అణచివేతకు లొంగని సంకల్పం నిరంకుశ పాలనను సవాలు చేసిన సాహసం బహుజన ఆత్మగౌరవానికి స్ఫూర్తి దీప్తమైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలుగు నేలపై చెరగని చరిత్ర సృష్టించారు. గోల్కొండ కోటపై జెండాను ఎగరేసి, 'బహుజనులకూ రాజ్యాధికారం ఉండాలి' అనే సంకల్పాన్ని చరిత్రలో చెక్కించుకున్న ఈ మహాయోధుని ఆశయాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత పేర్కొన్నారు. సోమవారం జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% 'బహుజనుల సమానత్వం కోసం తన ప్రాణాలను అర్పించిన పాపన్న గౌడ్ పోరాటం యుగయుగాలకూ చిరస్మరణీయం. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. పాపన్న గౌడ్ వీరోచిత పోరాటం ప్రతి తరానికి స్ఫూర్తిదాయకం'అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం



లో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరి నాట్లతో నిరసన



- చెరువుల మారిన ప్రభుత్వ పాఠశాల
- పట్టించుకోని అధికారులు
- మరికల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లంబడి తిరుపతయ్య

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 18 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వర్షానికి చెరువులా మారడంతో సోమవారం నాడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరి నాట్లతో వేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లంబడి తిరుపతయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో జెండాను ఎగరవేలేని పరిస్థితి దాపరించిందన్నారు. పాఠశాల కాంపౌండ్ వాల్ లో వర్షం నీరు ఎక్కడ వెళ్లకుండా చెరువుల మారిందని ఆయన వివరించారు. వర్షాలు కురుస్తున్న వర్షం నీరు పాఠశాల కాంపౌండ్ వాల్ నుండి వెళ్లలేని పరిస్థితి దాపరించిందన్నారు. దినపత్రికల్లో వార్తలు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో మరమ్మత్తుల కోసం 12 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిన పాఠశాలలో వర్షం నీరు మాత్రం పోవడం లేదన్నారు. 12 లక్షల రూపాయలు ఏమిటికి ఖర్చు పెట్టారని ఆయన అధికారులను ప్రశ్నించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే గారు స్పందించి పసుపుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేరిన వర్షం నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ కేజీ ద్వారా మురుగునీరు గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మరో రెండు రోజుల్లోపు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాసారుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ వరి నాట్ల నిరసన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మతిన్ సెట్, నాయకులు హచ్ శ్రీనివాసులు, రామస్వామి, పండ్ల సురిటి చంద్ర శేఖర్, మాజీ ఎంపిటిసి సుధీర్ కుమార్, కొండప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల ఆక్రమణలపై ఎంపీ ఆందోళన

- శేషాచల అరుదైన జంతు జాతుల పరిరక్షణపై పార్లమెంటులో ప్రస్తావన

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శేషాచల జీవవైవిధ్య అభయారణ్యంలో అంతరించిపోతున్న మూషిక జింక, బంగారు బల్లి, దేవాంగ పిల్లి, రంగుల ఉడుత, పసుపు గొంతు పిగిలి పిట్ట వంటి అరుదైన జంతు జాతుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంటులో అడిగారు. అలాగే ఈ జంతువుల సంఖ్య పెరిగేందుకు చేపడుతున్న పరిశోధనలు, పర్యవేక్షణ కార్యక్రమాలు, అభయారణ్య అభివృద్ధిపై వివరాలు కోరారు. వన్యప్రాణుల రక్షణ, వేటగాళ్ల నిరోధం, ప్రజల భాగస్వామ్యం వంటి చర్యల కోసం నిధులు కేటాయించారా అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు స్పందించిన కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ సమాధానం ఇచ్చారు. శేషాచల అభయారణ్యంలో పరిరక్షణ చర్యలకు రాష్ట్రాలకు 'వన్యప్రాణుల నివాసాల అభివృద్ధి' పథకం కింద ఆర్థిక సహాయం అందుతున్నదని తెలిపారు. భారత జంతు శాస్త్ర పరిశోధనా సంస్థ జంతు వైవిధ్యంపై అధ్యయనం చేస్తుండగా, ఐజర్ పక్షుల శబ్దాల ఆధారంగా జీవ ధ్వని శాస్త్ర సాంకేతికత ద్వారా సర్వేలు నిర్వహిస్తున్నదని చెప్పారు. అటవీ భూముల వినియోగం కారణంగా కలిగే నష్టాన్ని తగ్గించేందుకు కాంపా చట్టం కింద నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 2024%-25, 2025-%26 ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం రూ. 121.63 కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అథారిటీకి మంజూరు చేశామని మంత్రి పేర్కొన్నారు. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం సింహాచల ఖండ్రిగలో 125 ఎకరాల రక్షిత అటవీ భూమిని టిడిపి ప్రజాప్రతినిధి కొల్లగొట్టే ప్రయత్నాలపై ఎంపి గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని బారీ ఎత్తున అటవీ భూమిని సొంతం చేసుకునే ప్రయత్నాలని సంబంధిత అధికారులు అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. అటవీ భూములు రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తుంటే మరోపక్క టిడిపి నాయకులూ కోట్లాది రూపాయల భూములని కొల్లగొట్టడం దుర్మార్గమన్నారు.



రక్షిత అటవీ భూములను కాపాడడం సంబంధిత అధికారుల బాధ్యత అని ఆయన గుర్తు చేసారు. అలా చర్యలు తీసుకొని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు శ్రీకారం చుట్టవలసి వస్తుందని, అవసరమైతే కేంద్ర అటవీ శాఖ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

# స్వాతంత్ర్య పోరాటంలో లో సుభాష్ చంద్రబోస్ కీలకపాత్ర

## భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా సోమవారం సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు మాటాడుతూ.. 'మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి-నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానంటూ..' దేశ ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని రగిల్చిన వీరుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. స్వాతంత్ర్యం కోసం అహింసా విధానంలోనే కాదు సాయుధ పోరాటం ద్వారా పోరాడి బ్రిటిషర్లను తరిమి కొట్టవచ్చని పిలుపునిచ్చి, ఆచరణలో పెట్టిన మహోన్నత యోధుడు సుభాష్ చంద్రబోస్ అనిన కొనియాడారు. రెండుసార్లు భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా ఎన్నికైనాగాంధీజీతో సిద్ధాంతపరంగా విభేదించి పదవికి రాజీనామా చేశారు. గాంధీజీ ఆచరించిన అహింసావాదం మాత్రమే స్వతంత్ర సాధనకుసరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని సుభాష్ చంద్రబోస్ బలమైన అభిప్రాయం తో,ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ ,రాజకీయ పార్టీని కూడా స్థాపించారు. ఆజాద్ హిందూ ఫౌజ్‌ను స్థాపించి దేశానికి



స్వాతంత్ర్యం తీసుకురావడంలో సుభాష్ చంద్రబోస్ కీలకపాత్ర వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశి నాథం,కార్యదర్శి సింగం గంగాధర్ ,ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు , కిసాన్ ఫ్ జిల్లా అధ్యక్షులు గంద్ర ప్రసాద్ రావు, సామాజిక సమర సత జగిత్యాల జిల్లాఅధ్యక్షులు చిట్లగంగాధర్, నరెందుల శ్రీనివాస్ వేముల దేవరాజం, ఎడమల వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, గాదసుభూమన్న, కొత్తకొండ బాలన్న, బొందుకూరి శ్రీనివాస్ గంగాధర్, వాసాల రమణ, వీరన్న,బేతి రాజి రెడ్డి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బొడ్రాయి ప్రతిష్టాపన

## పాల్గొన్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం మోహన్ రెడ్డి....



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 18 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలం పంచదేవ్ పాడ్ గ్రామంలో ఆదివారము నూతన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి నిర్వాహకులు శలువలతోపూలమాలతో సన్మానించి తీర్థ ప్రసాదలను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ ఆ గ్రామ మాజీ సర్పంచులు ఆంజనేయులు గౌడ్ లింగప్ప మాజీ ఎంపిటిసి రాము టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న హనుమంతు జుట్ల శంకర్ నరసింహారెడ్డి పాట నర్సింలు గ్రామస్తులు ఆంజనేయులు బాలప్ప కురువ సాయిబు అన్న బాలరాజు సాయిబన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# గుడి నిర్మాణానికి విరాళం



**నేటి సాక్షి జిన్నారం :** జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణానికి తన వంతు సాయంగా 25వేల రూపాయల విరాళం అందజేసిన పటాన్చెరు బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు నాగరాజ్ యాదవ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ నాకు తోచిన సహాయం అందజేశానని నూతన గుడి నిర్మాణంలో నన్ను కూడా భాగస్వామి చేసినందుకు జిన్నారం గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఇదిగాని మల్లేష్,వెంకటేష్, శ్రీకాంత్, నర్సింగ్ రావు, నిఖిల్ గౌడ్, అంజిరెడ్డి,బాల్ రాజు, పాల్గొన్నారు.

# గౌడ కులహాకుల పరిరక్షణ సమితి కమిటీ ఏర్పాటు



**నేటి సాక్షి రిపోర్టర్( సుధాకర్ గౌడ్ ముదేలి ) :** తెలంగాణ రాష్ట్రంలో గౌడ కులాలకు జరుగుతున్న అన్యాయాల పట్ల పోరాడేందుకు గౌడ హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఒక కమిటీ ఏర్పాటు కావాలని జాతీయ అధ్యక్షుడు నక్క కృష్ణ గౌడ్ తెలంగాణ గౌడ హక్కుల పరిరక్షణ సమితి ఏర్పాటు చేయడం జరిగిం రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి గా పి ముకుందం గౌడ్ చేవెళ్ల మండల్ అధ్యక్షుడు బొబ్బిలి కుమార్ గౌడ్ చేవెళ్ల మండల యూత్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ అలిమెల ఈరోజు పోస్టులు నియామక పత్రం అందుకోవడం జరిగింది

# వంగవీటి రంగా హత్యపై జనసేన ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**నేటి సాక్షి, తాడేపల్లిగూడెం/భీమవరం, ఆగష్టు 18 :** తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వంగవీటి మోహన రంగాను ప్రభుత్వంతోనే చంపించారని అన్నారాయన. ఆరుగోలనులో సోమవారం రంగా విగ్రహ ఆవిష్కరణ సభలో బొలిశెట్టి మాట్లాడుతూ.. తనకు ప్రాణ రక్షణ కల్పించండి అని రంగా నిరాహార దీక్ష చేశారు. అలాంటి సమయంలో కొంత మంది నాయకులు ప్రభుత్వంతోనే ఆయన్ని చంపించారు అని అన్నారు. బొలిశెట్టి వ్యాఖ్యలతో అక్కడ ఒక్కసారిగా కలకలం రేగింది. ప్రస్తుతం ఆ కామెంట్లపై చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే.. రంగా హత్య సమయంలో అధికారంలో టీడీపీ ప్రభుత్వం ఉన్న సంగతి తెలిసిందే. విజయవాడ లో నిరహార దీక్షలో ఉన్న రంగాను 1988 డిసెంబర్ 26న కొందరు దుండగులు స్వామిమాల లో వచ్చి హత్య చేశారు. ఈ ఘటన తర్వాత విజయవాడలో తీవ్ర అల్లర్లు చెలరేగగా.. 40 రోజులపాటు కర్ఫ్యూ కొనసాగింది. ఆయన హత్య రాజకీయ, కుల, సామాజిక నేపథ్యంతోనే జరిగిందనే చర్చా ఇప్పటికీ నడుస్తోంది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
మంగళవారం
19 ఆగస్టు 2025

# కోరుట్లలో మండల స్థాయి టిఎంఎల్ మేళా.!

## ఆకట్టుకున్న 100కి పైగా ప్రదర్శనలు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ సృజనాత్మకతను ప్రతిబింబించేలా మండల స్థాయి భోధనాభ్యాసన సామాగ్రి (టిఎంఎల్) మేళాను సోమవారం గడి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి వి. రామకృష్ణ మాట్లాడుతూ .'ప్రతి పాఠశాల నుండీ తెలుగు, ఇంగ్లీష్, గణితం, సామాన్య శాస్త్ర విషయాల్లో రూపొందించిన ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉన్నాయి. నిత్యజీవితంలో ఉపయోగపడే, ప్రకృతి%-%పరిసరాల అనుసం ధానంతో కూడిన ఎకో ఫ్రెండ్లీ, లో-కాస్ట్ మోడల్స్ నిజంగా అభినం దనీయం..' అని పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ..'ఈ మేళాలో సుమారు 100కి పైగా ప్రదర్శనలు ప్రదర్శించబడ్డాయి. వాటిలో ఉత్తమమైన 10 ప్రదర్శనలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపిస్తాం' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నల్ల భూమయ్య,



చి.కృష్ణమోహన్ రావు, ఏ. శ్రీనివాస్, గడి పాఠశాల హెడ్ మాస్టర్ సునావత్ రాజు, సిఆర్పీలు పి. గంగాధర్, ఏ. దేవేందర్, ఏ. జ్యోతి, సత్యనారాయణరావు తో పాటు పలు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేత

## పెద్దరాజమూర్ పాఠశాలలో గూంజ్ స్వచ్ఛంద సంస్థ ఔదార్యం




**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 18 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ ఎం పి యు పి ఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు గూంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యాసామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులతో పాటు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, రకరకాల ఆట వస్తువులు మరియు యోగా మ్యాట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గూంజ్ తెలంగాణ బ్రాంచ్ ఇంచార్జ్ వరదాస్, గ్రామ ఇన్చార్జి భరత్ కుమార్, రాజు, జి.రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయులు కే.శంకర్, వెంకటేశ్వర్లు, ఏ ఏ పీ సి చైర్మన్ మంగమ్మ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా తరగతుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం వినతి



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్ ):** గుండ్లపల్లి నుండి పొత్తూరు డబల్ రోడ్డు లో భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం ఇవ్వాలని నష్టపరిహారం ఇవ్వాలని మాదాపూర్ కాసింపేట గ్రామాల రైతులు సోమవారం నాడు జిల్లా కలెక్టర్కు కలిసి వినతి పత్రం సమర్పించారు తమకు న్యాయం జరగకపోతే హైకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు

# వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 18 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండల కేంద్రంలో సోమవారం మరికల్ గ్రామానికి చెందిన జోగు శ్రీకాంత్ గౌడ్, జోగు హరీష్ లకు సంబంధించిన చాయ్ చిచ్చా వ్యాపార సముదాయాన్ని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన పూజ కార్యక్రమం లో పాల్గొని నిర్వాహకులకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కు వ్యాపార సముదాయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రశేఖర్ యువసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు ఎర్రశేఖర్ యువసేన నాయకుడు పెద్ద చింతకుంట వేణుగోపాల్ తెలిపారు.

# సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్వాయి

## కార్పొరేటర్ బన్నాల



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 18 :** చిల్కానగర్ డివిజన లోనీ నోవా బంకేట్ హాల్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని అన్నారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ సభ్యులు నేర్ధం భాస్కర్ గౌడ్, గజ్జల సత్యరాజ్ గౌడ్, భూత్కూరి నవీన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి ,కోకొండ జగన్, రామాంజనేయులు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి



**నేటి సాక్షి రిపోర్టర్( సుధాకర్ గౌడ్ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 జయంతి ఉత్సవాలను చేవెళ్ల మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు రంగా రెడ్డి జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి , చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి ,చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారిశైలజఆగిరెడ్డి, చేవెళ్ల Pacs చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ముడిమ్యాల Pacs చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ,Pacs వైస్ చైర్మన్ మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకటరెడ్డి గారు, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అనంత రెడ్డి , యువ నాయకులు వైభవ రెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, శర్వా లింగం, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి, కాంగ్రెస్ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఖానాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గౌడ సంఘం నాయకులు ప్రకాష్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, రాము గౌడ్, అంజన్ గౌడ్, రాజు గౌడ్, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ గౌడ్, జయశంకర్ గౌడ్, తలారం కుమార్ గౌడ్, రామా గౌడ్, వినోద్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఘనీ,దండు సత్యం,శ్రీనివాస్ గౌడ్, ఊరడి రాం ప్రసాద్,మాణిక్య రెడ్డి,చాకలి కృష్ణ,బ్యాగరి సుదర్శన్,జై సింహారెడ్డి, మాణిక్ రెడ్డి, కృష్ణ, స్వామి గౌడ్, Dr విజయ్ గౌడ్, మాణిక్యం, పెంటయ్య గౌడ్,ముకుదాం గౌడ్,పడాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# కొడితే గోల్కొండనే కొట్టాలి

## అని గర్జించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**నేటి సాక్షి, చిలుకూరు రిపోర్టర్.సూర్యాపేట జిల్లా :** చిలుకూరు చరిత్ర రాయబడని ఒక గొప్ప వీరుడు ఆయనను తెలంగాణా శివాజీ గా కూడా పిలవబడుతాడు మొగలుల అక్రమాలను,అఘాయిత్యాలను ఎదురిస్తూ, సాధారణ ప్రజలను కూడా గెరిల్లా సైనికులను చేసి మొగలు సామ్రాజ్యాన్నే వణికిస్తూ ఊరు కొడితేనేమి ఫలం పల్లె కొడితేనేమి ఫలం కొడితే గోల్కొండనే కొట్టాలే అని గర్జించి గోల్కొండ ఖిల్లాను గెలిచి ఏలిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 125 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘ పెద్దలు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అణచివేతకు లొంగని సంకల్పం నిరంకుశ పాలనను సవాలు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలుగు నేలపై చెరగని చరిత్ర సృష్టించారు. గోల్కొండ కోటపై జెండాను ఎగరేసి బహుజనులకూ రాజ్యాధికారం ఉండాలి' అనే సంకల్పాన్ని చరిత్రలో చెక్కించుకున్న ఈ మహాయోధుని ఆశయాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని బహుజనుల సమానత్వం కోసం తన ప్రాణాలను అర్పించిన పాపన్న గౌడ్ పోరాటం యుగయుగాలకూ చిరస్మరణీయం. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. పాపన్న గౌడ్ వీరోచిత పోరాటం ప్రతి తరానికి స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కోదాడ డివిజన గౌడ



కుల ఉద్యోగ సంఘం అధ్యక్షుడు. మండవఉపేందర్ ప్రధాన కార్యదర్శి. శ్రీనివాసరావు. గౌరవ అధ్యక్షులు. గోవర్ధన్ కొండ వెంకయ్య ..పరశురాములు శ్రీనివాసరావు. మట్టపల్లి రావ్ తదితరులు. సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్‌లైన్ నమోదు

## వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి .

**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా లో గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణ కోసం, గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి కోరారు. ఈ ఆన్‌లైన్ నమోదు కేవలం భద్రత, బందోబస్తు ఏర్పాట్ల కోసం మాత్రమేనని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రతి మండపం యొక్క సమాచారం అందుబాటులో ఉంటే, అత్యవసర పరిస్థితుల్లో లేదా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రతా చర్యలు తీసుకో వడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. మండప నిర్వాహకులు తమ కంప్యూటర్లు లేదా మొబైల్ ఫోన్‌ల ద్వారా https: //po-liceportal.tspolice.gov.in/index.htm అనే లింక్‌ను ఉపయోగించి ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి కోసం ఒక సరళమైన ప్రక్రియ అని వివరించారు. గణేష్ మండప నిర్వాహకులకు ఎస్పీ సూచించిన ముఖ్య నిబంధనలు, జాగ్రత్తలు: విద్యుత్ భద్రత: షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా నివారించడానికి, మండపంలో మంచి నాణ్యత గల వైర్లు, విద్యుత్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. విద్యుత్ సరఫరా జాగ్రత్తగా ఉండేలా చూడాలి. మండపం వివరాలు: మండపం కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి పేర్లు, ఫోన్ నెంబర్లను మండపం వద్ద సులభంగా కనిపించేలా ప్రదర్శించాలి. అలాగే, స్థానిక పోలీస్ స్టేషన్ మరియు పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలి. డీజేలు నిషేధం: మండపాల్లో డిజేలను, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదు. షెడ్ నిర్మాణం: విగ్రహం ప్రతిష్టించే ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, నాణ్యమైన, పటిష్టమైన షెడ్ ఏర్పాటు చేయాలి. నిఘా: మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండేలా చూసు కోవాలి. ఇది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి తోడ్పడుతుంది. క్యూలైన్లు: భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకొని, క్యూలైన్లను ఏర్పాటు చేసి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలి. అగ్నిమాపక జాగ్రత్తలు: అగ్నిప్రమాదాలను నివారిం చడానికి మండపం వద్ద ఇసుక బకెట్లు, నీరు లేదా చిన్న అగ్నిమాపక యంత్రాన్ని అందుబాటులో ఉంచుకోవాలి. పాయింట్ పుస్తకం నిర్వాహకులు తప్పనిసరిగా ఒక పాయింట్ పుస్తకాన్ని నిర్వహించాలి. పోలీసులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వివరాలు నమోదు చేసి సంతకం చేస్తారు. అనుమానాస్పద వస్తువులు వ్యక్తులు, మండపం వద్ద ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక



పోలీసులకు సమాచారం ఇవ్వాలి. వదంతులను నమ్మవద్దు సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి తప్పుడు సమాచారాన్ని, వదంతులను నమ్మవద్దని ఆయన సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100కు, లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056కు కాల్ చేసి సమాచారం పొందాలని ఎస్పీ తెలిపారు.

# గణేష్ ఉత్సవాలలో డీజే లకు అనుమతి లేదు



## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 18 :** శ్రీ గణేష్ ఉత్సవాలు, ఇతర మత పరమైన పండగల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు.గౌరవనీయ సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం నారాయణపేట జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మతపరమైన పండుగలు ఊరేగింపుల సమయంలో డిజె సౌండ్ సిస్టమ్స్/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ మరియు బాణసంచా వాడకం పెద్ద శబ్ద కాలుష్యం వచ్చే సిస్టంలను మక్తల్ లో నిషేధించడమైనదని ఉత్సాహ కమిటీ సభ్యులకు ఎస్పీ గారు తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ గారు కోరారు సోమవారం రోజు మక్తల్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మక్తల్, మాగనూరు, కృష్ణ మండలాలలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, హిందూ మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... మక్తల్ సర్కిల్ పరిధిలో అధిక శబ్దం వచ్చే డీజే సౌండ్ సిస్టంల వల్ల పెద్దవారికి ముఖ్యంగా వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు, చిన్న పిల్లలకు, ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి హానికరం కావడంతోపాటు శబ్ద కాలుష్య చట్టాల ఉల్లంఘన మరియు సంప్రదాయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడానికి జిల్లాలో డీజే లను నిషేధిస్తున్నట్టు తెలిపారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా మరియు ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి లేదని ముందస్తు డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని, ఒక వేళ డీజే లను ఎవరైనా పెడితే సీజ్ చేసి మండపం యొక్క ఆర్గనైజర్స్ పై కేసు నమోదు చేసి, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు. డిజెల నిషేధానికి సంబంధించిన ఆర్డిఓ ఆర్డర్ కాపీలను ఉత్సవ కమిటీ సభ్యులకు అందించడం జరిగింది అని ఉత్సవాలలో డీజేలకు బదులుగా చిన్న సౌండ్ బాక్సులను, సాంప్రదాయ నృత్యాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. గణేష్ మండపాల వద్ద, ప్రధాన వీధుల్లో ఫ్లాగ్స్, రిబ్బన్స్ ఏర్పాటు చేసుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బంది లేకుండా చేసుకొని పండగ ముగిసిన తర్వాత తాము ఏర్పాటు చేసుకున్న వాటిని వారే తీయాలని ఎస్పీ గారు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న లోకల్ పోలీసులను సంప్రదించి జెండాలను కట్టుకోని, తియ్యాలని, ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఎస్పీ తెలిపారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారికి ఎస్పీ గారు పలు సూచనలు చేశారు.

### గణేష్ మంటపాల నిర్వాహకులు ఆన్లైన్ అనుమతి తప్పనిసరి: ఎస్పీ

గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీస్ శాఖ వారు రూపొందించిన పోలీసు పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి అని పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారా అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని ఆ తర్వాతనే వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు.గణేష్ మండపాల దగ్గర పూర్తి బాధ్యత మండప నిర్వహకులదేనని, రోడ్డుపైన ప్రజలకు ఇబ్బందులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని, గణేష్ మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని, మండపాల వద్ద, శోభయాత్రలో డీజెలకు అనుమతి లేదని, ప్రతి మండపం వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని అవి జిల్లా అధికారులు పోలీస్ సిబ్బంది తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 24 గంటలు ఒక వాలంటీర్ మండపం వద్ద ఉండే విధంగా చూసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్, లు భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, నవీద్, మక్తల్ సర్కిల్ పరిధిలోని ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్, హిందూ మత పెద్దలు, తది తరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు

## కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 13 మంది తమ సమస్యలు తెలుపగా, 17 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, అనిల్ లు తమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. గిరిపురం లో డ్రైనేజీ కాలువ నీరు ఇంట్లోకి వస్తున్నాయని, చిన్న బజారు వీధిలో సీసీ రోడ్లు వేయాలని, నిమ్మకాయల వీధి, టి. కే.స్ట్రీట్ నందు డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, వికలాంగ పెన్షన్ కు దరఖాస్తు చేస్తే సదరన్ సర్టిఫికెట్ లో తక్కువ శాతం వికలత్వం ఉంది అర్హులు కారంటున్నారని, వితంతు పింఛను ఇప్పించాలని, మా స్థలాలను వేరే వ్యక్తి ఆక్రమించారు పరిశీలించి న్యాయం చేయాలని, కె. కె.లే అవుట్ నందు త్రాగునీటిలో మురుగునీరు కలుస్తున్నాయి పరిష్కరించాలని, యశోధనగర్ నందు వర్షపునీరు సాగిపోతున్నాయి పరిష్కరించాలని, కపిలతీర్థం కూడలి నుండి అలిపిరి వెళ్ళే మార్గంలో గుంతలు ఎక్కువగా ఉన్నాయని, తల్లికి వందనం జమ కాలేదని ఆన్లైన్ లో ఇచ్చినట్లు చూపుతోంది పరిశీలించాలని, తిమ్మినాయుడు పాలెం లో కొత్త రోడ్లు వేయాలని, సత్యనారాయణపురం, జీవకోన ప్రాంతాల్లో టిఫిన్ దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు వినియో గిస్తున్నారు అరికట్టాలని కోరారు. ఆయా సమస్యల ను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ముని సిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, ఏసిపి మూర్తి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# వైకాపా చేసిన పాపాలను ప్రక్షాళన చేస్తున్నాం

## మంత్రి నిమ్మల



**నేటి సాక్షి, పాలకొల్లు/భీమవరం, ఆగస్టు 18 :** లేనిపోని అనుమానాలు, ఆందోళనలు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైకాపాది క్షమించరాని నేరమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అవాస్తవాలు, అర్ధసత్యాలతో ప్రశాంత ప్రజాజీవనానికి భంగం కలిగించే వాళ్లెవరైనా తీవ్ర నేరగాళ్లతో సమానమేనని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసి, అన్నదాతలకు వైకాపా అన్యాయం చేసిందని మండిపడ్డారు. "మొసలి కన్నీరు కారుస్తూ, కాఫర్ డ్యామ్ కు గండి పడింది, బెజవాడ మునిగిపోతోంది, తుంగభద్ర గేట్లు కొట్టుకు పోతాయి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాజకీయ ముసుగులో వైకాపా చేస్తున్న విష ప్రచారంలో వీసమెత్తయినా వాస్తవం లేదు. కూటమి ప్రభుత్వానికి జనాల్లో పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారు. కాపర్ డ్యామ్ పై నున్న రోడ్డుకి మట్టి జారితే, కాఫర్ డ్యామ్ పడిపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. అమరావతి మళ్లింపు నీటితో పొన్నూరు మునిగింది అన్నది పూర్తిగా సత్యదూరం. 2013-14 మధ్య కరకట్టు విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ రెగ్యులేటర్ పునర్నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ పనిని గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. వైకాపా చేసిన పాపాలను వరుసగా మేం ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళుతున్నాం. అమరావతిపై అక్కసు తోనే కరకట్ట విస్తరణ ప్రాజెక్టు ఆపేశారు. కొండవీటి వాగు వరదను ప్రస్తుతం ఐదారు పంపుల ద్వారా రోజుకు 2000 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రకాశం బ్యారేజీకి ఎత్తిపోస్తున్నాం. తుంగభద్ర ప్రాజెక్టు 3 గేట్ల మార్పిడి పనులకు రూ.52 కోట్లు పరిపాలన అనుమతి ఇచ్చి టెండర్ల ద్వారా ఏజెన్సీకి పనులు అప్పగించాము. భద్రతా చర్యల్లో భాగంగా 80 టీఎంసీల వరకు మాత్రమే నీటిని నిల్వ చేయాలని తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆయకట్టు భూములకు నీటి సరఫరా విషయంలో ఖరీఫ్కు ఎలాంటి అంతరాయం ఉండదు. తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రమాదం వంటి వార్తలు పూర్తిగా నిరాధారం. ప్రకాశం బ్యారేజీ 67వ గేటు విరిగింది అనేది వాస్తవం కాదు. గేటుకి సంబంధించిన రోలర్ చిన్న సాంకేతిక సమస్య వల్ల గేటు ఆపరేషన్ నిలిపివేశాం." అని నిమ్మల వివరించారు.

# బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక పాపన్న

- సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎన లేని కృషి చేశారు.
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా ఐ.డి.ఓ.సి సమావేశం హాలు నందు వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్ గార్ల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.సర్వాయి పాపన్న 1650 లో జన్మించారని, తండ్రి మరణించగా తల్లి ఆదేశాలతో గౌడ కులవృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డ పై దళిత బహుజన మైనారిటీలతో కలిసి ప్రజరాజ్యాన్ని నిర్మించారని అన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి ఆదర్శనీయుడని, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమములో డి ఆర్ ఓ మంగి లాల్ , ఆర్, డి ఓ, వాసుచంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి ఉపేందర్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు.!



**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 18 :** భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ఆదేశాలను టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పవచ్చు . మున్సిపాలిటీకి కార్యాలయానికి వెళ్లే రోడ్డులో రెండు అక్రమ కట్టడాల నిర్మాణం జరుగుతుండ గా, టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులతో సరిపెట్టి జేబులు నింపుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ కట్టడాలపై సీబీఐకి ఫిర్యాదు చేస్తానని ఇటీవల ఎమ్మెల్యే అంజిబాబు హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇప్పటికే టీపీఓ పార్థసారధి నోటీసులు జారీ చేసినట్లు వార్త ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు తీరు మార్చుకొని విధి నిర్వహణలో సక్రమంగా ఉంటారో లేదో వేచి చూడాలి.

# హిండ్వేర్ స్మార్ట్ కిచెన్ అప్లియన్స్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే








**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 18 :** అభివృద్ధి చెందుతున్న భీమవరం పట్టణంలో ఎన్నో కార్పోరేట్ సంస్థలు తరలివస్తున్నాయని, హిండ్వేర్ స్మార్ట్ అప్లియన్స్ స్టోర్ మన పట్టణంలో ప్రారంభించడం శుభ పరిణామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం పోలీస్ బొమ్మ సెంటర్ లో హిండ్వేర్ స్మార్ట్ కిచెన్ అప్లియన్స్ స్టోర్ ను సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. ఆధునిత సాంకేతికతతో రూపుదిద్దుకున్న కొత్తరకం కిచెన్ అప్లియన్స్ అందుబాటులోకి రావడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ప్రొపెటర్ ప్రభాకర్, హిండ్వేర్ ఏఎస్ఎం లు పి వెంకట సత్య సురేష్, పి సురేష్, బ్రాంచ్ హెడ్ వెంకట్ గుప్తా మాట్లాడుతూ తెలుగు రెండు రాష్ట్రాల్లో 60 బ్రాంచ్ లున్నాయని, భీమవరంలో మొదటి బ్రాంచ్ ను ప్రారంభించుకున్నామని, ప్రారంభోత్సవం సందర్భంగా ఎక్స్ చేంజ్ ఆఫర్లు అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్



**నేటిసాక్షి, రాయికల్ :** ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ నుండి గోదావరి నదిలోకి నీటిని విడుదల చేయడంతో గోదావరి నది తీర ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జగిత్యాలరూరల్ సిఐ సుధాకర్ కోరారు. రాయికల్ మండలం జగన్నాథ్పూర్, బోర్నపెల్లి గోదావరి నది తీర ప్రాంతాలను ఎస్ఐ సుధీర్రావు, ఎంపిడిఓ బింగి చిరంజీవిలతో కలిసి సోమవారం సందర్శించారు. రెండు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసారు. గోదావరి నదిలోకి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసారని ఎవరు గోదావరి నది వైపు వెళ్లవద్దని సూచించారు. జగన్నాథ్పూర్ సమీపంలోని నాయకపు గూడెం గిరిజనులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. గోశాలను పరిశీలించి నిర్వహకులతో మాట్లాడారు.

# వివాహ యాత్ర..విషాద యత్రైంది.!!

- మహారాష్ట్ర వరదల్లో కొట్టుకు'పోయిన' తెలంగాణ 'ఫ్యామిలీ'
- ఉద్గీర్ వద్ద జగిత్యాల కారు గల్లంతు
- పెళ్లికి వెళ్లిన కారులో ఒకే కుటుంబానికి చెందిన 5.గురు టిఆర్.నగర్ వాసులు
- అందులో నలుగురు మహిళలు, యువకుడు గల్లంతు
- మేం వరదల్లో కొట్టుకు 'పోతున్నం'..ఇంటివద్ద పిల్లలు జాగ్రత్తంటూ 'చివరి ఫోన్'
- శోకసంద్రంలో 'తారకరామ నగర్'





**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** మహారాష్ట్రలోని 'ఉద్గీర్' వద్ద పోటెత్తిన వరదలో తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల మున్సిపల్ పరిధిలో గల 'తారకరామనగర్'కు చెందిన వారు కారుతో సహా గల్లంతైన ఘటన తీవ్ర కలకలం రేపింది.వీరంతా 'టిఆర్.నగర్'లో నివాసముంటున్న పేద ముస్లిం కుటుంబానికి చెందిన 'ఒకే ఫ్యామిలీ సభ్యులు' కావడం గుండెల్ని పిండేసింది.'వరద నీటిలో తామందరం కొట్టుకుపోతున్నాం..ఇంటి వద్ద మీరూ..పిల్లలు జాగ్రత్తా..మేం బతికుండే అవకాశాలు ఏమాత్రం లేవూ..అంతా 'అల్లా దయా' అంటూ తమకు చివరి ఫోన్ వచ్చిందని..ఆ వెంటనే 'మళ్లీ కాల్' చేస్తే స్విచ్ఛాఫ్ అని వస్తోందని..బాధిత కుటుంబసభ్యులు బోరున విలపిస్తూ చెబుతున్నారు.గల్లంతైన తమ కుటుంబ సభ్యులను వెతికిపెట్టమని మహారాష్ట్ర - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను వారు వేడుకుంటున్నారు.

### అసలేం జరిగింది.?

మహారాష్ట్రలోని ఉద్గీర్ సమీపంలో ఆగష్టు-17 (శనివారం రాత్రి) ఘోర విషాదం చోటుచేసుకుంది. జగిత్యాల పట్టణంలో విలీనమైన 'టీఆర్ నగర్' (తారకరామ నగర్) కు చెందిన నలుగురు మహిళలు, ఒక యువకుడితో పాటు మహారాష్ట్రకు చెందిన కారు డ్రైవర్ ప్రయాణిస్తున్న వాహనం వరద ప్రవాహంలో కొట్టుకుపోయింది.

### ఒక క్షణంలో బతుకులు బూడిద

జగిత్యాల టీఆర్ నగర్ వాసుల బోధన్ కు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న బంధువుల ఇంట్లో పెళ్లికని వెళ్లారు.పెళ్లి అయిపోయినట్టే టిఆర్ నగర్ కు తిరిగి వస్తుండగా 'వివాహ యాత్ర' కాస్త 'విషాదయాత్ర'గా మారిపోయింది.ఉద్గీర్ సమీపంలో వాగు దాటుతుండగా కారు నీటిలో కొట్టుకుపోయింది. క్షణాల్లోనే కారు మునిగి, నలుగురు మహిళలు, ఒక యువకుడు, డ్రైవర్ గల్లంతయ్యారు. షోహెబ్ అనే యువకుడి మృతదేహం నాందేడ్ జిల్లాలో దొరకడంతో, కుటుంబాల కన్నీళ్లు మరింత ఉధృతమయ్యాయి.

### బంధువులను కలిసేందుకు వెళితే..

తామ బంధువులను కలిసేందుకు మహారాష్ట్రకు వెళ్లిన కుటుంబ సభ్యులు, తిరుగు ప్రయాణంలో ఒక చిన్న వాగు వరదను ఎదుర్కొన్నారు. వాగు నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో వాహనం అదుపుతప్పి గల్లంతైంది. క్షణాల్లోనే కారు మునిగి ప్రవాహంలో కొట్టుకుపోయింది.గల్లంతైన వారిలో ఆఫ్రిన్, సమీనా, హసీనా, మరో మహిళ (పేరు ఇంకా తెలియాల్సి ఉంది), యువకుడు షోహెబ్, కారు డ్రైవర్ కలిసి బంధువులను కలవడానికి మహారాష్ట్ర వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఉద్గీర్ తాలూకాలోని ధడ్కనల్-రావీ రహదారిపై చిన్న వాగు వరద ఎదురైంది. వాగు ఉధృతిని పట్టించుకోకుండా వాహనం ముందుకు నడిపించగా ఒక్కసారిగా అదుపు తప్పి వాహనం నీటిలో మునిగిపోయింది.

### డ్రైవర్ షోహెబ్ మృతదేహం గుర్తింపు

తాజాగా అందిన సమాచారం ప్రకారం, యువకుడు షోహెబ్ మృతదేహం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా, ముక్హేడ్ తాలూకా పరిధిలోని దెగ్లూరు నుండి 30 కి.మీ దూరంలో దొరికినట్లు అధికారిక సమాచారం లభించింది.

మిగిలిన వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది.సమాచారం తెలిసిన వెంటనే బంధువులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని విలపించారు. ఇళ్ల వద్ద చిన్నారులు తల్లిని కోల్పోయి బోరున విలపిస్తుండగా, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరవుతున్నారు. టీఆర్ నగర్ అంతా విషాద ఛాయలు అలుము కున్నాయి.స్థానిక రెస్క్యూ బృందాలు, పోలీసుల సహకారంతో ప్రత్యేక బృందాలు గల్లంతైన వారి ఆచూకీ కోసం శోధన చర్యలు కొనసాగిస్తున్నాయి. నదీ ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల శోధనకు అంతరాయం కలుగుతున్నప్పటికీ, అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇసాపూర్ డ్యాం గేట్లు ఎత్తేయడంతో ఇసాపూర్ డ్యాంకు గేట్స్ తెరవడంతో కూడా ప్రవాహం మరింత పెరిగి పరిస్థితి క్లిష్టమయ్యింది, కాగా..రక్షిత చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి

### రహదారుల మూసివేత

ఉద్గీర్-దెగ్లూర్, ఉద్గీర్-హనేగావ్, ఉద్గీర్-హెూకర్ణా, ఉద్గీర్-మంకేశ్వర్ మార్గాలపై రవాణా నిలిపివేయబడిందని రెస్క్యూ అధికారులు ప్రకటించారు.

ఉద్గీర్, దెగ్లూర్, హనేగావ్, హెూకర్ణా రోడ్లపై వాగులు పొంగిపొర్లుతున్నాయి. అందువల్ల వాహనదారులు వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. 'ఒక వాహనం వెళ్లకపోతే ఒక ప్రాణం నిలుస్తుంది' అని అక్కడి రెస్క్యూ సిబ్బంది చెబుతున్నారు

### కన్నీటిలో తడిసిన 'టిఆర్.నగర్'

ఈ ఘటనతో టీఆర్ నగర్‌లో ఒక్కరి కన్నీరు ఆగడం లేదు. స్త్రీ, పురుషులు గుంపులు గుంపులుగా చేరి విలపిస్తున్నారు. 'కళ్లముందే పోయారు ఇప్పుడేం చేయాలి?' దేవుడాంటు బంధువులు తలలు బాదుకుంటున్నారు.ఒక వాగు ప్రవాహం-ఒక కారు-ఒక క్షణం ఐదు ప్రాణాలు. ఈ సంఘటన మొత్తం టిఆర్.నగర్ కు గుండె పగిలే దుఃఖాన్ని మిగిల్చింది. షోహెబ్ మృతదేహం దొరికినా, మిగతావారి కోసం సెర్చింగ్ కొనసాగుతూనే ఉంది.!

# సి పి ఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న మహాధర్నా

**పి ఆర్ టి యు టి ఎస్ గోడ పత్రిక ఆవిష్కరణ**



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 18 :** ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఆశనిపాతంగా మారిన సి పి ఎస్ ను రద్దు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ డిమాండ్ చేసింది. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో ఇందిర పార్క్ వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నాకు సంబంధించిన గోడ పత్రికను సోమవారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల విద్యాధికారి పి.బలరాం, దేవరకద్ర, కోయిల్ సాగర్ స్కూల్ కాంప్లెక్స్ జి హెచ్ యం లు కె.నాగేంద్రమ్మ, రమేశ్ కుమార్, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు నేతలు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు సి పీ ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న మహా ధర్నా లో ఉపాధ్యాయులందరూ విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సి పి ఎస్ అంతం, పి ఆర్ టి యు పంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సలాం, పవన్ కుమార్, ఆంజనేయులు, సుదర్శన్ గౌడ్, ఎక్బాల్,దివ్య భారతి, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని నక్కల గుట్ట శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవాలయంకి సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన పోతు శంకర్, - ఉమా దంపతులు రూ.20వేలు విరాళంగా అందజేసారు. ఈ విరాళంతో హహుజ కంపెనీ అంప్లిఫైర్, మైక్ లు కొనుగోలు చేసేందుకు ఈ విరాళం అందజేసారు.ఈ ఆలయ అభివృద్ధికి తమవంతుగా చిరు విరాళం అందించామని శంకర్ దంపతులు తెలిపారు. ఆలయ అభివృధిలో భాగస్వామ్యమైన పోతు శంకర్ ఉమా దంపతులను ఆలయ కమిటీ తరపున శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాకుస్తం వెంకట కృష్ణ, వెంకట రమణ, ఆలయ చైర్మన్ మహేష్, నాయకులు జక్కుల చంద్రశేఖర్, గుర్రం మహేందర్ తదితరులు పాల్గొనారు.

# అల్లీపూర్ వాసి ఇంటర్నేషనల్ అవార్డు ప్రదానం




**నేటిసాక్షి, రాయికల్:** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకులు మీర్జా మాసూమ్ అలీ బేగ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డును ఆదివారం అందుకున్నారు. మెక్సికో లోని టొలాస యూనివర్సిటీ అలీబేగ్ చేసిన సేవలను గుర్తించి, ఇంటర్నేషనల్ అవార్డును మహారాష్ట్ర లోని సోలాపూర్ లో ఆదివారం రాత్రి ప్రధానం చేశారు. చాలాకాలంగా గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవలు అందిస్తున్న మాసూమ్ అలీ బేగ్ సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. మహారాష్ట్ర లోని సోలాపూర్ లో జరగిన ఈ కార్యక్రమంలో టోలాస మెక్సికో యూనివర్సిటీ ప్రొఫెసర్ కట్ట బొమ్మన, జాన్ మాస్టర్, సోనియా, ఇంటర్నేషనల్ మలేషియా ఫౌండర్ డాక్టర్ కే ఏ జనార్దన్లు మాసూమ్ అలీ బేగ్ కు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమములో తెలంగాణ కో ఆర్డినేటర్ కాయితీ శంకర్, మెట్టు దాసు, కొత్తపల్లి రాజేశ్వర్, అంగడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



- నివాసానికి ఉపయోగం లేని గత ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలను తక్షణమే రద్దు చేయాలి.
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు డిమాండ్.

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి జిల్లా తిరుపతి అర్బన్ అండ్ రూరల్ మండలాల్లో గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లపట్టాలన్నిటిని రద్దుచేసి ఇల్లు లేని నిరుపేదలకు నూతనంగా ఎల్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు తిరుపతి ఆర్డీవో కార్యాలయంతో సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ తిరుపతి అర్బన్ మరియు రూరల్ ప్రాంతాల్లో ఉన్న ఇల్లు లేని నిరుపేదల కోసం 35 వేలకు పైగా గత ప్రభుత్వం ఇంటి పట్టాలు మంజూరు చేసి పేదల నివాసానికి ఉపయోగ లేని ప్రాంతాల్లో సుమారు 35 కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ లేఅవుట్ వేసి ఇళ్ల స్థలాలు కొంతమందికి చూపించారని కొందరికి పట్టాలు మాత్రమే ఇచ్చారు స్థలాలు నేటికీ చూపించలేదని ఆయన మండిపడ్డారు తిరుపతి అర్బన్ లో నివాసం ఉన్నవారికి చంద్రగిరి మండలం ఎం కొత్తపల్లి వద్ద ఏర్పేడు మండలం సిందేపల్లి వద్ద గొడవలపేట మండలం కల్లూరు గ్రామం టిసి అగ్రహారం వద్ద రేణిగుంట మండలం జి పాలెం స్వరూపకశయం వద్ద లేవట్లు వేసి ఇల్లు మంజూరు చేశారు 24,500 ఇళ్ల స్థలాలు తిరుపతి అర్బన్ లో మంజూరు చేయగా లబ్ధిదారులు నివాసం ఉండడానికి ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయలేదన్నారు. పూర్తి స్థాయిలో ఇల్లు నిర్మించకుండా నామమాత్రం కట్టి వదిలేసారని అవి కూడా నాసిరకమైన మెటీరియల్ తో నిర్మాణం చేపట్టి నిర్మించిన ఇళ్లల్లో కాంట్రాక్టర్లు పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడినట్లు తెలుస్తుందని వారు విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇంటికి దరఖాస్తు చేసుకోవడానికి అనుమతి ఇచ్చిందని కానీ గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాల మంజూరు కావడంతో ప్రస్తుతం ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న గత ప్రభుత్వ ఇచ్చిన పట్టా వల్ల మీకు ఇల్లు మంజూరు కాదని ప్రభుత్వ అధికారులు తేల్చి చెప్తున్నారు అని ఇలాంటి పరిస్థితుల్లో పేదలు దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని ఈ సమస్యపై ప్రభుత్వం పునరాలోచించి గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను తక్షణమే రద్దు చేసి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసి ప్రజలకు నివాసానికి ఉపయోగలేని లేఔట్ లో రద్దుచేసి పట్టణ ప్రాంత వాసులకి రెండు సెంట్లు గ్రామీణ ప్రాంత వాసులకు మూడు సెంట్లు చొప్పున ఇస్తామన్న హామీ మేరకు వారికి అందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు స్పందిస్తూ తప్పనిసరిగా ప్రతి ఒక్క ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం జరిగేలాగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడానికి పూనుకుంటామని ఇల్లేనియే నిరుపేద కు అన్యాయం చేయబోమని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర్ కార్యదర్శి జే విశ్వనాథ్ , నగర సహాయ కార్యదర్శి బండి చలపతి, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి, ఎన్ శివ, ఉదయ్ కుమార్ , నాగరాజు, మహేంద్ర, మంజుల, రత్నమ్మ,పద్మనాభరెడ్డి ,మునిశ్వర, రామకృష్ణ, కాలయ్య, రామచంద్ర,వెంకటేష్, శ్రీనివాస్, దాము, శీను, బాబు, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలోని కౌండిన్య కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ గౌడ సంఘం భవనంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలతో సత్కరించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ మండల కమిటీ సభ్యులు చెక్కిళ్ల చంద్రయ్య గౌడ్ గ్రామ సహాయ కార్యదర్శి బుర్ర రాములు గౌడ్ గౌడ సంఘం సభ్యులు అటికం రామచంద్రం గౌడ్ బుర్ర ప్రశాంత్ గౌడ్ ఇక్కుర్తి కిరణ్ గౌడ్ బుర్ర ప్రశాంత్ గౌడ్ బుర్ర బన్నీ గౌడ్ గౌడ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది



# శాలువాలకు కొత్త జీవం-'ఆది కార్తిక్' వినూత్న ఆలోచన

- గౌరవం నుంచి సేవ దిశగా..
- చిన్నారుల చిరునవ్వుల్లో ఆనందం



**నేటి సాక్షి వేములవాడ (కొక్కుల. వంశీ) :** 'గౌరవం' అనే పేరు మీద అందిన ప్రతి 'శాలువా..' అల్మారాలో మూతబడి మసకబారిపోవడమే గతం.! కానీ వాటి వెనుక దాగి ఉన్న విలువను, వాటి ద్వారా వెలిసే సేవా కాంతిని వెలికి తీసిన వినూత్న ఆలోచన ఇప్పుడు వేములవాడలో చర్చనీయాంశమైంది.! 'గౌరవం కేవలం ఒక గుర్తింపే కాదు.. దానిని మరొకరి జీవితానికి వెలుగునింపే మార్గంగా మలచుకోవాలి..' అని నమ్మిన ఆది కార్తిక్, తన ఆచరణతోనే చూపించారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుమారుడు ఆయన ప్రారంభించిన %From Honour to Humanity కార్యక్రమం సమాజంలో కొత్త దిశగా సాగుతోంది.

### దాచిపెట్టిన 'గౌరవానికి మర్యాద'

సాధారణంగా నాయకులు, ప్రజాప్రతినిధులు అందుకునే శాలువాలు కాలక్రమంలో అల్మారాలో దాచిపెట్టబడతాయి. అయితే వాటికే కొత్త జీవం పోసి, నైపుణ్యం కలిగిన టైలర్లు, డిజైనర్ల సహకారంతో వాటిని చిన్నారుల పండుగ దుస్తులుగా మలుస్తున్నారు. ఈ దుస్తులు కేవలం వస్త్రాలు మాత్రమే కాదు.. బతుకమ్మ పండుగ రోజున ఆ దుస్తులు ధరించే 500 నుండి 1000 మంది పేద, మధ్యతరగతి కుటుంబాల చిన్నారుల ఆనందభాష్పాల రూపంలో 'సేవ'గా వెలుగుతాయి.

### ప్రభుత్వ విప్ చేతుల మీదుగా..

ఈ దుస్తులను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వయంగా చిన్నారులకు అందజేయనున్నారు. పిల్లల అమాయకమైన చిరునవ్వుల్లో తాను భాగస్వామి కావడం తాను పొందిన గొప్ప గౌరవమని భావిస్తున్నట్లు ఆయన సన్నిహితులు వెల్లడించారు.

### వినూత్న ఆలోచనకు శ్రీకారం

'గౌరవాన్ని సేవగా మార్చడం మా లక్ష్యం' అని ఆది కార్తిక్ హృదయపూర్వకంగా చెబుతున్నారు. ఆయన ఆలోచన కేవలం వినూత్నత మాత్రమే కాదు.. యువతకు ఒక పాఠం. సమాజానికి లభించిన ప్రతి వనరును సృజనాత్మకతతో మలచి, మరొకరి జీవితంలో వెలుగును నింపగల మార్గదర్శకత. ఆది కార్తిక్ ప్రారంభించిన ఈ కార్యక్రమం భవిష్యత్‌లో యువతకు సేవా తత్వానికి స్ఫూర్తి ప్రదాతగా నిలవడం ఖాయం. ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రవణ్ కుమార్, కమ్మం గణేష్, శశాంక్ పాల్గొనారు.

# యూరియా రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలి






- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు.

**నేటి సాక్షి వికారాబాద్:** మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి అదనపు కలెక్టర్ సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, య-ఎమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు. సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉ త్పత్తి పలుమార్లు నిలిచిపోవడం వంటి కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కొరత ఉందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ లు ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమ-ర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా లో ఆగష్టు నెలకు సంబంధించి 11,200 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని, ఇప్పటివరకు 4250 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించడం జరిగిందని, వరి నాట్లు వేసే దశలో ఉ న్నది, ఈ నెల చివరి నాటికి రైతులకు మొదటి దఫా యూరియ అందుబాటులో ఉందని, జిల్లా లో టాస్క్ పోర్సు బృందాలను ఏర్పాటు చేస్తామని , నానో యూరియ వాడకం పై రైతులకు అవగాహనా కలిపిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, వ్యవసాయ అధికారి రాజా రత్నం, జనరల్ మేనేజర్ మహేశ్వర్, మార్కెటింగ్ అధికారి సారంగా పాణి , సంబంధిత అధికారులు తదితరలు పాల్గొన్నారు.

# చెగ్యాం ప్రభుత్వ సాగు భూములకు పట్టాలివ్వండి

### ప్రభుత్వం మార్పిడితోనే జాప్యం: సనీల్



**నేటి సాక్షి, (ఉమ్మడి వెల్గటూర్):** ఏళ్లుగా సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలివ్వాలని కోరుతూ.. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో బాధితులు ధరఖాస్తు సమర్పించి, తమ గోడు వెల్లబోసుకున్నారు. వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామ ఎస్సీ, బీసి కులానికి చెందిన సుమారు 175 మంది ప్రజలు తమ జీవనోపాధి, కుటుంబ పోషణ నిమిత్తం సర్వే నెం. 289, 341, 344 లలో 54.23 ఏకారాలు ప్రభుత్వ భూముల్లో గత 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ పంటలు పండిస్తున్నారు. అయితే వీటిపై అసైన్మెంట్ చేసి పట్టాలు ఇవ్వాలని ఖాస్తులో ఉన్న రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కూడా పట్టాలు పొందేందుకు స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి అప్పటి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకుపోగా స్పందించి సంబంధిత రెవెన్యూశాఖ జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ప్రక్రియ ప్రారంభించి స్థానిక రెవెన్యూ అధికారులచే సర్వే జరిపి పట్టాలు పంపిణీకి కావాల్సిన ఏర్పాట్లు పూర్తిచేసినట్టు బాధితులు తెలిపారు. పట్టాలు వస్తాయని ఆశ పడేలోగా ఎన్నికల కోడ్ రూపంలో అవికాస్తా అడిఆశలైనట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నేత రామిల్ల సనీల్ మాట్లడుతూ.. చెగ్యాం ప్రభుత్వ సాగు భూములకు సంబంధించి గత బీఆర్ఎస్ సర్కార్ పట్టాలు ఇచ్చేందుకు అధికారులచే అన్ని రకాల ప్రక్రియ పూర్తిచేసిందని, పంపిణీకి సిద్దమైన సమయంలో ఎన్నికల కోడ్ రావడం, ప్రభుత్వం మారడంతో సమస్య మొదటికి వచ్చిందన్నారు. ప్రస్థుతం దీనిపై చొరువ చూపే నాయకులు లేకపోగా రాజకీయ కోణంతో పట్టాల పంపిణీ జాప్యం జరుగుతుందని, అందుకనే ప్రజా సమస్యల వేదికగా ప్రజావాణిని భావించి ఆశ్రయించామన్నారు. తక్షణమే ప్రభుత్వం, స్థానిక మంత్రివర్యులు స్పందించి పట్టాల పంపిణీ జరిపి బాధితులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సంతోష్, కునమల్ల లింగయ్య, గంధం అమృతమ్మ, కునమల్ల మైసమ్మ, గంధం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో సోమవారం స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి 375వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు మరి పెల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహెూన్నత వీరుడు పాపన్న గౌడ్ అని చెప్పారు, అనంతరం గ్రామంలో స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల గౌడ అధ్యక్షులు ఉత్కం సాయ గౌడ్, నాయకులు సామాల్ల వేణు, కాటిపెల్లి గంగారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, కొప్పెల మహిపతి రెడ్డి, కాదర్ల చంద్రశేఖర్, కొల్లూరి వేణు, కోడిపెల్లిస్వామి రెడ్డి, గౌడసంఘం సీనియర్ నాయకులు, కోశాధికారి అనుపురం రమేష్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు, కౌండిన్య యూత్ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# అధికారులందరూ '24/7 అందుబాటు లో ఉండాలి

### జేసీ రాహుల్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 18 :** భారీ వర్షాల కారణంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ 24/7 అందుబాటులో ఉండాలని జేసీ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సోమవారం సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్, డ్రైన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు.

# నూతన గృహప్రవేశ వాస్తు పూజలో పాల్గొన్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 18 :** మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం టంకరలో సోమవారం మాజీ ఎంపిటిసి నరసింహులు నూతన గృహప్రవేశ వాస్తు పూజ కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నందిగామలో గొల్ల రమేష్ నూతన గృహప్రవేశ వాస్తు పూజా కార్యక్రమంలో కూడా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన పలు పూజా కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. నూతన గృహప్రవేశ వాస్తు పూజ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేకర్ కు ఇంటి యజమానులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శేఖర్ యువసేన నాయకులు పాల్గొన్నట్లు ఎర్ర శేఖర్ యువసేన నాయకుడు పెద్ద చింతకుంట వేణుగోపాల్ తెలిపారు.

# 'అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ సమీక్ష'



**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 18 :** అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనతో బలోపేతానికి ఐసీడీఎస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని 489 అంగన్వాడీలకు ఒక్కొక్క అంగన్వాడికి రూ.16 వేలు చొప్పున కేటాయించిన నిధులతో గుర్తించిన పనులను పూర్తి చేయాలన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండలంలో బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యువకుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375 వ జయంతి వేడుకలు గౌడ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల గౌడ కుల పెద్దలు మాజీ సర్పంచ్ గంగాధర్, రాజశేఖర్ గౌడ్ బాలుసాని లచ్చగౌడ్ ముంజ మొండయ్య ,బాలుసాని శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్, అన్ని గ్రామాల గౌడ కుల సోదరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలి



**నేటి సాక్షి, భీమవరం, ఆగస్టు 18 :** కూటమి ప్రభుత్వం జారీ చేసిన (అనుమతి లేకుండా ప్రభుత్వ హాస్టల్స్, కాలేజీల్లోకి వెళ్లకూడదంటూ విధించిన పరిమితులపై) ఆ జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సోమవారం భీమవరం అంబేద్కర్ సెంటర్ వద్ద డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు అరిగెల అభిషేక్, ఉపాధ్యక్షుడు తమనంపూడి సూర్యరెడ్డి, గంటా రాహుల్, సన్నీ, పాలపర్తి అర్జున్, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి మేడిడి జాన్సన్, తాడేపల్లి అనిల్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి నేకూరి గణేష్ మరియు వైస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "కొడితే గోల్కొండనే కొట్టాలి"

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బుగ్గారంమండల కేంద్రంలో తొలి బహుజన వీరుడు, తెలంగాణా శివాజీగా కీర్తించబడిన సాహస సూర్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బుగ్గారం గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, వివిధ కుల సంఘ నాయకులు, పెద్దలు విశేషంగా పాల్గొన్నారు.మొదట పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన సంఘ నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలుగు నేలపై చెరగని చరిత్ర సృష్టించిన మహాయోధుడు అని, మొఘలుల అక్రమాలకు, అణచివేత పాలనకు లొంగని వీరుడని గుర్తుచేశారు. ఊరు కొడితేనేమి ఫలం, పల్లె కొడితేనేమి ఫలం, కొడితే గోల్కొండనే కొట్టాలి" అంటూ గర్జించి గోల్కొండ కోటను గెలిచిన పాపన్న గౌడ్ బహుజన సమానత్వం కోసం పోరాడిన మహావీరుడు అని అన్నారు.ఈ కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు వివిధ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నేటి సాక్షి వికారాబాద్:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు,ఇందిరమ్మ ఇల్లు ,ఎలక్ట్రిసిటీ , గ్రామ పంచాయతి , విద్యా శాఖ, ఆసరా పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమ ర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. జిల్లా అదికారులనుద్దేశించి జిల్లా లో జరిగే స్కూల్స్ పెయిన్ టింగ్ పనులు , మైనర్ రిపేర్ పనులు, బయో మెట్రిక్ అటెండెన్స్, ప్యాడి ప్రొక్యూర్ మెంట్, విద్యుత్తు పలు అంశాల పై సంబంధిత అధికారులతో అరా తీశారు. బయో మెట్రిక్ అటెండెన్స్ వంద శాతం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , డి ఆర్ ఓ మంగీలాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎ ఓ పర్వీన బేగం, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న



- బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర అధ్యక్షుడు నరఫరాజు రామచంద్రరావు

**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 18 :** తెలంగాణ పోరాట యోధుడు, బహుజనుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్ర రావు పాపన్న చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి, నివాళులర్పించారు,కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర అధ్యక్షుడు పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించిన పాపన్న, మొఘల్ చక్రవర్తులు, జాగీర్దార్ల నిరంకుశ పాలనను ఎదిరించిన అసామాన్యుడు" అని కొని యాడారు. బిజెపి ఓబీసీ మోక్ష రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్ మాజీ ఎంపీ బుర్ర నర్సయ్య గౌడ్ సీనియర్ బిజెపి నాయకులు మురళీధర్ గౌడ్ తాడూరి శ్రీనివాస్ తూర్ల వీరేందర్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర అధ్యక్షులు బంజారా శ్రవణ్ కుమార్ గౌడ్ గీత సెల్ రాష్ట్ర కన్వీనర్ పటేల్ వెంకటేష్ గౌడ్ తీగల రామన్న గౌడ్ గీతా సెల్ కన్వీనర్ కిరణ్ కుమార్ గౌడ్ కృష్ణ గౌడ్ వీరయ్య గౌడ్ వెంకటేష్ గౌడ్ కొంగు రఘుగౌడ్ బుర్ర మన్సూర్ గౌడ్ సినీ నటులు వెంకటేష్ అనుదీప్ రెడ్డి గోపగోని నాని గౌడ్ నితీష్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# ప్రీ ప్రైమరిను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి

- విద్య వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని వీరికి అదనంగా చెల్లించాలి.
- ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని,కొత్త సెల్ ఫోన్లు ఇవ్వాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.



**నేటి సాక్షి వికారాబాద్ :** కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు నర్సమ్మ అధ్యక్షతన ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్కు వె-ంమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ , వెల్ఫేర్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం భారతీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ ప్రీ పై మరి పీఎం విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి. విద్య బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్సు హెల్పర్స్ కు ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని వీరికి అదనంగా చెల్లించాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. అదనపు పనులు రద్దు చేయాలి. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని గతంలో ఇచ్చిన సెల్ ఫోన్స్ మార్చి కొత్త సెల్ఫోన్లో ఇవ్వాలని, సీనియార్టీ కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న డబ్బులు ఇవ్వాలని, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల చొప్పున వెంటనే చెల్లించాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 32 వేల జీతం పెంచాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల వరకు పెంచాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. అధికారుల వేధింపులు ఆపాలని, అదనపు పనిభరము రద్దు చేయాలని, బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఐసిడిఎస్ కు వ్యతిరేకంగా తీసుకొస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జీవలను వెంటనే రద్దు చేయాలని ఈ పాలకులకు డిమాండ్ చేస్తున్నాము. లేనిచో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు సమ్మెలు నిర్వహిస్తామని అంగన్వాడి యూనియన్ తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసమ్మ భారతి లక్ష్మి మంజుల వనజ బేబీ రేణుక వసంత పుష్ప అమృత పెంటమ్మ విజయ లక్ష్మీ, అండాలు నిర్మల కవిత యాదమ్మ నవనీత టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి





## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**నేటి సాక్షి ఆత్మకూర్ /పరకాల :** సోమవారం పరకాల పట్టణ కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పరకాల పట్టణ మండలం,నడికూడ, దామెర, ఆత్మకూరు మండల సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి వారం గ్రామాలలో సమావేశాలు నిర్వహించాలని, గ్రామంలో ఉన్న రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు. సమావేశంలో గత ప్రభుత్వ వైఫల్యాలు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించాలన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, త్వరలోనే పార్టీలో చేరికలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు ఆత్మకూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి రాజు దామెర మండలం సమన్వయ కమిటీ సభ్యులు కునమల్ల రవీందర్ ఎనక తాళ్ల రవీందర్ తదితరులు అందరు పాల్గొన్నారు.

# కూటమిలో.. విద్యారంగానికి చీకటి రోజులు..!

- వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా చీకటి జీ.ఓలు
- పరిపాలన చేతకాని మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి
- వినూత్న నిరసనలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి సంఘం నేతల విమర్శ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి చీకటి రోజులు దాపురించాయని, అన్ని రకాల వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, అందులో భాగంగానే విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలకు వెళితే ప్రభుత్వ వైఫల్యాలు బయటకు వస్తాయన్న భయంతో అనుమతి లేకుండా జీ.ఓలు తీసుకువచ్చారని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ప్రధాన ద్వారం ముందున్న అంబేద్కర్ విగ్రహంకు నివాళులు అర్పించి కళ్లకు నల్లగుడ్డలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల అణచివేతపై తీసుకువచ్చిన జీఓను వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకు ముందు విద్యార్థి సంఘం నేతలు నారా లోకేష్ డౌన్.. డౌన్.. చీకటి జీ.ఓను వెంటనే రద్దు చేయాలి.. విద్యార్థి సంఘాల హక్కులను.. కాపాడాలి.. రాజ్యాంగ పరిరక్షణ.. జరగాలి.. అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థి సంఘాలను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రభుత్వ తప్పిదాలపై ప్రశ్నించేందుకు అవకాశం లేకుండా తీసుకువచ్చిన జీ.ఓను ప్రతి ఒక్కరు వ్యతిరేఖించాలన్నారు. ఆ జీ.ఓ వల్ల విద్యార్థి సంఘాలు కంటే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే పేద విద్యార్థులు ఎక్కువగా నష్టపోయే అవకాశముంటుందన్నారు. ప్రతిపక్షంలో తమ పోరాటాలకు విద్యార్థి సంఘాలను కలుపుకుని వెళ్లిన నారా లోకేష్ విద్యాశాఖకు మంత్రి అవగానే తన తప్పిదాలు బయటకు రాకుండా చేయడం కోసం విద్యార్థి సంఘాల కదలికలపై నిషేదాజ్ఞలు పెట్టడం దురదృష్టకరమన్నారు. విద్య రంగం పట్ల ఏ మాత్రం అవగాహనలేని నారా లోకేష్‌కు ఆ శాఖ అప్పగించడం వల్ల అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. విద్యార్థి సంఘాలపై నిషేదం విధించి చారిత్రక తప్పిదం చేసిన మంత్రి నారా లోకేష్ తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు%-%నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి పరచి పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం చదువులను దగ్గర చేస్తే కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతో ఆ విధానాలను రద్దు చేసిందన్నారు. అంతేకాకుండా పాఠశాలల విలీనం పేరిట గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను లేకుండా చేయడం వల్ల పిల్లల చదువులకు వారి తల్లిదండ్రులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మీషన్లు తగ్గించి నారాయణ విద్యాసంస్థలో అడ్మీషన్లు పెంచడానికి మంత్రి నారా లోకేష్ ఈ రకమైన విధానాలను అమలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనమవుతున్నాయని, అందులో విద్యా వ్యవస్థ కుప్పకూలిపోయిందన్నారు. పిల్లల చదువులు గాల్లో దీపంలా తయారై వారి భవిష్యత్తు అంధకారంలోకి చేరుతోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రెడ్ బుక్ రాజ్యాంగంను అమలు చేస్తూ నారా లోకేష్ తన అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వల్ల నాశన మవుతున్న విద్యార్థుల జీవితాలు పట్ల వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం నిరంతరం పోరాడుతుందని, తమపై ఎన్ని నిషేదాజ్ఞలు పెట్టినా వెనక్కు తగ్గే ప్రసక్తి లేదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేఖంగా విడుదల చేసిన జీ.ఓను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, విద్యార్థి సంఘం నేతలు చెంగల్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, రఫి, ప్రదీప్, భానుప్రకాష్‌రెడ్డి, వినోద్, రాజేంద్ర, నరేష్, మునిరాజ, ప్రేమ్‌కుమార్, హరినాథ్, పార్థసారధి, యుగంధర్, సుధాకర్, ముని, ప్రభు, శేషరెడ్డి, వెంకట్ రమణ నాయక్, వీర నాగేంద్ర, హరిబాబు, నవీన్‌రెడ్డి, దినేష్‌కుమార్‌లు వున్నారు.

# శాంతియుత నిరసనకు కూడా అవకాశం లేదా.?



నేటి.నుండి.నిరవధిక.నిరాహార దీక్ష ప్రారంభం

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 18 :** కాగజ్ నగర్.పట్టణంలోని ఎమ్మెల్యే .నివాసంలో ఈ రోజు కాగజ్నగర్ అటవీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబును గృహనిర్బంధం చేసిన కాగజ్ నగర్ పోలీసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడికక్కడ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పోడు రైతులను అరెస్టు చేసి వందలాది కిలోమీటర్ల దూరంలో వారిని వేరువేరు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని ఆరోపించారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని, శాంతియుత నిరసనకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోడు రైతులతో కలిసి ఫారెస్ట్ అధికారులపై ఉద్యమాన్ని తారా స్థాయికి తీసుకెళ్తామని, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు, ఫారెస్టు అధికారులు కూడ బలుక్కుని పోడు భూములు గుంజు కోవాలని చూస్తున్నారని, వారి ఆటలు సాగవని అన్నారు. అందుకు నేటి నుండే నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన ఎమ్మెల్యే డాపాల్వాయి హరీష్ బాబు. కాగజ్ నగర్ పట్టణంలో తన నివాసంలో దీక్ష చేపట్టిన ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు.జీవో నంబర్ 49 ను రద్దు చేసి పొడు భూముల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ సమస్యను పరిష్కరించేంత వరకు దీక్ష విరమించబోమని ఆయన అన్నారు

# దేవాలయాలకు డిడిఎన్ఎస్ మంజూరు

- ఎమ్మెల్యే ఏలూరి కృషి
- ఉత్తర్వులు జారీచేసిన దేవాదాయ శాఖ కమిషనర్
- దేవాలయాల నిర్వహణకు నెలకు రూ.10 వేలు
- ఎమ్మెల్యే ఏలూరికి అర్చకులు గ్రామ పెద్దల ధన్యవాదాలు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** పర్చూరు నియోజకవర్గంలో 11 దేవాలయాలు ధూప దీప నైవేద్యం పథకం మంజూరు చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నియోజకవర్గంలో 11 దేవాలయాలను ధూప దీప నైవేద్యం పథకం కిందకి తీసుకొచ్చింది. ఆయా దేవాలయాలకు నెలకు రూ.10,000 చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది. అర్చకుల వేతనం కింద రూ.7000, ధూప దీప నైవేద్యానికి రూ. 3000 వెచ్చించనున్నారు. దీంతో పలు దేవాలయాల్లో నూతన శోభ సంతరించుకోనుంది. అర్చకులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ వివరాలు ఇలా ఉన్నాయి...పర్చూరు మండలం తన్నీరు వారి పాలెం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం, పోలేరమ్మ అమ్మవారి ఆలయం, నూతలపాడు శ్రీ పద్మాలంకమ్మ అమ్మవారి దేవస్థానం , ఎర్రం వారి పాలెం గ్రామంలోని విజయ గణపతి స్వామి దేవస్థానం, మార్టూరు మండలం బొల్లాపల్లి శ్రీ సీతారామ స్వామి దేవస్థానం, తాటివారి పాలెం గ్రామంలోని శ్రీ సీతా రామస్వామి దేవస్థానం, శ్రీ గోవింద మాంబ సమేత బ్రహ్మేంద్ర దేవస్థానం , ఇంకొల్లు మండలం వంకాయలపాడు శ్రీ పోలేరమ్మ దేవస్థానం, శ్రీ సిద్ధి వినాయక టెంపుల్, శ్రీ పుట్టల కామేశ్వరి అమ్మవారి దేవస్థానం, సుబ్బారెడ్డి పాలెం గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయం ఉన్నాయి.



# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- చిరంజీవి జన్మదిన సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. రేపటి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం. చెయ్యి చెయ్యి కలుపుదాం ప్రతి ఒక్కరు మొక్కలు నాటుదాం.మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు లో భాగంగా బాపట్ల పట్టణ ఏరియా హాస్పిటల్ నందు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్, హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ్, మెడికల్ ఆఫీసర్ ఆర్ ఎం ఓ డాక్టర్ సుజాత లక్ష్మి,చిరంజీవి అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బాపట్ల ఏరియా హాస్పిటల్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించామని ఆగస్టు 22 వరకు ఏదో ఒక ప్రాంతంలో మొక్కలు నాటుతామని తెలిపారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూబీ మానవసేవే మాధవసేవ అని నమ్మిన మెగాస్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని బాపట్ల ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల హృదయాలలో నిలిచిన వ్యక్తి ప్రజల కోసం బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్, స్థాపించి ఎంతో మందికి రక్తదానం నేత్రదానం, రెండు తెలుగు రాష్ట్రాలు కు విపత్తుల సమయంలో చేయూతను మెగా ఫ్యామిలీ అందిస్తుందని అనేక సేవా కార్యక్రమాలకు మారుపేరుగా మెగా ఫ్యామిలీ నిలిచిందని, ఆయన సేవలను కొనియాడారు. మెగాస్టార్ జన్మదినం సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ్, మెడికల్ ఆఫీసర్ ఆర్ ఎం ఓ డాక్టర్ సుజాత లక్ష్మి.. సానిటేషన్ సూపర్వైజర్ రాజశేఖర్ రావు, విష్ణు మొలకల చంద్రమోహన్, చిరంజీవి యువత జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



**నేటి సాక్షి,వేమనపల్లి :** యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సురేఖ హెచ్చరించారు. సోమవారం మండలంలోని పెటరైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ప్రతి ఎరువుల దుకాణంలో నిల్వలు ధరల పట్టిక రైతులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు.వ్యవసాయ సాగుకు మాత్రమే యూరియాను విక్రయించాలని సూచించారు.వేమనపల్లి గ్రామపంచాయతీ నందు రైతులతో సమావేశం ఏర్పాటు చేసారు. వారు రైతులతో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,దఫాలుగా యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. రైతులు యూరియా ఎరువుల కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని వానకాలం సీజన్ కు సరిపడా నిలువలు ఉన్నాయని అన్నారు.రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ స్వామి,ఏఈఓ రోక్సర్ సుల్తానా,కుర్రు వెంకటేశం రైతులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి శంకుస్థాపన

పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**నేటి సాక్షి ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి ఆలయంకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అంతకముందు ఆలయ పూజారులు పూర్ణకుంభంలో ఘనంగా స్వాగతం పలికారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు గ్రామ ప్రజలందరికీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని దయతో గ్రామం ఎంతో అభివృద్ధి చెందాలని ప్రజా ప్రభుత్వంలో రామలింగేశ్వర స్వామి గుడిని త్వరలో పూర్తి చేయాలని తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని శ్రీ రామలింగేశ్వర స్వామి దయతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య పరికరాల వాసు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ కార్యకర్తలు భక్తులు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శం



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శం అని గౌడ సంఘం నేతలు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకుని గౌడ సంఘం ఆద్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లడుతూ... సామాజిక సమానత్వం, బహుజనుల రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోదుడని, ఎవరి అండదండలు లేకుండా బడుగులను ఏకం చేసి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికి ఆదర్శమని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అద్యక్షులు తొడేటి రాజయ్య, ఉపాధ్యక్షులు బొంగాని సత్తయ్య, సభ్యులు తొడేటి మల్లేష్, తనుగుల జగతి, భూసారపు అశోక్, శ్రీనివాస్, చక్రి గౌడ్, అంజయ్య, అనిల్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
18
మంగళవారం
19 ఆగస్టు 2025

# పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి (షేక్ నయిముల్లా) :** పట్టణంలోని పారిశుద్ధ్యం లోపించకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి సిబ్బందిని ఆదేశించారు.బాపట్ల పురపాలక సంఘ పరిధిలో వర్షాలు, వరదల దృష్ట్యా వార్డుల నందు చేపట్టవలసిన పారిశుధ్య పనులను గురించి ప్రజారోగ్య విభాగ అధికారులతో మరియు సిబ్బందితో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి మాట్లాడారు. వార్డుల నందు మురుగునీరు ఎక్కడా కూడాను నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ స్థలములను గుర్తించి సదరు యజమానులకు నోటీసులు జారీ చేసి పిచ్చి మొక్కలు పెరగకుండా, నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గృహ సముదాయాల మధ్య ఖాళీ స్థలములలో నీరు నిలిచిన దృష్ట్యా దోమల లార్వా వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ ఉంచాలని మరియు యాంటీ లార్వాల్ పిచికారి చేపట్టాలని అన్నారు. వార్డుల నందు డ్రైనేజీ పూడికలు వేగవంతం చేయాలని ఆదేశించారు. వార్డుల నందు ప్రతిరోజు ఫాగింగ్ చేపట్టాలన్నారు.సదరు కమిషనరు గారి ఆదేశాలను అనుసరించి ఈ రోజు విజయలక్ష్మి పురం, పెయింటర్స్ కాలనీ,వివేకానంద కాలనీ గృహ సముదాయాల మధ్య ఖాళీ స్థలముల లో నిలిచిన నీటి నందు దోమల లార్వా వృద్ధి చెందకుండా వివేకానంద కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్.త్రివేణి మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీమతి సి.హెచ్.కరుణా ఆధ్వర్యంలో ఆయిల్ బాల్స్ మరియు యాంటీ లార్వాల్ పిచికారి చేయడం జరిగినది.అనంతరం ఇంజనీరింగ్ విభాగ సిబ్బందితో మాట్లాడారు. పట్టణమునకు సరఫరా అయ్యే త్రాగునీటికి క్లోరిన్ పరీక్షలను తప్పక నిర్వహిం చాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలన్నారు. పైపులైను లీకేజీలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన సరి చేయా లన్నారు. ప్రమాదకర



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.

# ధర్మా చెరువులో ప్రకాష్ ను పరామర్శిస్తున్న..

### మాజీ డిప్యూటీ సీఎం, నారాయణస్వామి, వైకాపా ఇన్చార్జ్ కృపా లక్ష్మి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)వెదురుకుప్పం :** వెదురుకుప్పం మండలం మాంబేడు పంచాయితీ ధర్మా చెరువు గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన ఎం ప్రకాష్ ను సోమవారం మాజీ ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి గారు, జీడి నెల్లూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కృపా లక్ష్మి లు పరమశించారు. ఈ సందర్భంగా ప్రకాష్ ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య పరీక్షలు నిమిత్తం పలు రకాల సూచనలు సలహాలు ఇచ్చారు. వైద్య పరీక్షలు కోసం తాము కూడా అన్ని రకాలుగా అందుబాటులో ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రకాష్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని నారాయణస్వామి ధైర్యం చెప్పారు. జడ్పిటిసి చలంపాళ్యం సుకుమార్, నాయకులు రోశి రెడ్డి, రాజారెడ్డి, మురగయ్య, అమరనాథ్, పొన్నయ్య, వెంకటాచలం, మధు, అనిల్, ఏకాంబరం, వడివేలు తదితరులు పాల్గొన్నారు.

# పులిగుంటి ఆలయ పునర్నిర్మాణానికి ప్రత్యేక పూజలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి , మాజీ ఎంపీ జ్ఞానేంద్ర రెడ్డి, నాయకులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) పెనుమూరు:** మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పులిగుండు వద్దగల పులిగుంటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం జరగనుంది. దాదాపు ఐదు కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో బాలాలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి , మాజీ ఎంపీ మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి, ఎంపీపీ హేమలతా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కామసాని విజయ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు మహాసముద్రం సురేష్ రెడ్డి, దూది మోహన్, మధుసూదన్ రెడ్డి, చంద్రారెడ్డి, ఉమాపతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు

### ఎంపి డి ఓ చిరంజీవి



**నేటి సాక్షి, రాయికల్ :** రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి బోధనోపకరణాల మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, వారు తమ బోధనా నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం ద్వారా నాణ్యమైన విద్య అందించవచ్చున్నారు. మండల రెవెన్యూ అధికారి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు అని అన్నారు. మండల పరిషత్ అధికారి సుష్మా మాట్లాడుతూ విద్యార్థులలో విలువలు పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు ప్రకటించారు. జిల్లా స్థాయికి ఎంపికైన 10 ఉత్తమ బోధనోపకరణాలను రూపొందించిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్ లు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్, జిల్లా రిసోర్స్ పర్సన్ లు రాజేంధర్, మహేష్, ఉషకోల రాము మరియు సీఆర్పీలు రవీందర్, సత్యనారాయణ, రాజేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలు బలోపేతానికి దాతలు ముందుకు రావాలి





## రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు

**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 18 :** విద్యను నేర్చుకోవడం ద్వారానే అన్ని రంగాలలో పురోభివృద్ధి ఉంటుందని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఆకివీడు మండలం దుంపగడప గ్రామంలోని వివి గిరి ప్రభుత్వ కళాశాలలో ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ఒక కోటి రూపాయల దాతృత్వంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం శంకుస్థాపనకు పూజాది కార్యక్రమాలు నిర్వహించి, శంకుస్థాపనలో పాల్గొన్నారు. అనంతరం అదనపు గదుల నిర్మాణానికి ఏర్పాటుచేసిన శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ ఈ కళాశాలకు మరింత అండగా నిలిచేందుకు ఎల్ఐసి ఒక కోటి రూపాయలు నిధులతో అదనపు గదులు నిర్మాణానికి ముందుకు రావడం వివి గిరి కళాశాలలో చదివిన ప్రతి ఒక్క విద్యార్థి రుణపడి ఉంటారన్నారు. జి ప్లస్ వన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని మళ్లీ కళాశాలలో ప్రారంభించే నాటికి పూర్తి తరగతులు నిర్వహిం చుకోవడానికి అందు బాటులోనికి తీసుకు రావడానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంత రాయంగా కృషి చేయడం జరుగుతుందని, సంకల్పం మంచిదైతే ఏ పనైనా సులువుగా చేయగలమన్నారు. దాతలు నియోజ కవర్గ అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎల్ఐసి రాజమండ్రి సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహు, దుంపగడప సర్పంచ్ ఎం.విశ్వేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ కె.సుజాత, తహసిల్దార్ ఎన్.వెంకటేశ్వరరావు, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ లలిత్ కుమార్, డెవలప్మెంట్ ఆఫీసర్ వీర కుమార్, ఏవో ఎస్టేట్స్ రామ్మోహన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉప్పుటేరు వద్ద ఆక్రమణల తొలగింపు, పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ కలిసి ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు పరిశీలించారు. తదుపరి తాడినాడ వద్ద ఉప్పుటేరు ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న చేపల చెరువుల తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

# చరిత్ర రాయబడని గొప్ప వీరుడు సర్వాయి పాపన్న

- కొడితే గోల్కొండనే కొట్టాలి అని గర్జించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** చరిత్ర రాయబడని ఒక గొప్ప వీరుడు ఆయనను తెలంగాణా శివాజీ గా కూడా పిలవబడుతాడు మొగలుల అక్రమాలను, అఘాయిత్యాలను ఎదురిస్తూ, సాధారణ ప్రజలను కూడా గెరిల్లా సైనికులను చేసి మొగలు సామ్రాజ్యాన్నే వణికిస్తూ ఊరు కొడితేనేమి ఫలం పల్లె కొడితేనేమి ఫలం కొడితే గోల్కొండనే కొట్టాలే అని గర్జించి గోల్కొండ ఖిల్లాను గెలిచి ఏలిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో తొలి బహుజన వీరుడు సాహస సూర్యుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు గొల్లపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కుల సంఘ పెద్దలు వివిధ కుల సంఘం నాయకులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతు అణచివేతకు లొంగని సంకల్పం నిరంకుశ పాలనను సవాలు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలుగు నేలపై చెరగని చరిత్ర సృష్టించారు. గోల్కొండ కోటపై జెండాను ఎగరేసి బహుజనులకూ



రాజ్యాధికారం ఉండాలి' అనే సంకల్పాన్ని చరిత్రలో చెక్కించుకున్న ఈ మహాయోధుని ఆశయాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని బహుజనుల సమానత్వం కోసం తన ప్రాణాలను అర్పించిన పాపన్న గౌడ్ పోరాటం యుగయుగాలకూ చిరస్మరణీయం. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. పాపన్న గౌడ్ వీరోచిత పోరాటం ప్రతి తరానికి స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షులు గుండ గంగాధర్ గౌడ్ ఉప అధ్యక్షులు మునిగాల రాయాలింగ్ గౌడ్ మాజీ అధ్యక్షులు గుండ సాయిలు గౌడ్ పల్లె యాదగిరి గౌడ్ చెరుకు మల్లేష్ గౌడ్ గుండ శ్రీను గౌడ్ కచ్చు కొమురయ్య తాడూరి సత్యనారాయణ నర్సపురం రవీందర్ మాజీ ఉప సర్పంచ్ మారం శేఖర్ గురిజాల బుచ్చిరెడ్డి కనుకుట్ల రాం రెడ్డి నల్ల సతీష్ రెడ్డి కట్ట మహేష్ చౌటపెల్లి తిరుపతి కోమల్ల జలందర్ గుండ ప్రభాకర్ గౌడ్ గడ్డం నరేష్ గౌడ్ మునిగాల నరేష్ గౌడ్ గుండ గంగాధర్ గౌడ్ గుండ వెంకటేష్ గౌడ్ గుండ ప్రశాంత్ గౌడ్ గర్వందుల గంగాధర్ గౌడ్ కారబుజ మహేష్ గౌడ్ కొండ మహేష్ గౌడ్ గుండ అనిల్ గౌడ్ గుండ రాయమల్లు గౌడ్ గుండ తిరుపతి గౌడ్ మరియు గౌడ కుల సంఘం సభ్యులు వివిధ కులాల నాయకులు పాల్గొన్నారు

# ఆన్లైన్ మ్యుటేషన్ ఫైల్స్ ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్







- గణపవరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**నేటి సాక్షి, గణపవరం/భీమవరం, ఆగష్టు 18 :** జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సోమవారం గణపవరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జల్లి కొమ్మర గ్రామానికి చెందిన ఆన్లైన్ మ్యుటేషన్ ఫైల్స్ ను పరిశీలించి డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్న వాటిని మాత్రమే ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా క్యాస్ట్ సర్వే ఏవిధంగా జరుగుతున్నది అడిగి తెలుసుకున్నారు. అనంతరం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కొమ్మర గ్రామంలో నీట మునిగిన వరి పొలాలను ఆయన పరిశీలించారు. పంట పొలాల నుండి వర్షపు నీరు తొలగిన తరువాత వరినాట్లు ఏ విధంగా ఉన్నది పరిశీలించి, ఒకవేళ వరి నాట్లు పనికి రాకుండా పోతే వాటి స్థానంలో తక్కువ సమయంలో పంట చేతికి వచ్చే కొత్త వరి నారును నాటుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం వల్లూరు గ్రామంలో ప్రభుత్వ భూముల రీ సర్వే ఏవిధంగా జరుగుతున్నది పరిశీలించారు. ప్రభుత్వ భూముల రీ సర్వేలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా సంబంధిత శాఖల సమన్వయంతో సత్వరమే పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంలో వెంకయ్య వయ్యేరు కాలువ నీటి ప్రవాహ ఉధృతిని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట తహసిల్దార్ వై.కె.వి అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ ఎం.వంశీ తదితరులు ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
19 ఆగస్టు 2025


# హనుమంతుని చరిత్ర ప్రపంచానికి స్ఫూర్తి మంత్రం

- త్రిదండి అహెూబిల పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి
- ఘనంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** రామ నామంతో మారు మోగిన తంగడిపల్లి గ్రామం ఆరు రోజుల పాటు విశేషమైన పూజలు యాగశాలలో నిర్వహించారు అర్చకులు.సుమారు 5000 మందికి పైగా భక్తులు పూజలో పాల్గొన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని తంగడ పల్లి గ్రామంలో శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జిఆర్ స్వామి అర్చకత్వంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత ఆరు రోజుల నుండి ప్రత్యేకమైన పూజలు నిర్వహించే యాగశాలలో పూర్ణావతి తో ముగింపు కార్యక్రమం చేపట్టారు. త్రిదండి అహెూబిల పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... హనుమంతుని గుడి లేని ఊరు ఉండదు ప్రతి ఊర్లో హనుమంతుని రూపంలో యువకులంతా హనుమంతుని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లి దేశ రక్షణ కోసం ధర్మ రక్షణ కోసం పనిచేయాలన్నారు. గోమాతను పూజిస్తేచి రక్షిస్తే దేశమే బాగుపడుతుంది. రైతులందరూ యువకులందరూ గోరక్షణ చేయండి గోవును మీరు కాపాడితే గోవు మిమ్మల్ని కాపాడుతుంది. మానవజన్మ ఎందుకండీ రామనామ తలవండి ఆరోగ్యంగా ఉండండి. ఈ సమాజంలో భగవంతుని నమ్మేవారికి అన్ని మంచే జరుగుతాయి గుడి కట్టింది గొప్ప కాదు గుడిలో దీపం పెట్టేవాడు గొప్పవాడు యువకులంతా దేశానికి మంచి చేస్తారని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొని ఆశీర్వాదం పొందారు. ప్రతిష్టాపన మహెూత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు 35 పైగా హనుమాన్ మాల ధారణ ధరించి స్వామివారికి సేవలను అందించారు. అనంతరం తంగడపల్లి గ్రామంలో అన్నదాన ప్రభు ఎలిగేటి జంగారెడ్డి ఫ్యామిలీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోని మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్, రాములు గౌడ్, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజా ఆగి రెడ్డి, పి ఎస్ సి ఎస్ సి చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డి, చంద్రయ్య గౌడ్, గోపాల్ రెడ్డి, మల్లవాద రవీందర్ గౌడ్ అన్నదాన ప్రభు ఎలిగేటి సురేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి గొంగుపల్లి శ్రీపాల్ యాదవ్ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తీర ప్రాంతం ప్రజలకు నాణ్యమైన విద్యను అందించాలి



- పేరుపాలెంలో స్కూల్ ను ప్రారంభించిన కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**నేటి సాక్షి, మొగల్తూరు/భీమవరం, ఆగస్టు 18 :** తీర ప్రాంతం ప్రజలకు నాణ్యమైన విద్యను అందించాలని పేరుపాలెం గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున విద్యా సంస్థను నిర్మించడం గొప్ప విషయమని కేంద్ర భారీ ఉక్కు గనుల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. మొగల్తూరు మండలంలోని పేరుపాలెం సౌత్ గ్రామంలో గొన్నాబత్తుల వెంకటప్రసాద్, నందిని విద్యారణ్య భారతీ-య విద్యా కేంద్రం ఇంగ్లీష్ మీడియం సిబిఎస్ ఇ సిలబస్ నూతన భవనం ప్రారంభోత్సవమునకు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యారణ్య ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి, వినాయక విగ్రహాలకు పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం 2.30 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 10 కోట్ల వ్యయంతో నిర్మించిన 30 తరగతి గదుల స్కూల్ భవనమును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. మారుమూల ప్రాంతంలో అన్ని అంగులతో ఇంత చక్కటి సదు-పాయాలతో నిర్మించిన స్కూలులో మంచి క్వాలిటీతో కూడిన విద్యను పిల్లలకు నేర్పాలని టీచర్స్ తో అన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ పేరుపాలెంలో ఇంత పెద్ద ఎత్తున విద్యాసంస్థను నిర్మించి నరసాపురం ప్రాంతం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన గొన్నబత్తుల వెంకట ప్రసాద్, నందిని వారి కుటుంబ సభ్యులుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతం వాసులు కానప్పటికీ సమాజం కొరకు ఏమైనా చేయాలని భావనతో గొన్న బత్తుల వెంకటప్రసాద్ నందిని దంపతులు పేరుపాలెం లో నివాసం ఏర్పాటు చేసుకుని భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేటట్టు చక్కటి విద్యాసంస్థను నిర్మించి భారత దేశంలో అనేక చోట్ల విద్య కేంద్రాలను నిర్వహిస్తున్న భారతీయ విద్యా కేంద్రం నాకు అప్పగించటం జరిగిందని కేంద్ర ఉక్కు గనుల భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో బడుగు బలహీన వర్గాలు ప్రజలు మత్స్యకారులు నివసించే మారుమూల ప్రాంతమైన పేరుపాలెం గ్రామంలో పిల్లలకు మంచి విద్యను అందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చి అన్ని సౌకర్యాలు తో కూడిన మంచి స్కూలును నిర్మించిన గొన్నాబత్తుల వెంకటప్రసాద్ నందిని దంపతులు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని సదు-పాయాలతో నిర్మించిన చక్కటి స్కూలు లో పిల్లలకు మంచి క్వాలిటీ తో కూడిన విద్యను అందించాలని టీచర్స్ కు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ఈ ప్రాంతం ప్రజలు అవకాశంను సద్వినియోగం చేసుకుని పిల్లలను మంచిగా చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.గోన్న బత్తుల వెంకటప్రసాద్, నందిని దంపతులు వారి కుటుంబ సభ్యులు గొన్న బత్తుల పునీత్, అర్చన, రక్షిత్, సాయి ప్రియ, భారతీయ విద్యా కేంద్రం. యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునః నిర్మాణ భూమి పూజ టిటిడి సహకారంతో

- యర్రావారిపాలెం మండలంలో వెలసిన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణ భూమి పూజ కార్యక్రమం.




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుమల తిరుపతి దేవస్థానం స˘హకారంతో 18 కోట్లు రూపాయలు నిధులతో ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు , జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, చంద్రగిరి ఎమ్మెల్యేపులివర్తి నాని, ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు ముందుగా బాలాలయంలోని స్వామివారిని దర్శించుకున్న టీటీడీ చైర్మన్ గారు, జిల్లా కలెక్టర్ పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం శు భముహూర్తంలో ఆలయ ప్రాంగణంలో వేదపండితులు సాంప్రదాయ బద్దంగా శాస్త్రోక్తంగా నిర్వహించిన ఆలయ పునః నిర్మాణనికి, నూతన పుష్కరిణి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జరిగిందితలకోన సిద్ధేశ్వరస్వామివారి ఆలయం పునర్నిర్మాణానికి భూమిపూజ చేయడం దేవుడి వరం... పూర్వ జన్మ సుకృతం. శేషాచల కొండల మధ్య ఆహ్లాద కరమైన వాతవరణంలో ఉన్న సిద్ధేశ్వరాలయం చాలా పురాతణమైంది. గొప్ప చరిత్ర కలిగిన తలకోన సిద్దేశ్వర స్వామివారి ఆలయం అభివృద్ధి చేయాల్సి ఉందిని చంద్రగిరి ఎమ్మెల్యే నాని మా దృష్టి కి తీసుకొచ్చారనీ టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడుతెలిపారు తలకోన సిద్దేశ్వర స్వామివారి ఆలయం సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు సీఎం అనుమతితో ఆలయ పునః నిర్మాణానికి 18 కోట్లు రూపాయలు టీటీడీ నిధులు మంజూరు చేయడం జరిగింది. త్వరితగతిన ఆలయ పునః నిర్మాణం పూర్తవుతుందని ఆశీస్తున్నాను . ఆలయ పునః నిర్మాణంతో తలకోన ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందని ఆశీస్తున్నాను. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని గారు మాట్లాడుతూ 15వ శతాబ్దం నాటి తలకోన సిద్దేశ్వర స్వామివారి ఆలయం మన భావితరాల వారికి కూడా చరిత్ర తెలిసే విధంగా చేయాలన్న ఉద్దేశంతోనే విషయం టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు. తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయం ఆలయ పునః నిర్మాణ పై గత పాలకవర్గం సమావేశంలో సభ్యులు అందరూ ఆమోదం తెలిపిన తర్వాత తలకోన శివాలయానికి 18 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయానికి నిధులు మంజూరుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ,టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు , ఈవో వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు మెంబర్ శాంతారావు , జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ఉత్సవ కమిటీ సభ్యులు, మండల స్థాయి అధికారులు,భక్తులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫాక్సో కేసు నమోదు



**నేటి సాక్షి, కోటపల్లి:** కోటపల్లి మండల కేంద్రంలోని ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి పైన కేసు నమోదు చేసినట్లు కోటపల్లి ఎస్సై రాజేందర్ తెలిపారు. కోటపల్లి లోని ఎరువుల పంపిణీ కేంద్రం వద్ద హమాలి పని చేస్తున్న కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పోగుల సురేష్ విద్యార్థినీ పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఎస్సై వివరించారు. ఈ విషయమై పాఠశాల ఉపాధ్యాయురాలు పిర్యాదు చేయడం తో విచారణ జరిపి సురేష్ ను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రాజేందర్ వివరించారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రులు



**నేటి సాక్షి, ఎండపల్లి(రియాజ్):** మండల కేంద్రంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ (ఎమ్మెల్యే) లు సోమవారం పర్యటించి ఓ వివాహ వేడుకలో పాల్గొన్నారు. జేపిఆర్ పంక్షన్ హాల్ లో పైడిపల్లి గ్రామానికి చెందిన వ్యాపారి బద్రి కిష్టయ్య కూతురు శ్రీవిధ్య-సందీప్ ల వివాహ మహెూత్సవానికి హజరైన మాజీ మంత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దాంపత్య జీవితం నిండు నూరేండ్ల నడుమ సుఖ సంతోషంగా సాగాలని జంటను ఆశీర్వదించి శుభాకాంక్షల దీవెనలు అందించారు. అనంతరం ఇరువురు మంత్రులు కార్యకర్తలతో సరదగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహచలం జగన్, చల్లూరి రాంచంద్రం, మాజీ సర్పంచ్ మారం జలేంధర్ రెడ్డి, గంగుల నగేష్, మెతుకు స్వామి, సీనియర్ నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ మైలారం సతీష్, నాయకులు పడిదం వెంకటేష్, గాధం బాస్కర్, ముక్తి చందు, మారం జగన్మోహన్ రెడ్డి, దేవి నరేష్, చెల్పూరి లచ్చయ్య, దూట రవి, భైకని రవి, బుచ్చిరెడ్డి, సది, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నారాయణపేట సీఐ శివ శంకర్**



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 18 :** నారాయణపేట మండలంలోని పేరపల్ల వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను సీఐ శివ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు లు పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ గారు పేరుపల్ల గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వరద ఉధృతి పెరిగితే నారాయణపేటకు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని సిఐ తెలిపారు. నిరంతరం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న బారి వర్షాలకు వాగులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నందున మరియు రోడ్ల పై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు వాగులు, చెరువులు, నదుల దగ్గరికి వెళ్లకుండా, పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా 24l7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు సమాచారంకు లేదా లోకల్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు, పాదచారులు వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని సిఐ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల టౌన్ పోలీసు విభాగం పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. గోవిందుపల్లె ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం ఆధారంగా పోలీసులు సోమవారం సాయంత్రం ఆకస్మిక దాడి జరిపారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి సుమారు రూ.80,600 నగదును స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ మాట్లాడుతూ, పేకాట శిబిరంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇటువంటి జూద కార్యకలాపాల్లో నిమగ్నమయ్యే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# సెల్‌ఫోన్‌తో మాట్లాడుతూ అతివేగంగా డ్రైవింగ్- మహిళ మృతి

**నిందితుడికి 2 ఏళ్ల జైలు శిక్ష**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** సెల్‌ఫోన్ మాట్లాడుతూ అజాగ్రత్తగా వాహనం నడిపి ఒకరి మరణానికి కారణమైన కేసులో నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.3,500 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయస్థానం శిక్షా తీర్పు ఇచ్చింది.వివరాల్లోకి వెళ్తే :2021 జనవరి 24న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట్ల గంగవ్వ తన బంధువుల ఇంటి ఫంక్షన్ కోసం కుమ్మరిపల్లి గ్రామానికి వెళ్తుండగా, నడుస్తున్న వాహనం TS 01 UA3856) డ్రైవర్ పరంకుశం వంశీ కృష్ణ (32) సెల్‌ఫోన్ మాట్లాడుతూ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో, మోరపల్లి శివారులో టాటా ఏసీ వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో గంగవ్వ వాహనం నుండి కిందపడి అక్కడికక్కడే మృతిచెందింది.మృతురాలి కోడలు మెరుగు రాధ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, అప్పటి ఎస్.ఐ. చిరంజీవి దర్యాప్తు జరిపారు. అనంతరం ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లికార్జున్ వాదనలు వినిపించారు. సాక్షుల ఆధారాలతో నిందితుడు దోషి అని నిర్ధారించిన జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి గారు, 2 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసును పకడ్బందీగా నడిపిన పీపీ మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, ఎస్.ఐ. చిరంజీవి, సిఎంఎస్. ఎస్.ఐ. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్, కానిస్టేబుల్ కిరణ్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ సూచించారు.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రఘు చందర్ సూచనలతో మంగళవారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా హాజరై, భద్రతా సూచనలు తెలుసుకొని పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ కు వినతిపత్రం అందజేత

**నేటి సాక్షి,వేమనపల్లి :** ఆదివాసి విద్యార్థులకు విద్యను అందించడానికి జిల్లాలో గిరిజన గురుకుల పాఠశాల,గిరిజన కళాశాల మంజూరు చేయాలని ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను కలిసి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మర్మల మల్లేశ్వరి వినతి పత్రం అందజేశారు.ఆదివాసులపైన కొంత మంది పెత్తందారులు దాడులకు దౌర్జన్యాలకు ఎగబడుతున్నారు. బుయ్యారం గ్రామ ఆదివాసులకు చెందిన భూములను అగ్రవర్ణ పెత్తందారులు దుర్జన్యంగా లాక్కుంటున్నారు.ఇదివరకే జిల్లా కలెక్టర్ల,డీసీపీ కి ఫిర్యాదులు ఇవ్వండం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మర్మల శంకర్,జయ,తొర్రెం రామయ్య,బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ స్టూడెంట్ ఆత్మహత్య



**నేటి సాక్షి,రాయికల్ :** రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన ఎడ్మల శ్రీ సాహిత్ రెడ్డి (23) అనే డిగ్రీ స్టూడెంట్ గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ ఐ సుధీరరావు సోమవారం తెలిపారు. ఎస్ ఐ కథనం ప్రకారం శ్రీ సాహిత్ రెడ్డి హైద్రాబాద్ లో డిగ్రీ చదువుతూ కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ అవడంతో హైదరాబాదులో ఉండి డిగ్రీ పూర్తి చేయుటకు కోచింగ్ తీసుకుంటున్నట్లు చెప్పారు. హైద్రాబాద్ నుండి ఆదివారం హైదరాబాద్ నుంచి ఇంటికి వచ్చినందున తల్లిదండ్రులు చదువు విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నావని మాకు చెప్పకుండా ఎందుకు ఇంటికి వచ్చినవాని రేపు మేమే హైదరాబాద్ వచ్చేవారం కదా! అని మందలించడంతో తీవ్ర ఉద్రేకంతో మనస్థాపానికి లోనై ఇంటిలోని పంటకు పిచికారీ చేయుటకు అంతకుముందే తెచ్చిన పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు గమనించి హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ సంఘటనపై తండ్రి ఎడ్మల కొండల్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు తెలిపారు.

# శ్రీరామ కోలాట బృందం కి మొదటి స్థానం

- రాష్ట్రస్థాయి జానపద భజన పోటీల్లో శ్రీరామ కోలాట బృందం కి మొదటి స్థానం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, ఆగష్టు18 :** తిరుపతి నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన శ్రీమతి పరస కస్తూరమ్మ ఐదవ సంస్మరణ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు, కళాకారులకు రాష్ట్రస్థాయి భజన పోటీలు నిర్వహించారు. భజన పోటీలలో వివిధ జిల్లాల నుండి 15 టీములు పాల్గొనగా తిరుపతి రూరల్ మల్లంగుంట పంచాయతీ అంబేద్కర్ కాలనీలోని గురువు చికోలు నారాయణదాసు, డప్పు వాయిద్య మాస్టర్ సుందర్ కుమార్ వారి శ్రీరామ కోలాట బృందం మొదటి స్థానంలో నిలిచి 20వేల రూపాయలు నగదు బహుమతి, ప్రతి కళాకారుడికి ప్రశంసా పత్రము గురువులకు శాలువా తో పరసరత్నం,శెరత్ చంద్ర, యాదగిరి, కుమార్ రెడ్డి చేతులమీదుగా సత్కరించినారు. ఈ నృత్య పోటీలలో చిన్నారి గీతిక కోలాట నృత్యానికి వీక్షకులు మంత్ర ముగ్ధులైనారు.ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి గ్రూప్ సభ్యులకు ప్రశంస పత్రాలు, గురువు లకు శాలువా లతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో భజన బృందాల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గాయకులు, కవి కడివేటి మునిరత్నం, రెడ్డి ప్రసాద్,రెడ్డప్ప, మరియు ఎన్ ఎస్ ఎఫ్ ఫౌండర్ నీరుగట్టు నగేష్, డీఎస్పీ శ్యాంసుందర్, ఆర్పీ ఐ అధ్యక్షులు అంజయ్య,రామచంద్రారెడ్డి, సురేంద్ర కుమార్ రెడ్డి, మిమిక్రీ ఆర్టిస్ట్ శాంబోల హరినాథ్, వివిధ జిల్లా ల నుండి వచ్చిన కళాకారు లు, గురువు లు మొదలైన వారు పాల్గొన్నారు.

**మల్లంగుంట లో సంబరాలు**

తిరుపతి రూరల్ మల్లంగుంట పంచాయతీ అంబేద్కర్ కాలనీలో శ్రీరామ కోలాట బృందం కి ఘన స్వాగతం లభించింది శ్రీమతి కస్తూరి రత్నం 5వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం పేదలకు ఉచిత వైద్య శిబిరాలు జానపద కళాకారులకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ జానపద భజన పోటీలకు వివిధ జిల్లాల నుంచి 15 బృందాలు పోటీ పడగా తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట పంచాయతీ అంబేద్కర్ కాలనీ కి చెందిన శ్రీరామ కోలాట బృందం ప్రథమ బహుమతి ప్రశంసా పత్రాలు అందుకని సందర్భంగా గ్రామస్తులు పెద్దలు చిన్నలు అందరూ శ్రీ అభయాంజనేయ స్వామి వద్ద ఘన స్వాగతం పలికారు. టపాకాయలు కాల్చుతూ గ్రామంలోకి స్వాగతం పలికి గ్రామ దేవత వెలవాడమ్మ ముత్యాలమ్మ ఆలయం దగ్గర కర్పూర హారతులతో స్వాగతం పలికి ఆనందం వ్యక్తపరుస్తూ భజన బృందం సభ్యులను పిల్లల్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిరుపతి సుధాకర్, అశోక్,సుభాష్, మచ్చల హరి ప్రసాద్, రామానుజపల్లె గురవయ్య, తిరుపతి రామచంద్రయ్య, సుమలత మనోజ్,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల ముప్పు..అప్రమత్తతే మందు

- లక్షెట్టిపేట విధులన్నీ జలమయం
- మురుగుతో వర్షంనీరు
- వరదలతో మరింత పెరిగే ఛాన్స్
- వెల్లడిస్తున్న నివేదికలు
- తగిన జాగ్రత్తలు తీసుకోవా లంటున్న వైద్యారోగ్యశాఖ




**నేటిసాక్షి (రేగుంట ప్రసాద్),లక్షెట్టిపేట :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో పట్టణంలోని రోడ్లు, వీధులన్ని జలమయమవుతున్నాయి.. పలు కాలనీల్లో వర్షపునీరు వరదలా ప్రవహిస్తుంది.. దీంతో ఆ నీరు కాస్త కలుషితమవుతూ సీజనల్ వ్యాధులకు కారణమవుతుంది.. వ్యాధులు ప్రబలు తుండటంతో ఆస్పత్రులు కిటకిట లాడు తున్నాయి.. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచిస్తోంది.. ఎప్పటికప్పుడు కాచి వడబోయిన నీటినే తీసుకోవాలంటూ అటు వైద్యులు అంటున్నారు.. లేనిపక్షంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు మెండుగా ఉన్నాయంటూ పలువురు వైద్యులు హెచ్చరిస్తున్నారు.. ఎవరి ఇంటి పరిసరాలను వారు పరిశుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా తీసుకుంటే రోగాల బారిన పడే అవకాశం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు..

**అంటువ్యాధుల భయం :**

దంచికొడుతున్న వర్షాలతో నాలా పరివాహక ప్రాంతాల ప్రజలకు అంటు వ్యాధులు పొంచివుండే ప్రమాదం ఉంది. ఎందుకంటే దోమలు, ఈగల వల్ల ఆహారం కలుషితమయ్యే అవకాశం ఉంది. మంచినీటి పైపులు, డ్రైనేజీ వ్యవస్థ పక్కపక్కనే ఉండటం వల్ల, ఆ రెండింటిలో నీరు కలిసే ప్రమాదం ఉంది. ఇలా నీరు కలిసి కలుషితమైతే అనేక రకాల బ్యాక్టీరియాలతో పాలు, ఈ-కోలి వంటివి శరీరంలోకి చేరి అనారోగ్యానికి గురి చేస్తాయి. ఆర్వో వాటర్ బాటిళ్లలోని నీరు కూడా సురక్షితమని చెప్పలేం. ఆ నీటిని కూడా 30 నిమిషాల పాటు కాచి చల్లార్చి తాగితే మంచిది. వరద ప్రాంతాల్లోని ప్రజలు కొన్నిరోజుల పాటు బయట ఆహారం తినకూడదు.

**ఇప్పటికే ప్రబలిన జ్వరాలు :**

ఇప్పటికే గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలతో పట్టణంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. లక్షెట్టిపేట మండలంలోని పలు ప్రాంతాల్లో ఫ్లూ జ్వరాలున్నాయి. ఇప్పుడు వరద నేపథ్యంలో అవి ఇంకా విజృంభించే ప్రమాదం ఉందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దగ్గు, జలుబు, జ్వరం, గొంతునొప్పి వంటివి ఒకరి నుంచి మరొకరికి త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెందితే మలేరియా, డెంగీ, గున్యా వంటి విష జ్వరాలు ప్రబలుతాయి.. ప్రస్తుతం పట్టణంలో ఈ జ్వరాలు ఉన్నందున, ఈ వరదతో మరింత పెరిగే అవకాశం ఉంది. ఈగల ద్వారా కూడా బ్యాక్టీరియా ఆహార పదార్థాలపైకి చేరి వ్యాధులు సోకే అవకాశం ఉంది. నగరంలో ఇప్పటికే పారిశుద్ధ్య సమస్య ఉన్నందున, ఈ వరదలతో మరింత పెరిగే అవకాశం ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారీ వర్షాల నుంచి కాస్త తెరిపిచ్చిన అంటువ్యాధుల ముప్పు పొంచి ఉండటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్ర వైద్యారోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ్మ సమీక్షించడంతో పాటు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# డాక్టర్ మునీర్ కు దక్కిన “పద్మ చక్ర అవార్డు




- సామాజిక వేత్త, డాక్టర్ మునీర్ కు దక్కిన “పద్మ చక్ర అవార్డు 2025”...
- హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తాను ఒక్కడిగా మొదలై, ఎన్నో సేవలు చేస్తూ, ఎంతోమందిని తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను చేపిస్తూ, నిరాశ్రయులకు, నిరుపేదలకు తాను సామాజికవేత్తగా విశిష్ట సేవలు అందిస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రజల మన్ననలను పొందుతూ, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలను, నిర్వహిస్తూ ఎంతోమంది పేదలకు ఉచిత మందుల పంపిణీ చేస్తూ, రక్తదాతలతో ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్న సామాజికవేత్త డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు రవీంద్ర భారతి హైదరాబాద్ లోని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జిసి ఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో విశిష్ట సేవలు అందిస్తూ వివిధ రంగాలలో సామాజిక సేవ కార్యకర్తలను, వైద్యులను టీచర్లను, లాయర్లను ,ఇంజనీర్లను, కవులను, కళాకారులను గుర్తించి అవార్డు ప్రధానంలో మిర్యాలగూడ కు చెందిన సామాజికవేత్త డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరుపున “పద్మ చక్ర అవార్డు 2025” తో పాటు మెమెంటో తో ఘనంగా సత్కరించి సినీ నటుడు బాబు మోహన్, తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనా చారి మరియు దైవాజ్ఞ శర్మ, గొంగడి సునీత చేతుల మీదుగా అవార్డును సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా డా.మునీర్ మాట్లాడుతూ, వల్లూరి ఫౌండేషన్ సంస్థ వారు నేను చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఈ అవార్డును ఇవ్వడం, నామీద మరింత భారం బాధ్యత పెంచిందని వారన్నారు. ఈ అవార్డు నా ఒక్కని కృషి కాదని నిరుపేద నిరాశ్రయులు అనాధలు ఆపదలో ఉన్న వారు ఆకలితో అలమటిస్తున్న వారందరికీ మరియు ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు ఈ అవార్డు దక్కుతుందని వారు అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని వారన్నారు. ఈ సందర్భంగా డా.మునీర్ కు అవార్డు రావడంతో బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
19 ఆగస్టు 2025


# ఆఖరి మజిలీలో అన్నీ తామైన వృద్ధాశ్రమం.!

## మల్లమ్మ'కు అంత్యక్రియలు నిర్వహించిన వైనం



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జీవితంలో ఎవరూ తోడుగా లేరు%ౌ% అంత్యక్రియలకు తనవారు ఉండరని అనుకున్న క్షణంలో కూడా మానవత్వమే తనవారై నిలిచింది.! జగిత్యాల శివ గాయత్రి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందిన అనాథ వృద్ధురాలు మల్లమ్మ (70) సోమవారం కన్నుమూసింది. ఆశ్రయం ఇచ్చిన ఆశ్రమం కొన్నేళ్లుగా జగిత్యాల అర్బన్ పరిధిలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం సమీపంలోని శివ గాయత్రి వృద్ధాశ్రమంలో మల్లమ్మ జీవనం సాగిస్తోంది. బంధువులు లేకపోవడంతో ఆమెకు ఆ ఆశ్రమమే ఇల్లు. సభ్యులంతా తనవారిలా మారారు. ఆఖరి ఊపిరి%ౌ% చివరి పయనం సోమవారం మల్లమ్మ మృతి చెందడంతో, ఆశ్రమ నిర్వాహకుడు రంగు రాజయ్య, సభ్యులు తమవారిగా భావించి అన్ని తామై అంత్యక్రియలు నిర్వహించారు. శవయాత్ర నుండి దహన సంస్కారాల వరకు ప్రతి దశలోనూ వారు బంధువుల్లా వ్యవహరించారు. మానవత్వానికి నిదర్శనం 'మల్లమ్మకు తనవారు లేకపోయినా.. మనవాళ్లం అన్న భావనతో అంత్యక్రియలు నిర్వహించాం. ఇది మానవత్వానికి మాత్రమే నిదర్శనం' అని ఆశ్రమ నిర్వాహకులు తడిసిన కన్నీటి మధ్య చెప్పుకొచ్చారు.!

# మాజీ ఎమ్మెల్సీ మంతెనకు సహాయ మంత్రి హోదా



**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 18 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీపై దృష్టి సారించింది. ఇప్పటికే కీలకమైన పదవుల భర్తీ పూర్తి చేసింది.. పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చింది. తాజాగా టీడీపీ మాజీ ఎమ్మెల్సీకి కీలక పదవిని కట్టబెట్టింది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాల సమన్వయకర్తగా మంతెన సత్యనారాయణరాజును నియమించారు. మంతెన సత్యనారాయణరాజుకు సహాయ మంత్రి హోదా కల్పిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవాలని జీఏడీ ప్రోటోకాల్ డైరెక్టర్‌కు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్ ర్యాంక్ కూడా లభించింది. ఎన్నికల ముందు నుంచే వెంకటేష్ చంద్రబాబు కార్యక్రమాల కోఆర్డినేటర్‌గా ఉన్నారు. ఇప్పుడు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా మంతెన సత్యనారాయణరాజు ను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమా లకు సంబంధించిన సమన్వయకర్తగా నియమించడం ఆసక్తికరంగా మారింది. మంతెన సత్యనారాయణ రాజు 2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.. ఐదేళ్ల గడువు పూర్తయ్యాక మరోసారి అవకాశం దక్కుతుందని భావించారు.. కానీ ఆయనకు ఛాన్స్ రాలేదు. తాజాగా ప్రభుత్వం ఈ పదవిలో నియమించింది.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

- పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- ఘన నివాళులర్పించిన :ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వారి విగ్రహం వద్ద మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి...పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం మొగలాయులపై పోరాడిన యోధులని, మొగలయుల కాలంలో నిమ్న కులంలో పుట్టి గోల్కొండ కోటకు రాజు అయిన ఘనత మొట్టమొదట వారికే దక్కింది అని అన్నారు. ఛత్రపతి శివాజీ లాగా మన తెలంగాణలో మొగలాయులకు ఎదురు తిరిగిన వీరుడు పాపన్న గౌడ్ అని,ఐనప్పటికీ చరిత్రలో వారికి అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరం అని అన్నారు. ఇలాంటి మహనీయుని ఘనతను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు. అలాంటి మహా వీరుడి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, బిసి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యాని పట్టించుకోని కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి



భైరవేణి సత్యనారాయణ గౌడ్

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా బిర్పూర్ గ్రామ పంచాయతీలో పారిశు ధ్యం పడకేసి అస్తవ్యస్తంగా మారిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని భైరవేణి సత్యనారాయణ గౌడ్ అనే గ్రామస్తుడు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు ఉన్నతాధికారులు పారిశు ధ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశాలు ఇచ్చిన అది కాస్త గ్రామస్తులకు అందని ద్రాక్షగానే మారింది. బిర్పూర్ గ్రామంలో డ్రైనేజీలు ఎప్పటికప్పుడు తీయక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. చెత్త కుప్పలు ఎక్కడికక్కడే పేరకపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయని గ్రామస్తులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపన్న పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ విధులలో భాగంగా కార్యదర్శి ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేయించకపోవడంతో గ్రామంలోని దోమల వల్ల విష జ్వరాలు ప్రబలుతు న్నాయని అన్నారు. వర్షాకాలం కావడంతో చిన్నపాటి వర్షానికే రహదారిపై ఇండ్ల ముందు నీరు నిలిచి బ్లీచింగ్ చేయకపోవడంతో తరచు గ్రామస్తులు ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా ఉ న్నతాధికారులు స్పందించి పారిశుధ్యం మీద ప్రత్యేక శ్రద్ధ వహించి విధులను దుర్వినియోగం చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# పశ్చిమ కలెక్టరేట్ "ఉండి"కి తరాలనుందా?



**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 18 :** గత వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలో పశ్చిమగోదావరి జిల్లా కేంద్రంగా భీమవరాన్ని ఎంపిక చేశారు. గత ఐదు సంవత్సరాలుగా పశ్చిమగోదావరి జిల్లా కేంద్రంగానే భీమవరం కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి సంవత్సరం పూర్తయింది. అయితే కూటమి పాలన ఎలా ఉన్నా! మరోసారి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం ఊపందుకుంది. అయితే పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం అంశం మరోసారి తెరపైకి వచ్చింది. గత కొద్ది నెలల క్రితం ఉండి శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు ఉండి నియోజకవర్గంలో కలెక్టరేట్ ఏర్పాటు అవుతుందని ప్రకటించారు. అయితే భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనితో ఆనాడు అంశానికి తెర పడిందని అందరూ భావించారు. అయితే అనూహ్యపరిణామాల మధ్య సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కనుమూరు రఘురామ కృష్ణంరాజు కలవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. పైగా పశ్చిమగోదావరి జిల్లాలో నూతన కలెక్టరేట్ కు పి 4 ద్వారా శంకుస్థాపన చేయాలని చంద్రబాబు నాయుడును కోరడంతో మరొకసారి హాట్ టాపిక్ గా మారింది. అయితే కలెక్టరేట్ భీమవరం ఉంటుందా! లేక ఉండి తరలి వెళ్తుందా! అనే అంశం జిల్లాలో తీవ్ర చర్చలకు దారి తీసింది. దీనిపై ఇద్దరు శాసనసభ్యులు ఏ విధంగా స్పందిస్తారో రేపటి వరకు వేచి చూడాల్సిందే!

# యూరియా వాడకాన్ని తగ్గించాలి

## మండల వ్యవసాయ అధికారి బన్న రజిత



**నేటి సాక్షి,నల్లబెల్లి ఆగస్టు 18:** రైతులు పంటల సాగులో యూరియా వాడకాన్ని తగ్గించాలి అంటూ మండల వ్యవసాయ అధికారి రైతులను సూచించింది. నల్లబెల్లి మండలం ముచ్చింపుల తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఏరువాక సాగుబడి కార్యక్రమంలో రైతులకు పంటల సాగులో అధిక యూరియా వాడకాన్ని తగ్గిస్తూ సస్య రక్షణ విధానాలు తీసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నానో యూరియా, నానో డి.ఏ.పి. వాడకం, భూమి సార పరీక్షలు, సేంద్రీయ ఎరువులు వాడకం, పంట మార్పిడి తదితర అంశాలపై సలహాలు ఇచ్చారు. ఇక రైతుల రిజిస్ట్రేషన్లో వివరాలు చేర్చుకునే విధానంపై కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో %ూజుూ% శివకుమార్, రైతులు జే.సాంబయ్య, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** పలు కారణాలతో అనారోగ్యంతో భాదపడుతున్న వారిని సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాసు సత్తయ్య అనారోగ్యంతో ఇటీవల ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది రాగా కరీంనగర్ తన నివాసంలో కలిసి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు శేరే శ్రావణ్ కుమార్ తండ్రి రామయ్య మోకాలి శాస్త్ర చికిత్స నిమిత్తం రెనే ఆసుపత్రి లో చేరగా వారిని పరామర్శించి, తాజా ఆరోగ్య పరిస్థితిని ఆరాతీసి డాక్టర్లతో మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారివెంట బీఆర్ఎస్ నాయకులు మారం జలంధర్ రెడ్డి, ఏలేటి కృష్ణారెడ్డి, మాదాసు నవీన్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 18 :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 365 జయంతిని పురస్కరించుకొని యువకులు మాట్లాడుతూ ఆనాటి మొగలైలా పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించి బహుజన బిడ్డలకు విముక్తి కలిగించడం జరిగింది. కనుమనూరు గ్రామంలో గౌడ్స్ సంఘం పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

# రజిత ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలోని కొండ్రపోల్-రాళ్ళవాగుతండా పరిధిలో అద్దంకి రహదారిపై నూతనంగా నిర్మించిన రజిత ఫిల్లింగ్ స్టేషన్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తులసీదాస్, రాంబాబు, మాన్య నాయక్, రవితేజ, సైదా నాయక్, కొర్ర నాగు నాయక్, మట్టారెడ్డి గారు,మోహన్, రఘు, రవి, నాగు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.